అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 30-8-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 192 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 10 పేజీలు | వెల : 6.50

ప్రమాదంలో పత్రికా స్వేచ్ఛ

న్యూస్‌క్లిక్ ఉదంతంపై ఎన్ రామ్



న్యూఢిల్లీ : దేశంలో పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని ప్రముఖ పాత్రికేయుడు, హిందూ దినపత్రిక మాజీ సంపాదకుడు ఎన్.రామ్ ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటన్ పత్రిక 'ప్రాస్పెక్ట్'కు ఆయన ఓ వ్యాసం రాస్తూ భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ దాడికి గురువుతోందని తెలిపారు.

న్యూస్‌క్లిక్‌కు చైనా నుండి నిధులు అందుతున్నాయని ఆరోపిస్తూ న్యూయార్క్ టైమ్స్‌లో కథనం ప్రచురితమైన తర్వాత ఆ సంస్థపై బీజేపీ, ఆ పార్టీ నాయకులు, మంత్రులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు ముప్పేట దాడి చేసిన విషయం విదితమే. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తమపై వచ్చిన నిరాధార ఆరోపణలను న్యూస్‌క్లిక్ ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థ తోసిపుచ్చారు.

న్యూస్‌క్లిక్‌పై వచ్చిన ఆరోపణలను రామ్ ఆ వ్యాసంలో ప్రస్తావించారు. న్యూస్‌క్లిక్‌పై ప్రభుత్వ ప్రోత్సాహంతో తప్పుడు ప్రచారం సాగించారని, భయాందోళనలు రేకెత్తించారని, దూషణల పర్వం సాగించారని ఆయన తెలిపారు. ఆ సంస్థ వ్యవస్థాపకుడిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు సైతం దిగారని వివరించారు.

కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యాన్ని ఎప్పుడు పునరుద్ధరిస్తారు?

కేంద్రాన్ని ప్రశ్నించిన న్యాయస్థానం

- రాష్ట్ర హోదాపై రేపు ప్రకటన : సుప్రీంకు తెలిపిన కేంద్రం



న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్, లఢక్‌లలో ప్రజాస్వామ్యాన్ని ఎప్పుడు పునరుద్ధరిస్తారో చెప్పాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు నిలదీసింది. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకొని నిర్దిష్ట కాలపరిమితికి లోబడి జమ్మూకాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చి ఉండవచ్చునని అంటూ... తిరిగి ఆ ప్రాంతాన్ని పూర్తి స్థాయి రాష్ట్రంగా ఎప్పుడు మారుస్తారని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రశ్నించారు. దీనిపై కేంద్రం నుంచి సూచనలు పొందాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, తుషార్ మెహతాలను ఆదేశించారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అనేది మన దేశానికి కీలకమని గుర్తు చేశారు. కాగా, జమ్మూకాశ్మీర్‌పై ఈ నెల 31న సవివరంగా ప్రకటన చేస్తానని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు మంగళవారం నివేదించింది. జమ్మూకాశ్మీర్‌కు కల్పించిన కేంద్ర పాలిత హోదా శాశ్వతం కాదని తెలిపింది. లఢక్ మాత్రం కేంద్ర పాలిత ప్రాంతంగానే ఉంటుందని స్పష్టం చేసింది. లఢక్‌లో సెప్టెంబర్‌లో ఎన్నికలు జరుగుతాయని తెలియజేసింది. ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానానికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ సమాచారం అందజేశారు. దీనిపై న్యాయస్థానం జోక్యం చేసుకుంటూ జమ్మూకాశ్మీర్‌లో సుదీర్ఘ కాలం ఎన్నికలు జరపకుండా ఉండడాన్ని అనుమతించబోమని స్పష్టం చేసింది. కాగా సోమవారం జరిగిన విచారణలో జస్టిస్ డీవై చంద్రచూడ్ రాజ్యాంగంలోని 35-ఏ అధికరణను ప్రస్తావించారు. ఈ ఆర్టికల్ జమ్మూకాశ్మీర్ ...9లో

ఎలక్షన్ స్టంట్

వంటగ్యాస్ ధర రూ.200 తగ్గింపు.. కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం



మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరం శాసనసభలకు త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌పై 200రూపాయలు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా గ్యాస్ సిలిండర్ ధర పెరుగుతూనే ఉన్న సంగతి తెలిసిందే. ఇంతకాలం ప్రజల నుంచి ఆందోళన వ్యక్తమైనప్పటికీ పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికల ముంగిట ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

న్యూఢిల్లీ : త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ది పొందడమే లక్ష్యంగా గ్యాస్ ధరల తగ్గింపు నిర్ణయాన్ని నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రకటించిందన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. మంగళ వారం జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం... నేషనల్ మీడియా సెంటర్ (ఎన్ఎంసీ)లో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. విలేకరులతో మట్లాడిన మంత్రి ఓనం, రక్షా బంధన్ కానుకుగా గ్యాస్ ధరలను తగ్గించినట్టు తెలిపారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై) వినియోగదారులకూ ఈ తగ్గింపు వర్తించనున్నదని, ప్రస్తుతం ఉన్న సబ్సిడీతో పాటు మొత్తంగా రూ.400 తగ్గింపు లభిస్తుందని అన్నారు. ఈ నిర్ణయం ద్వారా 33 కోట్ల మంది ఎల్పీజీ వినియోగదారులకు లబ్ది కలుగుతుందని కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ తెలిపారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వానికి రూ.7,680 కోట్ల ఆర్థిక భారం పడనున్నట్టు వెల్లడించారు.

కాగా, కేంద్రం అధికారంలోకి వచ్చాక.. గ్యాస్ ధరలను భారీగా పెంచింది. జులైలో ఎల్పీజీ సిలిండర్ ధర రూ.50 పెంచిన విషయం తెలిసిందే. మే నెలలో రెండుసార్లు పెంచారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) అధికారిక సమాచారం ప్రకారం, 2021 ఫిబ్రవరి 4న రూ.25 పెంపుదలకు ముందు వంటగ్యాస్ ధర సిలిండర్‌కు రూ.694గా ఉంది. ప్రభుత్వ యాజమాన్యంలోని రిఫైనర్లు 2021 నుంచి వంట గ్యాస్ ధరలను 13 సార్లు పెంచారు. అయితే అసలు బీజేపీ సర్కారు గ్యాస్ ధర పెంచింది ఎంత.. తగ్గించింది ఎంత అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2014లో బీజేపీ అధికారంలోకి రాకముందు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర రూ.410 మాత్రమే. అందులో కూడా పేదలకు కొంత సబ్సిడీ ...9లో

మోడీ మోసం!

నానో ఎరువు పేరుతో నకిలీ పరిష్కారం

- నిరూపణకాని ఫలితాలు • దిగుబడి క్షీణత • ఆహార భద్రతకు ముప్పు



నానో యూరియా ప్రాజెక్టును ప్రారంభిస్తున్న మోడీ (ఫైల్)

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తున్న నానో యూరియా ప్రాజెక్టు పెద్ద మోసమని అంతర్జాతీయ, జాతీయ పరిశోధనల్లో నిర్ధారణవుతోంది. సంప్రదాయ యూరియాకు బదులు నానో యూరియాను రైతులు ఉపయోగించాలని, ఖర్చు తక్కువ, పంట దిగుబడులు ఎక్కువొస్తాయని మోడీ సర్కారు మీడియాలో అమిత ప్రచారం చేస్తోంది. కాగా ప్రతిష్టాత్మక కొపెన్ హగెన్ యూనివర్శిటీకి చెందిన మాక్స్ ఫ్రాంక్, సోరెన్ హూస్టెడ్‌లు నానో యూరియాపై పరిశోధనలు చేసి అంతా అంబక్కని తేల్చారు. అశాస్త్రీయమని పత్రాలు ప్రకటించారు. ఈ విషయాన్ని ప్రముఖ వెబ్ మీడియా సంస్థ 'ది వైర్' తెలిపింది. నానో యూరియాకు శాస్త్రీయత లేదని, యూరియాపై సరైన పరిశోధనలు జరగలేదని, నిర్ధారణలు లేవని తాజాగా కథనాన్ని ప్రచురించింది. నానో ఎరువుల వలన భవిష్యత్తులో పంటల ఉత్పత్తిలో క్షీణత నెలకొని ప్రజల ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందని పేర్కొంది. నానో యూరియాపై మోడీ ప్రభుత్వం చేసిన ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని వారి అధ్యయనంలో తేలింది. దేశంలోనూ అటువంటి అధ్యయనాలు జరగ్గా పేలవ ఫలితాలే వెలువడ్డాయి.

ఇఫ్కో ఉత్పత్తి

సహకార రంగంలోని ఇఫ్కో సంస్థలో కేంద్ర ప్రభుత్వ వాటాలు 41 శాతం ఉన్నాయి. ఇఫ్కో సంస్థ నానో యూరియాను కనుగొన్నట్టు వెల్లడించింది. రైతులు నానో యూరియాను ఉపయోగిస్తే మొక్కలు యూరియాను త్వరగా సంగ్రహిస్తాయని, భూమిలో నత్రజని నిల్వలు పెరుగుతాయని, దిగుబడి 8 శాతం అధికంగా లభిస్తుందని, ఖర్చు తక్కువని పర్యావరణ హితమని ...9లో



జీవవైవిధ్యం ప్రశ్నార్థకం

నానో ఎరువుల పనితనం ఇఫ్కో చెప్పినట్టు లేదని అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో పాటు దేశీయ శాస్త్రవేత్తలు సైతం ఢంకా భజాయించి చెపుతున్నారు. నానో ఎరువుల వాడకం వలన మొక్కలకు కావాల్సిన పోషకాలు సమపాళ్లలో అందుతాయనికానీ, దిగుబడి పెరుగుతుందనికానీ, భూసారంలో సమతుల్యత స్థిరంగా ఉంటుందని కానీ పరిశోధల్లో నిరూపితం కాలేదు. ఒక సీజన్‌కే ఒక ప్రాంతంలోనే పరిశోధనలు జరిగాయి. అనేక సీజన్లలో అనేక ప్రాంతాల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో పరిశోధనలు జరగాలి. జీవవైవిధ్యం సంగతేంటో తేల్లేదు. పైగా నానో యూరియా వలన భూమిలో నత్రజని నిల్వలు తగ్గిపోతున్నాయి. దాంతో ఇంకా ఎక్కువ యూరియా అవసరమవుతుంది. దిగుబడి పెరగడమేమో ఉత్పాదకతలో క్షీణత కనిపిస్తోంది. దీనివలన ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అనియత వాతావరణ, ఖరీదైన ఎరువులు, అధిక ఆహార ద్రవ్యోల్బణం సమస్యల నుంచి బయట పడటానికి మోడీ ప్రభుత్వం నానో పేరిట నకిలీ పరిష్కారమార్గాన్ని కనుగొంది. ఈ చర్య అసలు సమస్యల నుంచి రైతులను, ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది.

కుల గణనను అడ్డుకుంటే...

- కేంద్రం అగ్నిపర్వతాన్ని ఎదుర్కోవాల్సిందే : బీహార్



వివరాలు 9లో..

పేద విద్యార్థుల చేతికి స్టెతస్కోప్

- 'ఆపరేషన్ బ్లూ క్రిస్టల్' సక్సెస్
- తొలి విడతలో 108 మందికి ఎంబీబీఎస్ సీట్లు
- అత్యధిక సీట్లు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోనే..



వివరాలు 3లో..

ఆశాలపై పోలీసుల దాష్టీకం

పలువురికి గాయాలు

- సొమ్మసిల్లిన ఆశాలు
- అరెస్టు చేసి స్టేషన్లకు తరలింపు
- ఖమ్మంలో పేర్లురాసి, సంతకాలు పెట్టాలంటూ పోలీసుల ఒత్తిడి
- ఉద్రిక్తంగా మంత్రుల నివాసాల ముట్టడి



హైదరాబాద్‌లో ఆశా వర్కర్లను అడ్డుకుంటున్న పోలీసులు...



పోలీసుల చేతిలో గాయపడిన ఆశా వర్కర్..

నవతెలంగాణ- విలేకరులు

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18,000 ఇవ్వాలని కోరుతూ తెలంగాణ వాలంటీర్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన మంత్రుల ...2లో



గాంధీభవన్‌లో కార్యకర్తలు, నాయకుల సందడి

దరఖాస్తుల పరిశీలనపై లొల్లి

ఒకే కుటుంబంలో రెండు సీట్ల ప్రతిపాదనపై రేవంత్, ఉత్తమ్ వాగ్వాదం

- అభ్యర్థి పూర్తి వివరాలు పొందుపరచాలి
- అవసరమైతే నా సీటు బీసీలకు ఇస్తా : కోమటిరెడ్డి
- 4న స్క్రీనింగ్ కమిటీ రాక

వివరాలు 9లో..

మణిపూర్ శాసనసభ వాయిదా

హింసపై చర్చకు మరింత సమయం అవసరం : కాంగ్రెస్ డిమాండ్



ఇంఫాల్ : సమావేశం ప్రారంభమైన గంటకే మణిపూర్ శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది. సభను కేవలం ఒకే ఒక రోజు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కనీసం ఐదు రోజుల పాటు సభ జరగాలని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు. జాతి ఘర్షణలతో అట్టుడుకుతున్న రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై చర్చించేందుకు ఒక రోజు సమయం చాలదని ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి ఒక్రం ఇబోబి సింగ్ చెప్పారు. కాగా శాసనసభ సమావేశానికి కుకీ తెగకు చెందిన పది మంది ఎమ్మెల్యేలు గైర్హాజరు అయ్యారు. శాసనసభ మంగళవారం ...9లో

ఉండలేక.. వెళ్లలేక...!

పునరాలోచనలో ఎమ్మెల్యేలు మైనంపల్లి, భేతి

- 'భవిష్యత్ కార్యాచరణ' పేరుతో అధిష్టానానికి మెలిక
- ఇంకా ఎదురు చూసే యోచనలో నేతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. అసంతృప్తి తక్కువగా ఉందనుకునే సమయంలో ఒక్కొక్కరుగా ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. ఇప్పటి వరకు ఒక్క సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాత్రమే అసహనం వ్యక్తం చేయగా.. ఇప్పుడు ఆయనకు మరో ఎమ్మెల్యే తోడయ్యారు. ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి కూడా ధిక్కార స్వరం అందుకున్నారు. ఒకరికి టికెట్ ఇచ్చినా.. ఇంకో టికెట్ కోసం అసంతృప్తి చెందుతుంటే.. మరొకరు అసలు టికెట్ ఎందుకు కేటాయించలేదని అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. వారి పరిస్థితి 'ఉండలేక.. వెళ్లలేక..' అన్నట్టుగా తయారైంది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం ఐదు నియోజకవర్గాలు ఉన్నాయి. మేడ్చల్ నుంచి మంత్రి మల్లారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, కూకట్‌పల్లి నుంచి మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ నుంచి కేపీ వివేకానంద, మల్కాజిగిరి నుంచి మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ నుంచి భేతి సుభాష్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా ...9లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,670	▲ 270
22 క్యారెట్లు	- 54,700	▲ 250
కిలో వెండి	- 80,000	----



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 115
రిటైల్ (లైవ్)	రూ. 137
స్కిన్‌తో	రూ. 119
స్కిన్‌లెస్	రూ. 226

అదానీకి అంత సీన్ ఉందా?

ధారవి వాసుల అనుమానాలు

న్యాయ పోరాటానికి సిద్ధమైన ప్రత్యర్థి బిడ్డర్



ముంబయి : ఆసియాలోనే అతి పెద్దదైన ముంబయి మురికివాడ ధారవిలో నివసిస్తున్న పది లక్షల మంది ప్రజలకు గృహ వసతి కల్పించి, వారి జీవితాలలో వెలుగులు నింపుతానంటూ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ చేసిన ప్రకటనపై అక్కడి పేదలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారంలో ఎదురు దెబ్బలు, ఆరోపణల నేపథ్యంలో అదానీ ఆర్థిక పరిస్థితిని అంచనా వేస్తున్న ప్రజలు ఆయనకు ఆ సామర్థ్యం ఉన్నదా అని ప్రశ్నిస్తున్నారు.

అదానీ అభివృద్ధి చేస్తానని చెబుతున్న ధారవి మురికివాడలో నివసిస్తున్న పేదలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. అక్కడ డ్రైనేజ్ వ్యవస్థ లేదు. సామూహిక మరుగు దొడ్లలోనే కాలకృత్యాలు తీర్చుకుంటారు. ఈ మురికివాడ ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయానికి, ఆకాశ హర్మ్యాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదేశీ కంపెనీలకు చేరువలో ఉంది. అయినా ప్రజల జీవనం అస్తవ్యస్థం. మురికివాడను పునర్నిర్మించే లక్ష్యంతో మహారాష్ట్ర ప్రభుత్వం జూలైలో 614 మిలియన్ డాలర్ల కాంట్రాక్టును ఖరారు చేసింది. ఆ వెంటనే తాను ఆ మురికివాడను స్వర్గధామంగా మారుస్తానని అదానీ ప్రకటించారు. ప్రస్తుతం అక్కడ ఉన్న పేదల ఇళ్లను కూల్చివేసి ప్రభుత్వ భూమిలో కొత్తగా టవర్లు నిర్మిస్తామని, వాటిని ప్రజల నివాసాలకు, వ్యాపారాలకు కేటాయిస్తామని అదానీ చెబుతున్నారు. దీనిపై అదానీ 12 బిలియన్ డాలర్లు ఖర్చు చేసి, 24 బిలియన్ డాలర్లు లభించేలా అభివృద్ధి హక్కులు పొందుతారని కన్సల్టెన్సీ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

అయితే ప్రస్తుతం అదానీ ఆర్థిక పరిస్థితి అంత సజావుగా లేదు. జనవరి వరకూ ఆయన ప్రపంచ సంపన్నుల జాబితాలో మూడో స్థానంలో ఉన్నారు. అయితే హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత ఆయన వ్యాపార సామ్రాజ్యం బీటలు వారింది. అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఒక్కసారిగా 150 బిలియన్ డాలర్లు పడిపోయింది. ఇదే తమను ఆందోళనకు గురి చేస్తోందని ధారవి వాసులు తెలిపారు. దీనికితోడు పులి మీద పుట్రలా అదానీతో పాటు



ధారవి కోసం బిడ్ వేసిన దుబాయికి చెందిన కన్సార్టియం సెక్‌లింక్ టెక్నాలజీస్ కార్పొరేషన్ న్యాయ పోరాటానికి సిద్ధమవుతోంది. 2018లోనే తాము ధారవి పునర్నిర్మాణానికి అత్యధిక బిడ్ వేశామని, అయితే 2022లో మహారాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రక్రియను తిరిగి ప్రారంభించి అదానీ గ్రూపుకు కాంట్రాక్ట్ కట్టబెట్టేలా నిబంధనలు మార్చిందని ఆ సంస్థ ఆరోపించింది. ఈ కేసులో ప్రభుత్వంతో పాటు అదానీని కూడా ప్రతివాదిగా చేర్చేందుకు గత నెలలో ముంబయి కోర్టు అనుమతించింది.

రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన బిడ్డింగ్ ప్రక్రియ రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని, అదానీ గ్రూపుకు ప్రయోజనం చేకూర్చేలా నిబంధనలు మార్చారని కన్సార్టియం ఆరోపిస్తోంది. బిడ్ దాఖలు చేసే కంపెనీ ఆస్తుల నికర విలువను రెట్టింపు చేసి 2.4 బిలియన్ డాలర్లకు పెంచారని, కన్సార్టియం సభ్యుల సంఖ్యను ఎనిమిది నుండి రెండుకు కుదించారని చెబుతోంది. అయితే ఈ ఆరోపణలను అటు అదానీ గ్రూపు, ఇటు మహారాష్ట్ర ప్రభుత్వం ఖండిస్తున్నాయి.

ఆశాలపై పోలీసుల దాష్టీకం

(మొదటిపేజీ తరువాయి)

నివాసాలు, కార్యాలయాల ముట్టడి ఉద్రిక్తంగా మారింది. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న ఆశాలను పలుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు. తోపులాటతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. మహిళలని కూడా చూడకుండా పోలీసులు లాగి పడేశారు. ఈ క్రమంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. కొందరు సొమ్మసిల్లి పడిపోయారు.

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మెమోరాండం ఇచ్చేందుకు హైదరాబాద్ మారేడ్‌పల్లిలోని ఆయన ఇంటికి వెళ్తున్న సీఐటీయూ నాయకత్వాన్ని, ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులకు, ఆశావర్కర్లకు మధ్య జరిగిన తోపులాటలో ఇద్దరు ఆశావర్కర్లు సొమ్మసిల్లి పడిపోయారు. ఆరుగురికి తీవ్ర గాయాలై రక్తం కారింది. పోలీసులు మొత్తం 78 మందిని అరెస్టు చేసి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్, సహాయ కార్యదర్శులు టి. మహేందర్, ఎం. సత్యనారాయణ, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం అనిత, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ఇంటి ముందు ఆశ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఇంటి ఎదుట ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో సీఐటీయూ నాయకులు, ఆశాలను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు పోలీస్ స్టేషన్ గేటు ఎదుట ఆందోళనకు దిగారు. ఆందోళన చేస్తున్న వారితో పోలీసులు చర్చలు జరిపారు. సుమారు రెండు గంటల తర్వాత విడుదల చేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఇంటి ఎదుట ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ క్రమంలో పోలీసులు సీఐటీయూ నాయకులతోపాటు ఆశావర్కర్లను అరెస్టు చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు ఆందోళన చేపట్టి.. కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

ఖమ్మంలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన ఆశాలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేశారు. ఖమ్మం టూ టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు విష్ణును బలవంతంగా ఎత్తుకెళ్లి పోలీసు వ్యాన్‌లో పడేశారు. అరెస్టు అయిన ఆశాలందరూ పేర్లు, సంతకాలు పెట్టాలని పోలీసు అధికారులు ఒత్తిడి చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యుల సంతకాలు పెడతామన్నా పోలీసులు ఒప్పుకోకపోవడంతో స్టేషన్‌లో ఆందోళనకు దిగారు. ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18000 ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. వైరాలో ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేశారు. మధిరలో ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ర్యాలీగా మధిరలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని మానవహారం చేపట్టారు. కూసుమంచి మండల కేంద్రంలోని నుంచి పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ఆశాలు ర్యాలీ వచ్చి ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే పీఆర్‌ఓకు వినతిపత్రాన్ని అందజేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఇంటి ముందు ధర్నా చేశారు. ఎమ్మెల్యే లేకపోవడంతో ఇంటికి వినతిపత్రాన్ని అతికించారు. భద్రాచలంలో ఆశా వర్కర్స్ సమస్యలపై ఎమ్మెల్యే పొదెం వీరయ్యకి మెమోరండం అందజేశారు. మణుగూరు ప్రధాన సెంటర్ నుంచి ఆశాలు ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకొని ముట్టడించారు. ఎమ్మెల్యే రేగాకు వినతిపత్రం అందజేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు కల్వకుర్తి టౌన్ పట్టణంలో, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించారు.

ములుగు జిల్లా డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీఎంహెచ్‌ఓ డాక్టర్ అల్లం అప్పయ్యకు వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే సీతక్కకు వినతిపత్రం అందజేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి.. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి వినతిపత్రం అందించారు. హనుమకొండలోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంటిని ముట్టడించారు. ఈ సందర్భంగా పోలీసులకు, నాయకులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం వారిని అరెస్టు చేశారు. అంతకు ముందు భారీ ర్యాలీ తీశారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యుడిగా శ్రీకాంత్ నియామకం



నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యుడిగా విష్ణుదాస్ శ్రీకాంత్ నియమితులయ్యారు. ఆయన 'ఏబీ6 న్యూస్' వార్తా చానల్‌కు చీఫ్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. గతంలో ఉదయం, సాక్షి, 10టీవీ వంటి పలు మీడియా సంస్థల్లో పనిచేశారు. ఏబీ6 న్యూస్ వేదికగా బ్రాహ్మణ సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా శ్రీకాంత్‌ను సంక్షేమ పరిషత్ సభ్యుడిగా నియమిస్తున్నట్టు అధ్యక్షులు కేవీ రమణాచారి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం సదరు ఉత్తర్వుల ప్రతిని పరిషత్ ప్రధాన కార్యాలయంలో రమణాచారి ద్వారా శ్రీకాంత్ స్వీకరించారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారుల మరియు భవనముల శాఖ
టెండరు నోటీసు

ఎస్.ఐ.టి.నం: షార్ట్ ఎస్.ఐ.టి.నం.14/ఈ.ఈ/డి.బి/హెచ్.డి/2023-2024 తేదీ: 25.08.2023, ఎన్ని పనులు: 4 పనులు, పనుల పేర్లు : ఎఫ్ డి ఆర్ మరియు 2 బిహెచ్ కె పనుల గురించి, అంచనా మొత్తం : రూ/- 22.40 లక్షలు, వేలం వేయుటకు ప్రారంభ తేది మరియు చివరి తేది: 01.09.2023 నుండి 08.09.2023 సా. 3.30 గం॥ల వరకు, టెక్నికల్ బిడ్ ప్రారంభ తేది: 08.09.2023 @ సా. 3.30 గం॥ల వరకు, ప్రైస్ బిడ్ ప్రారంభ తేది : 08.09.2023 @ సా. 4.00 గం॥ల వరకు, పైన తెలుపబడిన పనులు "ఇ-ప్రో ద్యాక్యుమెంట్స్" వెబ్ సైట్లో తేది: 01.09.2023 నుండి 08.09.2023 వరకు లభించును ఇతర వివరములకు @www.tender.telangana.gov.in వెబ్ సైట్‌ను సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్ (ర.మ.భ) పరిడి, నిజామాబాద్

DIPR R.O.No.1472-DP/CL/ADVT/1/2023-24. Dt: 29-08-2023

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయం, కోరుట్ల, జిల్లా జగిత్యాల

కొటేషన్ నోటీసు నెం.ఇ1/222/2023, **కొటేషన్ నోటీసు** తేది: 29.08.2023

కోరుట్ల పురపాలక సంఘములో పలు అభివృద్ధి పనుల నిమిత్తం ఈ దిగువ తెలిపిన వాటిని అత్యవసరముగా తెప్పించుటకు తయారీదారులు/ఏజెన్సీలు/సప్లయర్స్/ కాంట్రాక్టర్ల నుండి కొటేషన్లు కోరబడుచున్నవి. వాటి వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

క్రసం.	ఐటెం వివరణ	పరిమాణం	యూనిట్
1.	[illegible]	1	ఒక్కటి
2.	250వ్యాట్ ఎల్ఈడీ లైట్లు అద్దె	1	రోజు
3.	[illegible]	1	గంటకు
4.	[illegible]	1	గంటకు
5.	[illegible]	1	ఒక్కటి
6.	[illegible]	1	సెట్
7.	[illegible]	1	ఒక్కటి
8.	[illegible]	1	రోజుకు
9.	[illegible]	1	ఒక్కటి
10.	[illegible]	1	ఒక్కటి
11.	[illegible] 36x36/ [illegible] 18x36/ అన్ని సైజులు	1	ఒక్కటి
12.	[illegible]	1	ఒక్కటి
13.	[illegible]	1	జాబ్
14.	[illegible]	1	జాబ్
15.	[illegible] (1/2 [illegible]) (500 [illegible])	1	ఒక్కటి
16.	[illegible]	1	[illegible]
17.	[illegible]	1	ఒక్కటి
18.	[illegible]	1	ఒక్కటి
19.	ఎలక్ట్రికల్ మెటీరియల్స్	1	ఒక్కటి
20.	[illegible] మెటీరియల్స్	1	ఒక్కటి
21.	[illegible]	1	ఒక్కటి
22.	[illegible]	1	[illegible]
23.	[illegible]	1	జాబ్
24.	[illegible]	1	జాబ్
25.	[illegible]	1	ఒక్కటి
26.	[illegible]	1	ఒక్కటి

సీల్డు కవర్స్/ కొటేషన్ తేదీల వివరములు: 1. సీల్డు కవర్స్/కొటేషన్ దరఖాస్తుకు ప్రారంభతేది:30.08.23 ఉ.10.30గం.లకు. సీల్డుకవర్స్/ కొటేషన్ సమర్పించుటకు చివరి తేది & సమయం: 01.09.23 మ.3.00గం.ల వరకు. సీల్డు కవర్స్/ కొటేషన్స్ తెరుచు తేది& సమయం: 02.09.23న మ.4.00గం.ల వరకు. ఇట్టి విషయంలో తదుపరి సమాచార నిమిత్తం ఆఫీసు వేళల్లో మున్సిపల్ కార్యాలయం నందు సంప్రదించగలరు. ఇతర వివరాలకు ఇంజనీరింగ్ విభాగం యందు సంప్రదించగలరు లేదా 9849922177 నందు సంప్రదించగలరు.

సం/- కమీషనర్, పురపాలక సంఘం, కోరుట్ల

DIPR No.5927-PP/CL/ADVT/1/2023-24, Dt.29.08.2023

తెలంగాణలో బీజేపీతో పొత్తు లేదు...

- సమయం మించిపోయింది ..అక్కడ అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం
- జగన్ ఒక బచ్చా..ఆయనకున్న అనుభవం ఎంత?
- ఇండియా కూటమి ఎలా ముందుకెళ్తుందో చూడాలి : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని స్థానాల్లో టీడీపీ ఒంటరిగా పోటీ చేస్తుందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే పోటీపై కమిటీ వేశామన్నారు. ఎవరు, ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలనే అంశాలపై కమిటీ చర్చిస్తుందన్నారు. బీజేపీతో కలిసి వెళ్లడానికి సమయం మించి పోయిందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై టీటీడీపీ దృష్టిసారించిందన్నారు. అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కమిటీ స్వీకరిస్తుందని తెలిపారు.

బీజేపీతో అంతర్గతంగా ఎం చర్చిస్తున్నామనేది మీకు తెలీదని, తాను చూడని రాజకీయం లేదని అన్నారు. దేశ నిర్మాణంలో భాగం కావాలన్నది తన ఉద్దేశమని, అది ఎలా అనేది కాలం నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. ఏపీ, తమిళనాడులో కాంగ్రెస్ పుంజుకునే అవకాశం లేదని, దక్షిణాదిలో కర్నాటకలోనే కాంగ్రెస్ ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు అవకాశం ఉందన్నారు.

దేశాభివృద్ధి తరువాత ప్రజలు పిల్లలు వద్దని అనుకుంటారని అన్నారు. అప్పుడు యువ శక్తి తగ్గుతుందని, అందుకే, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జనాభా పెరగాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. అదానీ, అంబానీ, టాటా అంటూ కొందరికే ఆస్తులు సృష్టించడం కంటే ప్రతి కుటుంబం ఆస్తి సృష్టించే అవకాశం కల్పించాలని అన్నారు.

ఏపీ బాగుపడాలంటే జగన్‌ను గద్దెదించాలి..

"రాజకీయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక బచ్చా. రాజకీయంగా ఆయనకు ఉన్న అనుభవం ఎంత? రాష్ట్రానికి ఉన్న పెద్ద సమస్య జగనే. ఆయన కరుడుగట్టిన నేరస్తుడు. ఒక శాడిస్ట్. రాష్ట్రం బాగుపడాలంటే జగన్‌ను గద్దెదించాలి" అంటూ టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

పోలవరం పూర్తయిఉంటే..

పోలవరం నిర్మాణం ఆగిపోయిందని, పోలవరం పూర్తిచేసి నదులను అనుసంధానం చేస్తే ఉత్తమ రాష్ట్రంగా ఏపీ నిలిచేదని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ఎండగడుతున్నందుకు కేసులు పెడుతున్నారని, తనపై ఎన్ని కేసులు ఉన్నాయో తెలుసుకునేందుకు ఆర్టీఐ వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

కాంగ్రెస్‌తోనే పాలమూరు జిల్లాకు న్యాయం

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్‌లో చేరిన గద్వాల బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ వచ్చినా పాలమూరు గోస తీరలేదని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పాలమూరు జిల్లాకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో జూరాల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, శ్రీశైలం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించామని గుర్తు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని రేవంత్ నివాసంలో వారికి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, వెంకట్ రామిరెడ్డి, రిటైర్డ్ ఎంఈవో సత్యనారాయణ, ఎంపీటీసీలు శివారెడ్డి, ఈశ్వర్, మాజీ ఎంపీపీలు గోవింద్, నాయుడు,సర్పంచ్ సునీత, వార్డు సభ్యులు ఉన్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలను తిరగబడదాం.. తరిమికొడదాం నినాదంతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఆర్టీసీ 'రాఖీ' స్పెషల్

- మహిళలకు లక్కీ డ్రా
- రూ.5.50 లక్షల విలువైన బహుమతులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాఖీ పౌర్ణమికి టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు లక్కీ డ్రా ద్వారా రూ.5.50 లక్షలు విలువైన బహుమతుల్ని అందచేయనున్నట్టు ఆ సంస్థ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. ప్రతి రీజియన్ పరిధిలో ముగ్గురికి చొప్పున మొత్తం 33 మందికి బహుమతులు ఇస్తారు. ఈ నెల 30, 31 తేదీల్లో టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలందరూ ఈ లక్కీడ్రాలో పాల్గొనవచ్చు. ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనకాల పేరు, వారి ఫోన్ నంబర్ రాసి, వాటిని బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సుల్లో వేయాలి. వాటన్నింటినీ ఒక చోటికి చేర్చి ప్రతి రీజియన్ పరిధిలో లక్కీ డ్రా నిర్వహించి, ముగ్గురు విజేతలను అధికారులు ఎంపికచేస్తారు.

వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని వారు వివరించారు. "మహిళలకు రాఖీ పౌర్ణమి ఎంతో ప్రత్యేకమైంది. అత్యంత పవిత్రంగా ఈ పండుగను వారు జరుపుకుంటారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి మరీ తమ సోదరులకు రాఖీలు కడుతుంటారు. వారి ఆత్మీయత, అనురాగాలకు గుర్తుగా పండుగ నాడు లక్కీడ్రా నిర్వహించాలని నిర్ణయించాం" అని వారు తెలిపారు. సెప్టెంబర్ 9వ తేదీ లోపు లక్కీ డ్రాలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేస్తామన్నారు. ఇతర వివరాలకు టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 ఫోన్ చేయాలని సూచించారు.

దక్షిణాసియాలో అతి పెద్ద ముప్పు వాయు కాలుష్యమే

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరం ఢిల్లీ

- ఎనర్జీ పాలసీ ఇనిస్టిట్యూట్ నివేదిక

న్యూఢిల్లీ : ప్రపంచంలోకెల్లా అత్యంత కాలుష్య నగరంగా న్యూఢిల్లీ నమోదైంది. ప్రస్తుత కాలుష్య స్థాయిలు ఇలాగే కొనసాగితే ఢిల్లీ ప్రజలు తమ జీవిత కాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారని ఇటీవల జరిగిన కొత్త అధ్యయనం వెల్లడించింది. చికాగో యూనివర్శిటీలోని ఎనర్జీ పాలసీ ఇనిస్టిట్యూట్ గాలి నాణ్యతకు సంబంధించిన జీవన సూచీ (ఎక్యూఎల్ఐ)ని విడుదల చేసింది. నానాటికి పెరుగుతున్న వాయు కాలుష్యంతో మొత్తంగా దక్షిణాసియా ప్రాంతాలు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయి. దక్షిణాసియాలో ప్రతి వ్యక్తి ఆయుర్దాయంలో ఐదేళ్ల కన్నా ఎక్కువ కాలాన్ని ఈ కాలుష్యమే హరించివేస్తోంది. భారతదేశంలోని 130 కోట్ల మంది ప్రజలూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) నిర్దేశించిన పరిమితిని దాటిన కాలుష్య ప్రాంతాల్లోనే జీవిస్తున్నారని ఆ అధ్యయన నివేదిక పేర్కొంది. దేశ జాతీయ గాలి నాణ్యతా ప్రామాణికమైన 40ఎంజి/ఎం3 (క్యూబిక్ మీటర్ గాలిలో 40 ధూళి అణువులు నెలకొనడం)ని అధిగమించిన ప్రాంతాల్లోనే దేశంలోని 67.4శాతం ప్రజలు జీవిస్తున్నట్లు వెల్లడైంది.

ఇదే స్థాయి కొనసాగితే ప్రజల ఆయుర్దాయంలో 3.1 సంవత్సరాలు కోల్పోతారని అంచనా వేసింది. కేవలం ఆరు దేశాలు - బంగ్లాదేశ్, భారత్, పాకిస్తాన్, చైనా, నైజీరియా, ఇండోనేషియాల్లో ప్రజలు తాము పీలుస్తున్న గాల్లోని కాలుష్య కారకాల కారణంగా ఏడాది నుండి ఆరేళ్ల వరకు జీవిత కాలాన్ని కోల్పోతున్నారని ఎక్యూఎల్ఐ సృష్టికర్త మైఖేల్ గ్రీన్‌స్టోన్ తెలిపారు.

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది)
రిజిస్టర్డ్ ఆఫీసు: [illegible] బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051
బ్రాంచ్ ఆఫీసు: డోర్ నెం.7-1-615, 616& 617/ఏ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, యూనిట్స్:1, 2 & 8, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, టి.ఎస్.

అనుబంధం 4-రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారులు **పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**, గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది యొక్క అధీకృత అధికారిగా దీని రిజిస్టర్డు ఆఫీసు: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, అమిటి బిల్డింగ్, అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400070, దీని ఇతర ప్రదేశాల్లో దీని బ్రాంచ్: డోర్ నెం.7-1-615, 616& 617/ఏ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, యూనిట్స్: 1,2 &8, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ కలిగిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని దిగువ రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారులు/ తాకట్టుదారులు మరియు సాధారణ ప్రజలకుప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటు క్రింది సంతకందారులు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరుచు కోవడమైనది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు మరియు సాధారణ ప్రజానికాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరుపదలచినవారు పిసిహెచ్ఎఫ్ఎల్ వారికి దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటాయని తెలుపడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8)యొక్క నియమాలు దిగువ విధంగా కలవు:

"సెక్యూర్డు అసెట్స్ యొక్క లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ కొరకు పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి లేదా కోటేషన్లు ఆహ్వానించుట లేదా బహిరంగ వేలం కొరకు ప్రచురణ తేది నుండి ఏదేని సమయానికి సెక్యూర్డు క్రెడిటార్‌కు అతను చెల్లించిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతోసహా సెక్యూర్డు క్రెడిటార్ యొక్క బకాయి మొత్తాలు:-

(1) సెక్యూర్డు క్రెడిటార్‌చే ద్వారా సెక్యూర్డు ఆస్తులు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయబడవు మరియు

(2) ఈ సబ్-సెక్ష క్రింద సదరు మొత్తాల టెండరింగ్‌కు ముందుగా ఆస్తుల అమ్మకం లేదా లీజు లేదా అసైన్‌మెంట్ రూపంలో బదిలీ కొరకు సెక్యూర్డు క్రెడిటర్‌చే ఏదేని స్టెప్ తీసుకున్నట్లయితే, సదరు సెక్యూర్డు అసెట్స్ అమ్మకం లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కొరకు సెక్యూర్డు క్రెడిటార్‌చే ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు.

క్ర. సం	రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	**సందీప్ జోగిపర్తి**, ఇ.నెం.1-10-70, గ్రెయిన్ మార్కెట్ రోడ్, శ్రీ అరబిందో హై స్కూల్ ప్రక్కన, వార్డు నెం.1, బ్లాక్ నెం.10, జనగామ్ టౌన్ & జిల్లా, వరంగల్, తెలంగాణ-506167. **సందీప్ జోగిపర్తి**, 4584, డెలోర్స్ డా.యూనియన్ సిటి, సిఏ-94587, కాలిఫోర్నియా, యుఎస్ఏ కాలిఫోర్నియా. **సందీప్ జోగిపర్తి**, 39899, వాలెంటైన్ డ్రైవ్ న్యూ యార్క్, కాలిఫోర్నియా, సిఏ-94560, **జోగిపర్తి వెంకటేశం**, ఎవి-10/201, సంస్కృతి టౌన్‌షిప్, పోచారం, ఘట్కేసర్, రంగారెడ్డి, తెలంగాణ-500088. APP ID &UNI CODE:- 01457357&16800000579 బ్రాంచ్ పేరు: వరంగల్	ఇ.నెం.1-10-70, గ్రెయిన్ మార్కెట్ రోడ్, శ్రీ అరబిందో హై స్కూల్ ప్రక్కన, వార్డు నెం.1, బ్లాక్ నెం.10, జనగామ్ టౌన్ & జిల్లా, వరంగల్, తెలంగాణ-506167. ఉత్తరం: ఇతరుల ఖాళీ ప్లాట్, దక్షిణం: ఇ.నెం.1-10-69 (శ్రీ అరబిందో హై స్కూల్), తూర్పు: 50 అ.వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి ఆస్తి.	19.11.2019 & రూ.63,77,784/- (రూపాయలు అరవైమూడు లక్షల డెబ్బైఏడువేల ఏడువందల ఎనభై నాలుగు మాత్రమే)	29-08-2023

తేది: 29-08-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- (అధీకృత అధికారి)
పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించండి

కమిషనర్ వంగాల సుమిత్రకు జీఎంపీఎస్ వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ డిమాండ్ చేశారు. మంగళశారం హైదరాబాద్‌లో రాష్ట్ర సహకార ఎన్నికల కమిషనర్ వంగాల సుమిత్రకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉడుత రవిందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8,135 ప్రాథమిక గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలున్నాయని తెలిపారు. వాటిలో ఎక్కువ శాతం సంఘాల పాలకవర్గాల పదవీ కాలం పూర్తయినప్పటికీ ఎన్నికలు నిర్వహించలేదని చెప్పారు. గతంలో పశుసంవర్థక శాఖ పరిధిలో నిర్వహించే ఎన్నికల ప్రక్రియను సహకార శాఖకు బదిలీ చేశారన్నారు. వాటి మధ్య సమన్వయం లేదని విమర్శించారు. కొత్తగా రూపొందించిన నిబంధనల ప్రకారం ఫోటో ఓటర్ల జాబితా తయారు చేయడం ఆలస్యమవుతున్నదని చెప్పారు. ఎలాంటి లావాదేవీలు లేని గొర్రెల పెంపకందార్ల సంఘాలకు రహస్య బ్యాలెట్ ద్వారా నిర్వహించే ప్రక్రియను తీసుకొచ్చారని విమర్శించారు. ఆ ఎన్నికల నిర్వహణకు అయ్యే ఖర్చులు అయా సొసైటీలపై వేయడం సరైంది కాదన్నారు. గ్రామస్థాయి సభ్యులకు, కొంతమంది అధ్యక్షులకు వీటిపై సరైన అవగాహన లేదని చెప్పారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్లను ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రారంభించలేదని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల ఇప్పటికే ఈ సొసైటీలు డీసీసీబీ ఎన్నికల్లో ఓటు హక్కును కోల్పోయారని తెలిపారు. ఎప్పటికైనా ఎన్నికల కమిషన్ స్పందించి ఈ ఎన్నికలను సమన్వయం చేసేందుకు జిల్లాకొక అధికారిని ప్రత్యేకంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా తయారీ సులభతరం చేసి, ఎన్నికల ఖర్చులు తగ్గించి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఓటర్ల జాబితా రూపకల్పనకు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలన్నారు. కొత్త జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్లు ఏర్పాటు చేసి జిల్లా ఎన్నికలు కూడా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ స్పందిస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వం దష్టికి, సహకార ఎన్నికల సంస్థ దష్టికి తీసుకెళ్లి త్వరలోనే ఎన్నికలు నిర్వహించేలా ప్రయత్నం చేస్తామని హామీనిచ్చారు.



కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్రం

- ప్రభుత్వ రంగాల ప్రయివేటీకరణ ఆపాలి
- కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి : ఐఎఫ్టీయూ జాతీయ అధ్యక్షులు డా.అపర్ణ, ప్రొ.హరగోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వం అంబానీ, అదానీలాంటి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తోందని ఐఎఫ్టీయూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ, అమ్మకాలను ఆపాలని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, స్కీం వర్కర్‌లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలన్నారు. ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. కార్మికుల జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లను అందంగా తీర్చిదిద్దే సఫాయి కార్మికుల జీవితాలు అందహీనంగా తయారవుతు న్నాయన్నారు. కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని వాగ్దానం చేసిన కేసీఆర్.. అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారన్నారు. పెట్టుబడిదారుల చెప్పుచేతల్లో పాలన సాగిస్తున్న దేశ పాలకులు.. కార్మికుల కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. మహిళా కార్మికుల శక్తి సామర్థ్యాలు గొప్పవని, వారి సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం పెద్దఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. కొట్లాడే కార్మిక సంఘాలు భారత కార్మిక సంఘాల సమాఖ్య జెండా కింద నిర్మాణం అవ్వాలని కోరారు. డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ.. దేశంలో ఆకలి అసమానతలు పెరుగుతున్నా యన్నారు. దేశ సంపద కొద్ది మంది పెట్టుబడిదారుల చేతుల్లో మాత్రమే పోగైందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రైతుల పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం సంఘటితంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.భూమన్న, అరుణ, ఎస్.దాసు, సీహెచ్.భీమేశ్వర్, ఐ.కృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య

- గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన
- మహిళపై లైంగికదాడి చేసి, హత్య చేసినట్టు అనుమానం?

నవతెలంగాణ-మియాపూర్

ఓ మహిళా దారుణ హత్యకు గురైన ఘటన రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. గుర్తు తెలియని దుండగులు మహిళపై లైంగికదాడి చేసి అనంతరం బండరాయితో మోది హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. గచ్చిబౌలి సీఐ జేమ్స్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. గౌలిదొడ్డి కేశవనగర్ వడ్డెర బస్తీకి చెందిన కాశమ్మ (38) కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఈ నెల 26వ తేదీ నుంచి ఆమె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు అదే రోజు గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఓ నిర్మాణ సంస్థలో మహిళ మృతదేహం ఉన్నట్టు స్థానికులు గుర్తించారు. వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్‌లు ఆధారాలు సేకరించారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన మహిళ మిస్సింగ్ కేసును విచారించి హత్యకు గురైన మహిళ కాశమ్మగా గుర్తించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కాగా, నిర్మాణంలో ఉన్న ఈ భవనంలోకి మృతురాలు వేస్ట్ మెటీరియల్ సేకరించేందుకు వెళ్లినట్టు సమాచారం. ఈ ఘటనలో మహిళపై లైంగికదాడి చేసి, హత్య చేశారా లేదా మరే ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని సీఐ చెప్పారు.

పేద విద్యార్థుల చేతికి స్టెతస్కోప్

'ఆపరేషన్ బ్లూ క్రిస్టల్' సక్సెస్

- తొలి విడతలో 108 మందికి ఎంబీబీఎస్ సీట్లు
- అత్యధిక సీట్లు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోనే..
- మరో 50 మంది విద్యార్థులకు అవకాశం
- ఈ ఏడాది ఓపీబీసీలో 181 మందికి శిక్షణ
- 153 మందికి నీట్ ర్యాంకులు
- సోషల్ వెల్ఫేర్, గిరిజన గురుకులాల నుంచి 185 మందికి ఎంబీబీఎస్ సీట్లు



నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'ఆపరేషన్ బ్లూ క్రిస్టల్, ఆపరేషన్ ఎమరాల్డ్' ప్రతియేటా వందలాది పేద విద్యార్థులను డాక్టర్లుగా తయారు చేస్తోంది. పేద విద్యార్థులకు వైద్య విద్య నేడు అందని ద్రాక్షగా మారింది. ఈ తరుణంలో వారిని ప్రోత్సహించి, నైపుణ్యమైన శిక్షణ ఇచ్చి వైద్యులుగా తయారు చేయడంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రతియేటా వందకు పైగా ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలు.. రాష్ట్రంలో కార్పొరేట్ ఇన్‌స్టిట్యూట్‌లను తలదన్నేలా ఫలితాలను సాధిస్తూ మొదటి స్థానంలో నిలుస్తున్నాయి. దాంతో తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గౌలిదొడ్డిలోని సోషల్ వెల్ఫేర్ గురుకులం ఆపరేషన్ బ్లూ క్రిస్టల్ (ఓపీబీసీ)లో నీట్ కోసం లాంగ్‌టర్మ్ శిక్షణ పొందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది గౌలిదొడ్డి సోషల్ వెల్ఫేర్ గురుకులం నుంచి 181 మంది విద్యార్థులు నీట్ పరీక్షలు రాయగా.. ఇందులో 153 మంది ర్యాంకులు సాధించారు. మొదటి విడత ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌లో 103 మంది సీట్లు సాధించారు. నార్సింగ్‌లో ఓపీబీసీ నుంచి 42 మంది నీట్ పరీక్షలు రాయగా 4 ఎంబీబీఎస్ సీట్లు వచ్చాయి. రెగ్యులర్ గురుకులాల నుంచి మరో 50 మంది అర్హత పొందారు. గౌలిదొడ్డి గురుకులం నుంచి మరో 50 ఎంబీబీఎస్ సీట్లు వచ్చే అవకాశం ఉందని గురుకులం ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఓపీఎం కింద ఈ ఏడాది 93 మంది గిరిజన విద్యార్థులకు నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఇవ్వగా, వారిలో 64 మంది ర్యాంకులు సాధించారు. మరో 8 మంది రెగ్యులర్ గురుకులాలకు చెందినవారు మొత్తంగా గిరిజన గురుకులాల నుంచి 72 మంది అర్హత సాధించారు. ఓపీబీసీ, ఓపీఎం నుంచి 185 మంది తొలి విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందారు.

విద్యార్థుల పట్టుదల గొప్పది

డాక్టర్ కావాలన్న పేద విద్యార్థుల కలలను నిజం చేసేందుకు ప్రభుత్వం మాకు ఇచ్చిన అవకాశం గొప్పది. అవకాశాలను వినియోగించుకోవడంలో విద్యార్థుల పట్టుదల చాలా గొప్పది. అంతే స్థాయిలో వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఫ్యాకల్టీ నాణ్యమైన శిక్షణతో ఎంతో మంది పేద కుటుంబాల జీవన స్థితిగతుల్లో మార్పులు తెచ్చింది.

\- శారద, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఇన్స్టిట్యూట్ సొసైటీ, గౌలిదొడ్డి, ప్రిన్సిపాల్

పేద పిల్లలను డాక్టర్లుగా తయారు చేయడమే ఓపీబీసీ లక్ష్యం



ఎస్సీ, ఎస్టీ పిల్లలను డాక్టర్లుగా తయారు చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ఓపీబీసీని ఏర్పాటు చేశాం. లక్ష్య సాధన కోసం ఫ్యాకల్టీ నిర్విరామ కృషి చేస్తోంది. ప్రతి నిత్యం విద్యార్థుల పర్యవేక్షణ, పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా వారికి సలహాలు, సూచనలు ఇవ్వడంలో అధికారులు, ఫ్యాకల్టీ ప్రత్యేక చొరవతో మంచి ఫలితాలు ఇస్తోంది. టీచింగ్, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ కృషి అభినందనీయం.

\- వెంకట రమణ, ఓపీబీసీ అకాడమి కో-ఆర్డినేటర్

అత్యధిక సీట్లు ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోనే..

ఓపీబీసీ, ఓపీఎంలో కోచింగ్ తీసుకుని నీట్ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 80 శాతం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్లు వచ్చాయి. గాంధీ, ఉస్మానియాలో ఎక్కువ మంది విద్యార్థులు సీట్లు పొందారు. దాంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫలితాలు భవిష్యత్‌లో ఎక్కువ మంది విద్యార్థులను డాక్టర్లను చేయాలన్న పట్టుదలను ఉపాధ్యాయుల్లో పెంచింది.

లెసన్ ప్లానింగ్.. మంచి ఫలితాలు

విద్యార్థులకు సబ్జెక్ట్ సులభతరం కావడానికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా లెసన్ ప్లాన్ తయారు చేసి విద్యార్థులకు బోధిస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా లెసన్ ప్లాన్ తయారు చేయడం వైస్ ప్రిన్సిపాల్ దేవి, అసోసియేట్ లెక్చరర్స్ మల్లేష్ చారి, రమేష్, మల్లేష్.. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించడం ఓపీబీఎస్ వెనక ఉన్న సిక్రెట్‌తో నీట్‌లో మంచి ఫలితాలు సాధించారు.

దళితుల సమస్యలపై కోటి సంతకాల సేకరణ

- నవంబర్ వరకు రాష్ట్ర సదస్సులు
- డిసెంబర్ 4న 'చలో పార్లమెంట్' : మల్లేపల్లి లక్ష్మయ్య, బి. వెంకట్ వెల్లడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దళితుల సమస్యలను జాతీయ ఎజెండా చేయడంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు జాతీయ దళిత కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు మల్లేపల్లి లక్ష్మయ్య, బి వెంకట్ తెలిపారు. శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ దళిత సదస్సు జయప్రదంగా ముగిసిందని వారు చెప్పారు. దేశ వ్యాప్తంగా 26 రాష్ట్రాల నుంచి 85 సంఘాలు, 332 మంది ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. భూమి, ఉత్పత్తి, సంపద, బడ్జెట్, ప్రకృతి వనరుల్లో దళితులకు సామాజిక న్యాయం జరిగేలా 'సమగ్రమైన డిక్లరేషన్' రూపొందించినట్టు తెలిపారు. అది అన్ని రాజకీయ పార్టీలకు మార్గదర్శిలా, ఓ దిక్సూచిలా ఉండే విధంగా సదస్సు తీర్మానం చేసిందన్నారు. దళితులకు భూమి, విద్యా ఉపాధి, వైద్యం, రిజర్వేషన్లు, అత్యాచార సంఘటనలు వంటి కీలక అంశాలపై చర్చించినట్టు వారు వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు అభద్రతలో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా రాష్ట్రాల్లో దళితులపై 80శాతం దాడులు పెరిగాయని విమర్శించారు. పాఠ్యాంశాల నుంచి అంబేద్కర్, భగత్‌సింగ్ వంటి మహనీయుల చరిత్రను తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి చరిత్ర లేని సావర్కర్, గాడ్సే జీవిత అంశాలకు సంబంధించిన విషయాలను పాఠ్యాంశాలుగా చేర్చారని తెలిపారు. దేశవ్యాప్తంగా 20 శాతానికి పైగా ఉన్న దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో 20 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. పదేండ్ల బీజేపీ పాలనలో దళితులకు ఇసుమంత ప్రయోజనం కూడా జరగలేదని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులన్నిటినీ అది కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో దళితులందర్నీ ఐక్యం చేసి రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను, ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకునేందుకు తద్వారా సామాజిక న్యాయాన్ని సాధించడం కోసం కృషి కొనసాగిస్తామన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ఒకవైపు ఆదాని, అంబానీ ఆస్తులను, మత ఉద్రిక్తలను కుల విద్వేషాలను పెంచుతూ పేదలను మరింత పేదలుగా మార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదని చెప్పారు. నవంబర్ నాటికి అన్ని రాష్ట్రాల్లో దళిత సదస్సులు నిర్వహించాలనీ, డిసెంబర్ 4న చలో పార్లమెంటు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను ఓడించేందుకు ద్వారా దేశంలో దళితులు పేదలకు అండగా నిలబడాలని వారు కోరారు. ఈ మీడియా సమావేశంలో బీకేఎంయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే. కాంతయ్య, బాలమల్లేష్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ టీ స్కైలాబ్ బాబు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ తదితరులు పాల్గొన్నారు

షోకాజ్ నోటీసులకు బెదిరేది లేదు

- సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలి: టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమ్మె చేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలకు షోకాజ్ నోటీసులిచ్చినా బెదిరేది లేదనీ, రెగ్యులర్ చేసేంత వరకు సమ్మె ఆపేది లేదని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ - సీఐటీయూ అనుబంధం) స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి ఫసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. బెదిరించి సమ్మెను విరమింప చేయాలనుకోవడం ప్రభుత్వ అవివేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. షోకాజ్ నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండ పునరాలోచించి చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం నుంచి 33 జిల్లాల్లోని సమ్మె శిబిరాల్లో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు పిలుపునిచ్చారు.

వైద్యారోగ్యశాఖలో వివిధ రకాల పేర్లతో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మె 15వ రోజుకు చేరింది. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం వారితో మూడుసార్లు చర్చలు జరిపింది. అయితే వారి ప్రధాన డిమాండ్ రెగ్యులరైజేషన్‌పై ప్రభుత్వ వైఖరి సరిగా లేదనీ, ఏండ్ల తరబడి పని చేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయమని యూనియన్ నాయకులు విమర్శించారు. చట్టబద్ధంగా 15 రోజుల ముందు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వం స్పందించక పోవడంతో సమ్మెకు వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సమ్మెకు పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని వారు హెచ్చరించారు.

విడుదల చేయాలి

హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద నిరసన తెలుపుతున్న 121 మంది ఏఎన్ఎంలను అరెస్టు చేయడాన్ని టీయుఎంహెచ్ఇయూ ఖండించింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ ఫసియుద్దీన్, కె.యాదానాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. అరెస్ట్ చేసిన వారందరిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



నో పేమెంట్- నో వర్క్

- పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ల డిమాండ్
- వాహనాలకు వాయిదాలు, ఇంటి అద్దెలు కట్టలేకపోతున్నాం..
- తమ భార్యల పుస్తెలను సైతం తాకట్టుపెట్టాం : జీహెచ్ఎంసీ ముందు కాంట్రాక్టర్ల ధర్నా

నవతెలంగాణ- సిటీబ్యూరో

"పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే.. పనులు చేస్తాం.. రూ.1000కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి.. వాహనాలకు బ్యాంకు వాయిదాలు కట్టే పరిస్థితి లేదు.. మా భార్యల పుస్తెలను సైతం తాకట్టుపెట్టాల్సిన దుస్థితిలో ఉన్నాం" అంటూ జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లు మరోసారి ఆందోళన చేపట్టారు. మంగళవారం ఉదయం కాంట్రాక్టర్లు కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఎంట్రెన్స్ వైపున్న కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫీసు వద్ద బైటాయించారు. నో పేమెంట్.. నో వర్క్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు తొలుత కాంట్రాక్టర్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా, కాంట్రాక్టర్లు ఆందోళన కొనసాగించారు. దాదాపు గంటన్నర సేపు కాంట్రాక్టర్లు ధర్నా చేశారు. ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కాంట్రాక్టర్లను అరెస్టు చేస్తున్న క్రమంలో తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో ఉద్రిక్తత నెలకొంది. కాంట్రాక్టర్లను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.

ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టర్లు మాట్లాడుతూ.. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమనెందుకు అడ్డుకుంటున్నారంటూ ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ తమ బిల్లులన్నీ చెల్లించే వరకు ఎలాంటి పనులూ చేపట్టబోమని తేల్చి చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 30సర్కిళ్లు, ఆరు జోన్ల పరిధిలో దాదాపు ఐదు వేలమంది చిన్నాపెద్దా కాంట్రాక్టర్లున్నారని తెలిపారు. సీసీ, బీటీ రోడ్ల పనులు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులతోపాటు, నాలా మరమ్మతులు, అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. దీనిపై ఆధారపడి ఐదు వేల మందికిపై కార్మికులు కుటుంబసభ్యులతో కలిపి దాదాపు రెండు లక్షల మంది జీవిస్తున్నారన్నారు. ఏడాదికాలంగా జీహెచ్ఎంసీ అధికారులు బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. తమ భార్యల పుస్తెల తాళ్లను సైతం తాకట్టుపెట్టామని, వాహనాల వాయిదాలు, ఇంటి అద్దెలు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత మే మాసం చివరికల్లా సుమారు రూ.800 కోట్లవరకున్న బిల్లులు జులై చివరికల్లా వెయ్యి కోట్లు దాటాయని కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నేతలు హనుమంత్ సాగర్, సురేందర్ సింగ్ వెల్లడించారు. రూ.800 కోట్ల బకాయిలున్నపుడే కనీసం సగం బిల్లులైనా చెల్లించాలని తాము కోరినా అధికారులు పట్టించుకోలేదన్నారు.

బడాబాబులకు సంబంధించిన ఏజెన్సీలున్న సీఆర్ఎంపీకి ఒక్క నెల బిల్లు కూడా ఆపకుండా చెల్లిస్తున్న అధికారులు.. తమ బిల్లులు చెల్లించేందుకు ఎన్నో ఆంక్షలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే బిల్లులు చెల్లించడం లేదన్నారు. కాంట్రాక్టర్లలో నూటికి తొంభై మంది మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారని, అప్పులు తీసుకొచ్చి, కుటుంబ సభ్యుల ఆభరణాలు కుదవ పెట్టి కార్మికులకు కూలి డబ్బులు చెల్లిస్తున్నారని చెప్పారు. బిల్లుల చెల్లింపులో అధికారుల అలసత్వానికి గతంలో కొందరు కాంట్రాక్టర్లు ఆత్మహత్య కూడా చేసుకున్నట్టు వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

గురుకుల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- నల్లగొండ జిల్లా కేంద్రంలో ఘటన
- పరిస్థితి విషమం.. హైదరాబాద్‌కు తరలింపు

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

గురుకుల విద్యార్థిని హాస్టల్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. గంధవారిగూడెం పరిధిలోని ఎస్సీ గురుకుల ఇంటర్మీడియట్ కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని హాస్టల్ భవనం పైనుంచి దూకింది. దాంతో తీవ్రంగా గాయపడింది. కాలు విరగడంతోపాటు తలకు గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉంది. దాంతో హాస్టల్ సిబ్బంది వెంటనే విద్యార్థినిని హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ బాలిక చికిత్స పొందుతోంది. ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కరెంటు బిల్లుపై గొడవలో.. తండ్రిని రాడ్డుతో కొట్టి చంపిన కొడుకు

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ఇంటి కరెంట్ బిల్లు విషయంలో తండ్రీకొడుకుల మధ్య జరిగిన వాగ్వాదం నిండు ప్రాణాన్ని బలిగొంది. వారి మధ్య గొడవ తీవ్ర స్థాయికి చేరడంతో ఆవేశానికి గురైన కొడుకు తండ్రిపై రాడ్డుతో దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ అమానవీయ ఘటన వికారాబాద్ జిల్లాలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని అత్తెల్లి గ్రామానికి చెందిన తండ్రి రాంచంద్రయ్య(58), కొడుకులు యాదయ్య ఒకే ఇంట్లో ఉంటున్నారు. కాగా, వారుంటున్న ఇంటి విద్యుత్ బిల్లు విషయంలో.. 'బిల్లు నువ్వు కట్టు అంటే.. నువ్వు కట్టు..' అంటూ ఇరువురూ గొడవకు దిగారు. ఈ గొడవ తారస్థాయికి చేరడంతో ఇరువురు గ్రామ పెద్దలను ఆశ్రయించారు. మంగళవారం గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడుతుండగా ఆవేశానికి గురైన కొడుకు యాదయ్య రాడ్డుతో తండ్రిపై దాడి చేశాడు. ఈ ఘటనలో రామచంద్రయ్య తీవ్రంగా గాయపడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే పంచాయతీ పెద్దలు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యాదయ్యను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పాఠశాలల్లో సర్వీసు పర్సన్లను నియమిస్తాం

ఎస్జీటీయూకు విద్యాశాఖ సంచాలకుల హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీల సమస్యలను పరిష్కరించాలని ఎస్జీటీయూ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం కోరారు. ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం బడ్జెట్‌ను ఉన్నతి శిక్షణతో సమానంగా ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనను మంగళవారం హైదరాబాద్‌లో వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ ఏడాదిలోనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. పీఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల బలోపేతం, ఉపాధ్యాయుల సర్దుబాటును కేవలం ప్రాథమిక పాఠశాలల్లోనే చేయాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక విషయంలో ఎస్జీటీలను తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల్లో సర్వీసు పర్సన్లను నెలలోపు నియమిస్తామంటూ ఆమె హామీ ఇచ్చారని తెలిపారు. ఎఫ్ఎల్ఎన్ బడ్జెట్‌కు సంబంధించి విద్యాశాఖ కార్యదర్శితో సంప్రదిస్తామంటూ ఆమె వివరించారని పేర్కొన్నారు. సీఎం ఆమోదం పొందగానే పీఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేస్తామన్నారని తెలిపారు.

అమెరికాలో డాక్టర్ ఆఫ్ మెడిసిన్ ప్రోగ్రామ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత్‌లో వైద్య విద్యను ప్రారంభించి అమెరికాలో పూర్తి చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు జేవియర్ విశ్వవిద్యాలయం ప్రకటించింది. విద్యార్థులు మొదటి రెండేండ్ల ప్రీ-మెడ్‌ను బెలగావిలోని కెఎల్‌వి ప్రాంగణంలో లేదా హైదరాబాద్‌లోని హోమియోపతి మెడికల్ కాలేజీలో పూర్తి చేయాలని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రీ-మెడ్‌ను పూర్తి చేశాక రెండేండ్లు జేవియర్ వర్సిటీ అరుబాలో ప్రి క్లినికల్ సైన్సెస్ (బేసిక్ సైన్సెస్) అధ్యయనాన్ని పూర్తి చేస్తారని పేర్కొంది. చివరి రెండేండ్లు హ్యాండ్స్ ఆన్ క్లినికల్ శిక్షణను అమెరికా, కెనడాలోని ఏసీజీఎంఈ ఆమోదించిన ఆస్పత్రుల్లో డాక్టర్ ఆఫ్ మెడిసిన్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేస్తారని వివరించింది. అమెరికా, అరుబాలో ప్రవేశించడానికి సంబంధిత వీసా ప్రక్రియపై జేవియర్ ఇమ్మిగ్రేషన్ సిబ్బంది విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తారని తెలిపింది. జేవియర్ విద్యార్థులు హెచ్1, జే1 వీసీ ప్రోగ్రామ్‌కు అర్హులని స్పష్టం చేసింది. ఇంటర్ లేదా 12వ తరగతి పూర్తి చేసి నీట్ స్కోర్ ఉన్నా లేకున్నా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలని కోరింది.

యువకుడు దారుణ హత్య

నవతెలంగాణ-రాజేంద్రనగర్

హైదర్‌గూడ సెలబ్రిటీ జిమ్ సెల్లార్‌లో ఒక యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జియాగూడకు చెందిన రాహుల్ (28)రోజులానే హైదర్‌గూడలోని సెలబ్రిటీ జిమ్‌కు వచ్చి వ్యాయామం చేశారు. తర్వాత తిరిగి సెల్లార్‌లో తన బైక్ కోసం వెళ్లగా కొందరు దుండగులు రాహుల్‌పై ఒక్కసారిగా కత్తులతో విచక్షణా రహితంగా దాడిచేయగా.. అతను అక్కడికక్కడే మృతిచెందాడు. దుండగులు అక్కడ నుంచి పరారయ్యారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. క్లూస్ టీం సాయంతో అన్ని ఆధారాలు సేకరించారు. అక్కడ ఉన్న సీసీ కెమెరాలను పోలీసు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సంపాదకీయం

ఎగుమతులపై ఆంక్షలు!

మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం పంటల ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోంది. వాతావరణంలో వచ్చిన మార్పులతో పంటల దిగుబడి తగ్గి ఆహార సంక్షోభం ఏర్పడి ధరలు పెరిగే ప్రమాదం ఉందని చెబుతూ ఆహార పంటల ఎగుమతులను ఒక్కొక్కటీ నిషేధించుకుంటూ వస్తోంది.

ఒకప్పుడు ఉల్లి ధరలను ఎన్నికల ప్రచారాస్త్రంగా మార్చిన గతం బీజేపీకి గుర్తుకొచ్చిందో ఏమో... ఎప్పుడూ లేనిది గ్యాస్ ధరలు తగ్గించడం, ఎగుమతులపై నిషేధం పెట్టడం వంటి చర్యలకు పూనుకుంటున్నది. ఇదంతా త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తదుపరి జరిగే లోక్‌సభ ఎన్నికల నాటికి ధరలను తగ్గించామని జనం ముందు చెప్పుకుని బయటపడే తాపత్రయమే కనిపిస్తోంది. ఎగుమతులు నిషేధిస్తే రైతులేమైపోతారోనన్న ధ్యాస మాత్రం లేనేలేదు.

ఇప్పటికే కార్పొరేట్ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల రాబోవు కాలంలో చిన్న రైతులు వ్యవసాయం నుంచి దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. తాజాగా ఎగుమతుల నిషేధం కోసం పన్నుల పేరిట పలు ఆంక్షలు పెడుతూ రైతుల నోట్లో మన్ను కొడుతోంది. ఈ ఏడాది గోధుమ పిండి, మైదా, గోధుమ రవ్వ ఎగుమతులను కేంద్రం నిషేధించింది. తరువాత సెప్టెంబరు తొమ్మిది నుంచి అమల్లోకి వచ్చే విధంగా బాస్మతేతర బియ్యం ఎగుమతులపై ఇరవైశాతం ఎగుమతి పన్ను విధించటంతో పాటు, కొద్దిగా ముక్కలైన బియ్యం ఎగుమతులపై పూర్తిగా బ్యాన్ పెట్టేసింది. అంతకు ముందే గోధుమల ఎగుమతులపైనా నిషేధం పెట్టింది. తాజాగా ఎగుమతి నిషేధాల జాబితాలో పంచదార వంతు వచ్చింది. దీనిపై ఒక జాతీయ మీడియాలో వార్తలు, అనేకమంది ఆర్థికవేత్తల విశ్లేషణలు వచ్చాయి. ఇప్పటివరకు దానిని ఖండిస్తూ కేంద్రప్రభుత్వం ఎలాంటి ప్రకటనా చేయకపోవడం గమనార్హం.



వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ఉన్న ఆంక్షలన్నింటినీ సడలిస్తామని, ఎలాంటి పరిమితులు విధించబోమంటూ 2018లో కేంద్రం ఎగుమతి దిగుమతి విధానంలో పేర్కొన్నది. నాడు చెప్పిన మాటలను అటకెక్కించి నేడు ఎగుమతులపై బ్యాన్ పెట్టడం వెనుక రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు దాగున్నాయని జరుగుతున్న పరిణామాలను చూస్తే స్పష్టమవుతోంది. దీంతో కేంద్రం నుంచి ఎప్పుడేం వినాల్సి వస్తుందోనని ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికలలో లబ్ధి కోసం ధరల అంశాన్ని ముందుకుతెచ్చి ఎగుమతులను లేకుండా చేస్తే మన రైతుల పరిస్థితేంటి? ఈ నిర్ణయాల వల్ల రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు లభించడం కష్టమవుతుంది. ధరలు పెరగడానికి ప్రభుత్వ విధానాలే అయితే... దానికి మూల్యం చెల్లించాలన్నమాట. ఇదేమి న్యాయం? రైతుల నడ్డి విరగ్గొట్టి, ఎగుమతులపై బ్యాన్ పెట్టేస్తే ధరలు అదుపులో ఉంటాయని ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వగలదా?

గడిచిన తొమ్మిదేండ్ల మోడీ పాలనలో ఒకటి స్పష్టం. ఈ ప్రభుత్వానికి పారిశ్రామిక, వాణిజ్యవేత్తల మీద ఉన్న శ్రద్ధ, ప్రేమ ఇతర ఏ వర్గాల మీద లేదు. పెద్ద పెద్ద వ్యాపారులకు ఇచ్చిన రాయితీలు, రద్దు చేసిన రుణాలు రైతులకు లేవు. ఇప్పటి వరకు పంచదార ఎగుమతుల మీద ఆంక్షలు, పరిమితులు మాత్రమే విధించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు నిషేధం విధిస్తే ఆ రైతులు ఎక్కడికి పోవాలి. సెప్టెంబరు 30వ తేదీ వరకు 61లక్షల టన్నుల పంచదార ఎగుమతికి కేంద్ర ప్రభుత్వం మిల్లులకు అనుమతి ఇచ్చింది. అయితే, అక్టోబరు ఒకటవ తేదీ నుంచి చెరకు ఆర్థిక సంవత్సరం ప్రారంభమవుతున్న క్రమంలో పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేస్తుందా? అన్నది ప్రశ్న.

ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతిస్తే భారతదేశం ప్రపంచదేశాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందని మోడీ గొప్పలు చెప్పారు. ఇప్పుడేమో ఎగుమతులపై నిషేధాలు విధిస్తున్నారు. అంతెందుకు ఇండోనేషియా, మొరాకో, టర్కీ, థాయిలాండ్, వియత్నాం వంటి దేశాలకు 20లక్షల టన్నుల నుంచి కోటి టన్నుల గోధుమలను పంపేలా ఏర్పాట్లు చేస్తామని కేంద్రం ప్రకటించిన మరుసటి రోజే గోధుమల ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఉల్లి ధరల పెరుగుదల సూచన కనిపించటంతో వాటి ఎగుమతులపై నలభై శాతం పన్ను ప్రకటించింది. ధరలు పెరిగినప్పుడు వాటిని కొనకుండా..వాడకుండా ఉంటే ధరలు పెరగబోవని చెప్పిన నేతలు వీరు..! ఒకప్పుడు ఉల్లి ధరలను ఎన్నికల ప్రచారాస్త్రంగా మార్చిన గతం బీజేపీకి గుర్తుకొచ్చిందో ఏమో... ఎప్పుడూ లేనిది గ్యాస్ ధరలు తగ్గించడం, ఎగుమతులపై నిషేధం పెట్టడం వంటి చర్యలకు పూనుకుంటున్నది. ఇదంతా త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తదుపరి జరిగే లోక్‌సభ ఎన్నికల నాటికి ధరలను తగ్గించామని జనం ముందు చెప్పుకుని బయటపడే తాపత్రయమే కనిపిస్తోంది. ఎగుమతులు నిషేధిస్తే రైతులేమైపోతారోనన్న ధ్యాస మాత్రం లేనేలేదు. ఎగుమతుల రద్దును అవకాశంగా తీసుకొని కృత్రిమ కొరతను సృష్టించి ధరలను పెంచిన అనుభవాలు అనేకం. ఇప్పుడు కూడా ఏరుదాటాక తెప్ప తగలెయ్యరనే గ్యారంటీ ఏమీ లేదు! అయినా వారికేం... అవస్థలు పడేది పేద, మధ్యతరగతి జనమే కదా...

'బ్రిక్స్' సదస్సులో ధనికదేశాలకు చైనా అధ్యక్షుని హెచ్చరిక

ఆగస్టు 22 నుంచి 24వ తేదీ వరకు దక్షిణాఫ్రికా నగరమైన జోహన్నెస్‌బర్గ్‌లో "బ్రిక్స్ (బిఆర్ఐసిఎస్)" కూటమి (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) పదిహేనవ శిఖరాగ్ర సమావేశం జయప్రదంగా ముగిసింది. అర్జెంటీనా, ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ను ఈ కూటమిలో చేరాల్సిందిగా ఆహ్వానం పలికారు. వాటికి అంగీకారమైతే 2024 జనవరి ఒకటవ తేదీ నుంచి పూర్తి స్థాయి సభ్యులుగా పరిగణిస్తారు. న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో 2006లో జరిగిన ఒక సమావేశంలో బ్రెజిల్, రష్యా ఇండియా, చైనాలతో ఏర్పడిన ఆర్థిక కూటమిని బ్రిక్ అని పిలిచారు. తరువాత 2010లో దక్షిణాఫ్రికా చేరటంతో అది బ్రిక్స్‌గా మారింది. ఇప్పుడు విస్తరణ బాటలో ఉన్నందున బ్రిక్స్ ప్లస్ అంటారా లేక మరేదైనా పేరు పెడతారా అన్నది చూడాల్సి ఉంది. బ్రిక్ లేదా బ్రిక్స్ కూటమి అని పేరు పెట్టటానికి గోల్డ్‌మన్ శాచస్ కంపెనీ ఆర్థికవేత్త జిమ్ ఓ నెయిల్ చేసిన వర్ణన ప్రేరణ అని చెబుతారు. ఇలాంటి కూటమి ఏర్పడితే అది 2050 నాటికి ప్రపంచ ఆర్థిక రంగంలో మిగతావాటిని వెనక్కు నెడుతుందని 2001లో జోస్యం చెప్పాడు. బ్రిక్స్ విస్తరణ, దాని తీరుతెన్నులను చూస్తే అంతకంటే ముందే దాని ప్రభావం వెల్లడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిదానమే ప్రదానం అన్నట్లుగా ముందుకు పోతున్న ఈ కూటమి నేడు పశ్చిమ దేశాల పెత్తనం, తంటాల మారితనాన్ని ఎదుర్కొనే దిశగా ఉంది. నూతన ప్రపంచ ఆర్థిక, రాజకీయ వ్యవస్థకోసం చూస్తున్న ఈ కూటమి నడక నల్లేరు మీద బండిలా ఎలాంటి కుదుపులు లేకుండా సాగుతుందని చెప్పలేం. ఈ సమావేశాల్లో లూలా డిసిల్వా(బ్రెజిల్),

పారిశ్రామిక, సరఫరా గొలుసు నుంచి విడగొట్టుకోవాలని, విచ్ఛిన్నం, ఆర్థిక బలవంతం చేయాలని చూస్తున్న శక్తుల చర్యలను అడ్డుకోవాలని, చైనా అధినేత షీ జిన్‌పింగ్ తాజా సమావేశంలో పిలుపునిచ్చారు. ఇదే తరుణంలో డిజిటల్ ఎకానమీ, హరిత వృద్ధి, సరఫరా వ్యవస్థల వంటి రంగాలలో ఆచరణాత్మక సహకారం అందించుకోవాలని కోరారు. అంతర్జాతీయ రంగంలో పెద్ద గొంతులేసుకొని, కండల ప్రదర్శనలతో తమ స్వంత నిబంధనలను రుద్దాలని చూస్తున్నవారి తీరు ఆమోదం కాదని, ఐరాస నిబంధనలకు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

సెర్గీలావరోవ్ (రష్యా విదేశాంగ మంత్రి), నరేంద్రమోడీ (ఇండియా), షీ జిన్‌పింగ్ (చైనా), సిరిల్ రామఫోసా (దక్షిణాఫ్రికా) పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ మీద అంతర్జాతీయ కోర్టు వారంటు జారీ చేసింది. ఆ కోర్టును రష్యా అంగీకరించలేదు. బ్రిక్స్‌కు ఆతిథ్యం ఇస్తున్న దక్షిణాఫ్రికా కోర్టు ఒప్పందంలో సభ్యురాలిగా ఉన్నందున తలెత్తే పరిస్థితి కారణంగా పుతిన్ హాజరు కాలేదు.

పారిశ్రామిక, సరఫరా గొలుసు నుంచి విడగొట్టుకోవాలని, విచ్ఛిన్నం, ఆర్థిక బలవంతం చేయాలని చూస్తున్న శక్తుల చర్యలను అడ్డుకోవాలని, చైనా అధినేత షీ జిన్‌పింగ్ తాజా సమావేశంలో పిలుపునిచ్చారు. ఇదే తరుణంలో డిజిటల్ ఎకానమీ, హరిత వృద్ధి, సరఫరా వ్యవస్థల వంటి రంగాలలో ఆచరణాత్మక సహకారం అందించుకోవాలని కోరారు. అంతర్జాతీయ రంగంలో పెద్ద గొంతులేసుకొని, కండల ప్రదర్శనలతో తమ స్వంత నిబంధనలను రుద్దాలని చూస్తున్నవారి తీరు ఆమోదం కాదని, ఐరాస నిబంధనలకు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. ఒక దేశం- ఒక కూటమి పెత్తనం లేకుండా ముందుకు వస్తున్న బహుముఖ ప్రపంచం, సాంప్రదాయక విలువలు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు నూతన ఉదారవాద విధానాలు ముప్పు తెస్తున్నట్లు వీడియో ద్వారా పుతిన్ చేసిన ప్రసంగంలో పేర్కొన్నాడు. అమెరికా పేరు పెట్టకుండా దాని గురించే మాట్లాడినట్లు విశ్లేషకులు టీకా తాత్పర్యం చెప్పారు. పశ్చిమ దేశాలు బ్రిక్స్ కూటమి తమకు ముప్పుగానూ, జి-7కు పోటీగా దాన్ని మార్చేందుకు చైనా చూస్తున్నదనే అనుమానాలు పశ్చిమ దేశాల్లో రోజు రోజుకూ పెరుగుతున్నాయి. విస్తరణలో భాగంగా చేరుతున్న దేశాలు కూడా పశ్చిమ దేశాల బాధితులే కావటం గమనించాల్సిన అంశం. ప్రపంచంలో ఏ దేశమూ గతంలో మాదిరి ప్రచ్ఛన్న యుద్ధవాతావరణలో నడవాలని కోరుకోవటం లేదు.



ఎం. కోటేశ్వరరావు
8331013288

బ్రిక్స్ దేశాల్లోని జనాభా 2022 లెక్కల ప్రకారం 324కోట్ల మంది, అంటే ప్రపంచంలో నలభైశాతం మంది. భారత్, చైనాల్లోనే 282 కోట్ల మంది ఉండగా మిగిలిన మూడింటిలో 42 కోట్ల మంది ఉన్నారు. ప్రపంచ సాధారణ జీడీపీలో ఈ కూటమి వాటా 2000లో 11.74శాతం కాగా పదేండ్లలో 17.95, 2022 నాటికి 26శాతానికి పెరిగింది. అదే పీపీపీ పద్ధతిలో చూస్తే 31.5శాతానికి పెరిగి జి7 దేశాల 30శాతాన్ని దాటింది.2028 నాటికే బ్రిక్స్ వాటా 50శాతం దాటనుందని అంచనా. ఐఎంఎఫ్ సమాచారం ప్రకారం 2000 సంవత్సరం నుంచి 2022కు చూస్తే జనాభా వాటా 43.92 నుంచి 41.42శాతానికి తగ్గింది. ప్రపంచ ఎగుమతుల్లో వాటా 8.2 నుంచి 18, ప్రపంచ వాణిజ్యంలో 7.51 నుంచి 18శాతానికి, విదేశీ మారకద్రవ్య నిల్వ 281.2 నుంచి 4,581 బిలియన్ డాలర్లకు పెరిగింది. అంక్టాడ్ 2023 గణాంకాల ప్రకారం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) 2001-2021 కాలంలో 84 నుంచి 355 బి.డాలర్లకు పెరిగాయి. ఈ మొత్తంలో చైనా వాటా సగానికి పైగా ఉంది. ఒక్క జనాభాలో భారత్ ప్రథమ స్థానంలో ఉండటం తప్ప మిగిలిన అన్ని అంశాలలో చైనా ఎంతో ఎత్తున ఉంది.

జోహన్నెస్‌బర్గ్ శిఖరాగ్ర సభలో మొత్తంగా భిన్న నేపథ్యాల పూర్వరంగంలో దేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, ప్రపంచ సమస్యలపై ఏకీభావం సాధించేందుకు సంప్రదింపులకు ప్రాధాన్యత ఇవ్వాలన్న సంకల్పం వెల్లడైంది. సమీకృత అభివృద్ధి, ప్రపంచ సవాళ్లు, దేశాల మధ్య సంబంధాలను పటిష్ట పరుచుకోవాలన్న వాంఛను నేతలు వెలిబుచ్చారు. సభ జరిగింది ఆఫ్రికా ఖండంలో గనుక సహజంగానే దాని ఇతివృత్తానికి కేంద్ర స్థానం లభించింది. ప్రపంచ పేద దేశాలు ప్రత్యేకించి ఆఫ్రికా దేశాలతో సంబంధాలు, సహకారం గురించి నేతలందరూ మాట్లాడారు. ఈ సభకు పుతిన్ రాకపోవటం గురించి పశ్చిమ దేశాల్లో ఇంకేముంది బ్రిక్స్‌లో విభేదాలు, రష్యా పలుకుబడికి గండిపడింది అన్నట్లుగా విశ్లేషణలను వండివార్చారు. ముందే చెప్పుకున్నట్లు ఆతిథ్య దేశాన్ని ఇరకాటంలో పెట్టకూడదన్న పరిణితి పుతిన్, ఇతర దేశాధినేతల్లో వెల్లడైంది. స్వయంగా హాజరు బదులు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొని నిర్ణయాల్లో భాగస్వామి అయ్యారు. బ్రిక్స్‌ను విస్తరించాలన్న ఆలోచన కొత్తగా వచ్చింది కాదు. 2013లో దక్షిణాఫ్రికా అధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడు ఆఫ్రికా యూనియన్‌కు స్థానం కల్పించాలని కోరింది. తరువాత 2017లో బ్రిక్స్ ప్లస్ (బ్రిక్స్‌తో పాటు ఇతర దేశాలు) అన్న భావనను చైనా ముందుకు తెచ్చింది. తమకు సభ్యత్వం ఇవ్వాలని ఇరాన్, అర్జెంటీనా దరఖాస్తు చేసుకోవటంతో 2022లో బ్రిక్స్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో మొత్తం నలభై దేశాలు ఆసక్తి వెల్లడించటంతో పాటు 23 లాంఛనంగా దరఖాస్తు చేశాయి. వాటిని పరిశీలించి పైన పేర్కొన్న ఆరు దేశాలకు వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి పూర్తి స్థాయి సభ్యత్వం ఇచ్చేందుకు నిర్ణయించారు.

ప్రపంచ జనాభాలో ఈ కూటమి దేశాల్లో 46.5శాతానికి, జీడీపీ 30శాతానికి పెరగనుంది. దేశాల వారీగా జీడీపీ బిలియన్ డాలర్లలో, బ్రాకెట్లలో ప్రపంచంలో దేశ వాటా శాతాలు దిగువ విధంగా ఉన్నాయి. చైనా 19,374(18.4), భారత్ 3,737(3.6), బ్రెజిల్ 2,081(2), రష్యా 2,063(2), సౌదీ అరేబియా 1,062(1), అర్జెంటీనా 641(0.6), యుఏఇ 491(0.5) దక్షిణాఫ్రికా 399(0.4), ఈజిప్టు 387(0.4), ఇరాన్ 368(0.4), ఇథియోపియా 156(0.1) బి.డాలర్లు. విస్తరణతో ఈ కూటమి దేశాల చమురు వాటా ప్రపంచంలో 20.4 నుంచి 43.1శాతానికి పెరగనుంది. ప్రపంచంలో దేశాల వాటాల శాతాలు ఇలా ఉన్నాయి. సౌదీ అరేబియా 12.9, రష్యా 11.9, చైనా 4.4, యుఏఇ 4.3, ఇరాన్ 4.1, బ్రెజిల్ 3.3శాతం కాగా అర్జెంటీనా,



భారత్ 0.8శాతం చొప్పున, ఈజిప్టు 0.7శాతం కలిగి ఉండగా దక్షిణాఫ్రికా, ఇథియోపియాల్లో అసలేమీ లేదు. ప్రపంచ సహజవాయువులో 30శాతం కలిగి ఉన్నాయి. ప్రపంచ చమురు ఎగుమతుల్లో వాటా 18 నుంచి 25.1శాతానికి పెరగనుంది. ప్రపంచ ఆర్థికరంగం మీద పెత్తనం చేస్తున్న డాలరును వెనక్కు నెట్టి బ్రిక్స్ కరెన్సీని ప్రవేశపెట్టాలన్న ఆలోచన మీద కూడా జోహన్నెస్‌బర్గ్ సమావేశాల్లో చర్చ జరిగింది. కొన్ని దేశాల సందేహాల కారణంగా ముందుకు పోలేదు. ఉమ్మడి కరెన్సీని పంచుకోవటం గురించి బ్రెజిల్ ప్రతిపాదన ముందుకు తేగా మనదేశం భిన్న వైఖరిని వెల్లడించింది. ఈ అంశం ప్రస్తుత సమావేశ అజెండాల్లో లేదని దక్షిణాఫ్రికా పేర్కొన్నది. డాలర్లకు బదులు ఆయా దేశాల కరెన్సీలతో లావాదేవీలు జరపాలని చైనా, రష్యా పేర్కొన్నాయి. అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్న ఈ దేశాలు సహజంగా డాలరును వ్యతిరేకిస్తున్నాయి. డాలర్లలో లావాదేవీల వాటా 2015లో వాటి వాటా 90శాతం ఉండగా

ఇండో-పసిఫిక్ పేరుతో చైనా వ్యతిరేక కూటమి నిర్మాణానికి పూనుకున్న అమెరికాకు దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛగా నౌకలు తిరిగేందుకు అవకాశం ఉండాలంటూ మన దేశం మద్దతు ఇస్తున్నది. ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను సమర్థించనప్పటికీ అమెరికాకు ఆగ్రహం కలగకుండా ఇరాన్ నుంచి చమురు కొనుగోలు నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఒక విధంగా చెప్పాలంటే ఎవరికీ నొప్పి తగలకూడదనే వైఖరితో మన దేశం గడసాము గరిడీలు చేస్తున్నది.

2020 నాటికి 46శాతానికి, తరువాత ఇంకా తగ్గింది. మన దేశం మాత్రం ఎగుమతులు-దిగుమతులకు 80శాతం డాలర్లనే వాడుతున్నది.

ప్రస్తుత విస్తరణ, రానున్న రోజుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న దేశాల పెరుగుదలను చూసినప్పుడు ప్రపంచ బలాబాల్లో ఈ కూటమి కీలకంగా మారనున్నదనేది స్పష్టం. మనదేశం, చైనాతో సహా మిగిలిన దేశాలన్నీ బహుముఖ ప్రపంచ వ్యవస్థ ఉండాలని కోరుతున్నాయి. ఈ కూటమిలో ఉన్న దేశాల ఆర్థిక రంగాలను చూసినప్పుడు తేడా చాలా ఎక్కువగా ఉంది. అందువలన వాటి ప్రయోజనాలు, ప్రాధాన్యతలు కూడా వేరుగా ఉంటాయి. ఉదాహరణకు మన దేశం చైనాను అధిగమించాలని చూస్తున్నట్లు బహిరంగంగానే వాంఛ వెల్లడిస్తున్నది. వివాదాస్పద అంశాలపై కూడా ఈ కూటమిలో పూర్తి ఏకీభావం లేనందున అంగీకృత అంశాల మీదనే కేంద్రీకరణ జరుగుతున్నది. ఇండో-పసిఫిక్ పేరుతో చైనా వ్యతిరేక కూటమి నిర్మాణానికి పూనుకున్న అమెరికాకు దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛగా నౌకలు తిరిగేందుకు అవకాశం ఉండాలంటూ మన దేశం మద్దతు ఇస్తున్నది. ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను సమర్థించనప్పటికీ అమెరికాకు ఆగ్రహం కలగకుండా ఇరాన్ నుంచి చమురు కొనుగోలు నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఒక విధంగా చెప్పాలంటే ఎవరికీ నొప్పి తగలకూడదనే వైఖరితో మన దేశం గడసాము గరిడీలు చేస్తున్నది.

లండన్‌లోని సోయాజ్ చైనా సంస్థ డైరెక్టర్ స్టీవ్ సాంగ్ మాట్లాడుతూ బ్రిక్స్ సభ్యదేశాలు ఉపరితలంతో ఒకేవిధంగా లేవని, అయినప్పటికీ ఎవరూ పశ్చిమ దేశాల ఆధిపత్య ప్రపంచంలో జీవించకూడదని అందరూ అనుకుంటున్నట్లుగా చూపేందుకు షీ జిన్‌పింగ్ చూశారని, చైనా వారు చూపుతున్న ప్రత్యామ్నాయంలో నిరంకుశులు తమ స్వంత దేశాల్లో సురక్షితంగా ఉండవచ్చని, ప్రజాస్వామిక అమెరికా, ఐరోపా దేశాలు రుద్దిన షరతులను అంగీకరించకుండా ప్రత్యామ్నాయ అభివృద్ధి పథాన్ని కనుగొనవచ్చనే భావన ఉన్నదని అన్నాడు. తమకు గానీ మరొక దేశానికి గానీ ప్రత్యర్థిగా రాజకీయ ప్రత్యర్థి తయారవుతున్నట్లుగా తాము భావించటం లేదని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులవాన్ సమావేశ ప్రాధాన్యతను తక్కువ చేసి చూపేందుకు, వక్రీకరించేందుకు చూశారు. కొత్తగా బ్రిక్స్‌లో చేరిన ఆరు దేశాల్లో ఏ ఒక్కటీ అమెరికా వ్యతిరేకమైనది లేదని వాషింగ్టన్‌లోని క్విన్సీ సంస్థ డైరెక్టర్ సరంగ్ షిడోర్ అన్నాడు. ఈ సమావేశాల తరువాత పశ్చిమ దేశాలకు చెందిన విశ్లేషకులు, మీడియా వార్తల తీరు వక్రీకరణ, కూటమిలో అనుమానాలను రేకెత్తించేదిగా తంపులు పెట్టేదిగా ఉందని చెప్పవచ్చు.

మెయిల్ @నవతెలంగాణ

చంద్రయాన్ స్ఫూర్తితో సూర్యయాన్

చంద్రయాన్3 విజయవంతమైన నేపథ్యంలో మన శాస్త్రవేత్తలు మరో అద్భుతానికి శ్రీకారం చుట్ట బోతున్నారు.ఆ అద్భుతమే సూర్యయాన్ మిషన్. ఈ మిషన్‌లో భాగంగా సౌరవాయు ఆవర్తనాన్ని సుదూరం నుంచి పరిశీలించడానికి, సూర్యుని వెలుపల ఉన్న పొరలు, సౌరశక్తి కణాలు, వేర్వేరు తరంగ పౌనఃపున్యాల వద్ద ఫోటోస్ఫియర్ (కాంతి మండలం), క్రోమోస్ఫియర్ (వర్ణ మండలం)ను అధ్యయనం చేయనున్నారు. కరోనా వలయంలో పెరుగుతున్న వేడి వంటి వాటిపై అధ్యయనం చేసేందుకు ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని, పిఎస్ఎల్ వి-సి 57 వాహననౌక ద్వారా సెప్టెంబర్ 2వ శ్రీహరికోట నుండి అంతరిక్షంలోకి పంపబోతున్నారు. గ్రహణాలు వంటివి పరిశోధనలకు అడ్డంకిగా మారకుండా భూమికి సుమారుగా 15లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్రేజియన్ పాయింట్1 చుట్టూ ఉన్న కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెడతారు. భూమి నుండి ఈ కేంద్రానికి చేరుకోవడానికి ఉపగ్రహ వాహక నౌకకి సుమారుగా 175 రోజులు పడుతుంది. ఈ ఉపగ్రహం బరువు 1500కిలో గ్రాములు. ఇది ఏడు పేలోడ్‌లను మోసుకెళ్తుంది. ఆ పెలోడ్లులలో విజిబుల్ ఎమిషన్ లైన్ కోరోనా గ్రాఫ్, సోలార్ అల్ట్రా వైలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్, ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్పరిమెంట్, ప్లాస్మా ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, సోలార్ లోఎనర్జీ ఎక్స్ రే స్పెక్ట్రోమీటర్, హైఎనర్జీ ఎల్ వన్ ఆర్బిటింగ్ ఎక్స్రే స్పెక్ట్రోమీటర్, మ్యాగ్నటోమీటర్లుగా ఉన్నాయి. వీటిలో విజిబుల్ ఎమిషన్ లైన్ కొరొనాగ్రాఫ్ ప్రధానమైనది. ఇది సూర్యగోళం నుండి ప్రసరించే కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేస్తుంది. ఇప్పటికే ఈ మిషన్‌కు అవసరమైన పరికరాలను బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ కేంద్రం నుండి షార్ కేంద్రానికి తీసుకు వచ్చి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇవన్నీ సజావుగా జరిగితే అక్టోబర్‌లోనే గగనయాన్ ప్రయోగానికి శ్రీకారం చుడతారు. ఈ ప్రయోగం ద్వారా అంతరిక్షానికి మహిళా రోబో వ్యోమమిత్రను మొదటగా పంపి, 2024 ఆఖరి నాటికి ముగ్గురు వ్యోమగాములను అంతరిక్షానికి పంపే ఆలోచన చేస్తున్నారు. 2023 మనదేశ అంతరిక్ష చరిత్రలో గుర్తుండి పోయే సంవత్సరం. రెండు నెలల వ్యవధిలోనే చంద్రయాన్ విజయం, సూర్యయాన్ ప్రయోగం చేపడుతున్న ఇస్రోకు అభినందనలు.

- డి జె మోహన రావు, 440485824

రైతు, కూలీలు సంఘటితం కావాలి...

వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే లక్ష్యంతో కేంద్రం చేసిన మూడు నల్లచట్టాలపై పదమూడు నెలల పాటు ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల పోరాటం జరిగింది. ఆ చట్టాలవలే కత్తిమీద సాములా వేలాడుతున్న విద్యుత్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు పాలకులు. ఇది కూడా నల్లచట్టమే అనేది స్పష్టం. మూడు వ్యవసాయ చట్టాలు రైతులు, వ్యవసాయ కూలీలపై మాత్రమే ప్రత్యక్ష దాడి. కానీ విద్యుత్ రంగంలో మాత్రం ఈబిల్లు ప్రతి పేదవారిపై దాడి. పట్టణ పేదలు, గ్రామీణ పేదలు వినియోగదారులు, విద్యుత్తు కార్మికులు ఎవరైనా కావచ్చు ఇది అందరిపైనా ప్రభావం చూపే బిల్లు. అందువల్ల ఈ విద్యుత్ బిల్లుకు వ్యతిరేకంగా ఐక్య పోరాట ప్రతిఘటనను వినిపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పోరాడితే నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నారన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. మనకు 1947లో స్వాతంత్ర్యం వచ్చింది. నేటికీ దోపిడీ, అన్యాయం కొనసాగుతుందా లేదా? 1977లో జేపీ ఉద్యమం తర్వాత ఎన్నికలొచ్చినప్పుడు కూడా మోసపోయామా లేదా? 1991 నుంచి ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేస్తూ తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానాలు ప్రజల్ని మోసం చేశాయా లేదా? 2000 సంవత్సరం నుండి 2014 వరకు వచ్చిన ప్రభుత్వాలతో మోసపోతున్నామా లేదా? దేశాన్ని మత విద్వేషాలతో పాలిస్తున్న ఈ తొమ్మిదేండ్ల మోడీ ప్రభుత్వాన్ని కూడా ప్రజలు మోస్తున్నారు కదా! ఈ మోడీని తరిమికొట్టడం కూడా ఒక ముఖ్యమైన ప్రశ్న. అయితే పోరాటం అలా కాదు. మోడీ ప్రభుత్వం వెనుక ఎవరున్నారు? గత ప్రభుత్వాల వెనుక ఎవరున్నారు? తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి రంగంలో, వ్యవసాయంలో, ప్రతి పరిశ్రమలో కూలీలను, రైతులను దోపిడీ చేస్తున్న వారి వెనుక ఉన్న పెట్టుబడిదారులు. ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాన్ని బలోపేతం చేయడమే అత్యంత ముఖ్యమైన విషయం. అదానీ, అంబానీ, కార్పొరేట్లు, పెట్టుబడిదారులను తరిమికొట్టాలి. అయితే ఇది కార్మికులు, రైతులు, కూలీల ఉద్యమం ద్వారానే సాధ్యం. వారంతా సంఘటితం కావాలి.ఈ అవగాహనతో ఉద్యమాలను బలోపేతం చేయాలి. ఇదే లక్ష్యంతో ముందుకు సాగాలి.

- మూడ్ శోభన్, 9949725951

విద్యుత్ బస్సులు - దాచిన వాస్తవాలు

ఇటీవల కాలంలో విద్యుత్ బస్సులపై కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నది... వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నది. పర్యావరణ హితం కోసమే ఇదంతా చేస్తున్నట్లు చెబుతున్నది. వాస్తవాలను ఓసారి పరిశీలిస్తే అసలు విషయం బహిర్గతమవుతుంది. భారత దేశంలో విడుదల అవుతున్న కాలుష్యంలో పరిశ్రమల ద్వారా 50శాతం, వాహనాల ద్వారా 20నుండి 30శాతం ఇతరత్రా కారణాల ద్వారా మిగతా కాలుష్యం విడుదల అవుతున్నది. దేశంలో 2019 మార్చ్ 31 నాటికి(ఆ తర్వాతి వివరాలు ఇంకా ప్రభుత్వం విడుదల చేయలేదు) రిజిస్టర్ అయినా వాహనాలలో ద్విచక్ర వాహనాలు 74శాతం. కార్లు, జీపులు, టాక్సీలు కలిపి 12.99శాతం. బస్సులు 0.69శాతం. అంటే విడుదల అవుతున్న కాలుష్యంలో బస్సుల వాటా నామమాత్రం. 2019 నాటికి దేశం మొత్తంలో 10లక్షల 47వేల బస్సులుండగా అందులో ఆర్టీసీ బస్సులు కేవలం 1,35,847. ఆర్టీసీ బస్సులు అతి తక్కువ కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ గణాంకాలు. కేవలం 0.69శాతంగా ఉన్న బస్సుల కాలుష్యం గురించి అంత హడావుడి ఎందుకు? వాహన కాలుష్యంలో సింహ భాగం ద్విచక్ర, కార్లు, జీపుల, ఇతరత్రా నుండి విడుదల అవుతున్నది. దీన్ని నియంత్రించడం సమస్యకు సరైన పరిష్కారం. ఇది జరగాలంటే ప్రజా రవాణాను గణనీయంగా పెంచి వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించడం అత్యంత అవశ్యకం. కానీ ఆ దిశగా చేపడుతున్న చర్యలేవి?



ఆర్. లక్ష్మయ్య
9971511954

ప్రపంచంలోని అత్యధి దేశాలు వ్యక్తిగత వాహనాల వినియోగం (రోజువారీ అవసరాలకోసం) నియంత్రించి ప్రజారవాణాను విస్తృత పరచి వినియోగించుకునేలా చట్టబద్ధంగా పలు చర్యలు చేబడుతున్నాయి. లక్సమ్‌బర్గ్ దేశంలో ప్రజా రవాణా అందరికి పూర్తిగా ఉచితం. అమెరికాలో సహితం కొన్ని రాష్ట్రాలు, నగరాలలో ప్రజా రవాణా ఉచితం, అతి తక్కువ. ప్రపంచం మొత్తంలో ఏదేశంలో కూడా బస్సుల చార్జీలు నిర్వహణ ఖర్చులో 30-40శాతానికి మించి వసూలు చేయరు. నిర్వహణ ఖర్చులో అత్యధిక భాగం కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు వివిధ రూపాలలో సర్దుబాటు చేస్తాయి. ప్రపంచంలో ఎక్కడ ప్రజా రవాణాను లాభనష్టాల స్కేలుతో కొలవరు. కాలుష్య నివారణ గురించి మాట్లాడే ముందు ప్రజా రవాణాను విస్తృత పరచి, అందుబాటు ధరలతో అందరు రోజువారీ అవసరాల కోసం వినియోగించుకునేలా చేయడం ప్రథమ కర్తవ్యంగా ఉండాలి. ప్రపంచంలో అన్ని దేశాలలో లక్ష జనాభాకు 60బస్సులున్నాయి. చైనాలో ప్రతి 1000మందికి 6బస్సులు ఉంటే భారత దేశంలో ప్రతి 10వేల మందికి కేవలం 4బస్సులు మాత్రమే ఉన్నాయని, దేశంలో 90శాతం మందికి సొంత వాహనాలు లేవని స్వయంగా కేంద్ర రవాణా శాఖామాత్యులు నితిన్ గడ్కరీ చెప్పారు. ప్రజా రవాణా దేశంలో ఎంతగా విస్తరించాల్సిన అవసరం ఉంది మంత్రి ప్రకటనే తెలియజేస్తున్నది.

ఇక విద్యుత్ బస్సుల విషయానికి వస్తే వాటి ఖరీదు సుమారు రూ.2 కోట్లు. అదే డీజిల్ ఇంజన్ లక్సరీ బస్సు 40లక్షలు. ఆర్డినరీ బస్సు అయితే 25లక్షలు. ప్రస్తుతం భారత దేశానికి కావలసింది ప్రజల అవసరాలకు తగిన విధంగా బస్సులను పెంచడం. ఇటీవల కేంద్ర మంత్రివర్గం 10వేల విద్యుత్ బస్సులను 169 నగరాలు, పట్టణాలలో ప్రవేశ పెట్టాలని అందుకు రూ.20వేల కోట్లు కేంద్రం భరించాలని నిర్ణయించింది. ఇదే ఖర్చుతో 40వేల డీజిల్ బస్సులు కొనుగోలు చేయవచ్చు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి



లభిస్తుంది. విద్యుత్ బస్సులలో ప్రధానమైనది బ్యాటరీ. ఇదే అత్యంత ఖరీదు అయినది. దీన్ని విదేశాల నుండి దిగుమతి చేసుకోవాలి. ఛార్జింగ్ వంటి మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున సమకూర్చుకోవాలి. వీటిపై ప్రపంచ వ్యాపితంగా విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. మనదేశంలో కాశ్మీర్‌లో విద్యుత్ వాహనాల బ్యాటరీకి అవసరమైన లిథియం ఇటీవలే బయట పడింది. అందుచేత మన దేశం మరో పది సంవత్సరాలు వేచి చూడవచ్చు. ఈ లోగా ఖనిజ సంపద, ఇతర మౌలిక సదుపాయాల సమకూర్చుకోవచ్చు. ప్రపంచ వ్యాపితంగా విద్యుత్ బస్సులపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. ధరలు కూడా క్రమంగా తగ్గుతాయి. మనం ఇంతగా తొందరపడి ఒళ్లు కాల్చుకోవడం అవసరమా?

కానీ ఇందుకు భిన్నంగా ఉరుకులు పరుగులమీద విద్యుత్ బస్సుల కోసం పరుగులు తీయడం వెనుక కారణమేంటి? ఈ విద్యుత్ బస్సులు ప్రయివేటు వ్యక్తులు, సంస్థలు కొనుగోలు చేయాలి. అందుకు వచ్చే సబ్సిడీ వారికే చెల్లించబడుతుంది. ప్రయివేటు వ్యక్తులే ఆర్టీల ద్వారా బస్సులు నడపాలి. అందుకు గాను ఆర్టీలు వారికి డబ్బులు చెల్లించాలి. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ఎయిర్‌పోర్టుకు నడుస్తున్న బస్సులు ఇదే తరహాలో నడుస్తున్నాయి. వీటిపై టీఎస్ఆర్టీసీకి వచ్చే ఆదాయంకంటే ప్రయివేటు వారికి చెల్లించే మొత్తం ఎక్కువ. దేశం మొత్తంలో విద్యుత్ బస్సుల కథ ఇదే. ఈ విధానం ఆర్టీసీలకు గుదిబండ అయింది. కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఫేమ్ 1, 2019 నుండి ఫేమ్ 2 పథకాలను ప్రవేశపెట్టింది. (ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ హైబ్రిడ్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్). ఫేమ్ 2 విధి విధానాలలోనే బస్సుల కొనుగోలు, నిర్వహణ, నడపడం ప్రయివేటు వారే చేయాలనే షరతు కేంద్రం విధించింది. దీనికి జి.సి.సి. (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు)అని పేరు పెట్టింది. అంటే ఖర్చులు, లాభాలు కలుపుకొని నిర్ణయించడం. ఇదే విద్యుత్ బస్సుల కథలోని అసలు రహస్యం. ప్రజల సొమ్మును కొంతమంది వ్యక్తులకు కట్టబెట్టడం, ప్రభుత్వ రంగాన్ని విధ్వంసం చేయడమే పరమావధి.

దీని వెనుక మరో పెద్ద కుట్రకోణం కూడా దాగి ఉంది. గ్లోబల్ వార్మింగ్(పర్యావరణ పరిరక్షణ) పేర శిలాజ ఇంధనాల వాడకం గణనీయంగా తగ్గించాలని, ప్రత్యామ్నాయ ఇంధన వినియోగం పెంచాలని ప్రపంచ బ్యాంకు ఆదేశాలు. దానికే "జస్ట్ ట్రాన్సిషన్" అని పేరు పెట్టారు. ప్రపంచంలో అత్యధిక కాలుష్యం 27శాతం వెదజల్లుతున్న దేశం అమెరికా. ఆ తర్వాత 22శాతం యూరోప్ దేశాలు, సౌత్ అండ్ సౌత్ ఈస్ట్ దేశాలు 9శాతం మాత్రమే. అత్యధిక కాలుష్యం

ఉరుకులు పరుగులమీద విద్యుత్ బస్సుల కోసం పరుగులు తీయడం వెనుక కారణమేంటి? ఈ విద్యుత్ బస్సులు ప్రయివేటు వ్యక్తులు, సంస్థలు కొనుగోలు చేయాలి. అందుకు వచ్చే సబ్సిడీ వారికే చెల్లించబడుతుంది. ప్రయివేటు వ్యక్తులే ఆర్టీల ద్వారా బస్సులు నడపాలి. అందుకు గాను ఆర్టీలు వారికి డబ్బులు చెల్లించాలి. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ఎయిర్‌పోర్టుకు నడుస్తున్న బస్సులు ఇదే తరహాలో నడుస్తున్నాయి. వీటిపై టీఎస్ఆర్టీసీకి వచ్చే ఆదాయంకంటే ప్రయివేటు వారికి చెల్లించే మొత్తం ఎక్కువ. దేశం మొత్తంలో విద్యుత్ బస్సుల కథ ఇదే.

ప్రపంచంపై వదిలి ప్రజల జీవితాలను, వాతావరణాన్ని కలుషితం చేస్తున్న అమెరికా, యూరప్ దేశాలు ప్రధాన బాధ్యత వహించాలి. ఆ దేశాలు అందుకు సిద్ధంగా లేవు. కానీ అమెరికాకు అనుగుణంగా మారిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం నెత్తికెత్తుకొని దేశాన్ని నాశనం పట్టిస్తున్నది. భారతదేశ ఇంధన ఉత్పత్తిలో బొగ్గు 25శాతం, శిలాజ ఇంధనాలు 44శాతం. దేశంలో విద్యుత్ తయారీ ప్రధానంగా 78శాతం థర్మల్ విద్యుత్‌యే. బొగ్గే ఇందుకు ప్రధానం. శిలాజ ఇంధనాలు వాటి అనుబంధ పరిశ్రమలలో 2కోట్ల 15లక్షల మంది పనిచేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తిలో ప్రభుత్వ రంగం సింహభాగాన ఉంది. గాలి, సోలార్ లాంటి కొత్త విద్యుత్ ఉత్పాదన 96శాతం ప్రయివేటు రంగానిది. ఆ విధంగా ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి ప్రయివేటు వారికి ధారాదత్తం చేసేందుకు, కోట్లాది మందిని నిరుద్యోగ సైన్యంలోకి నెట్టేందుకు మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అమెరికాకు లొంగి కార్పొరేట్లకు ఊడిగం చేయడమే ప్రత్యామ్నాయ ఇంధన మార్గాలు, విద్యుత్ బస్సులు. కేంద్రం కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.

'ఎస్ఎస్ఏ' ఉద్యోగుల పోరుబాట

- 15ఏండ్లుగా కనీస వేతనాలకు నోచుకోని సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు
- ఉద్యోగభద్రత, మినిమం టైం స్కేల్ కోసం ఉద్యమం
- మాట ఇచ్చి మమ్మల్ని మరిచారంటూ కాంట్రాక్టు సిబ్బంది ఆవేదన
- రెండు రోజులుగా ఆయా జిల్లా కలెక్టరేట్ల ఎదుట సాగుతున్న రిలే దీక్షలు
- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యావ్యవస్థకు వెన్నెముకగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, బాలికల విద్య అంటేనే కేజీబీవీలు అనే విధంగా ఉత్తమ ఫలితాలు సాధనలో సేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులు 19 ఏండ్లుగా వెట్టిచాకిరీయే చేస్తున్నారు. ప్రాథమిక స్థాయి విద్యాసమాచారాన్ని జిల్లాకు చేరవేయాలన్నా.. జిల్లాస్థాయి విద్యా సమాచారాన్ని ప్రాథమిక స్థాయికి చేరవేయాలన్నా... సమగ్ర శిక్ష అభియాన్‌లో పని చేస్తున్న సీఆర్పీలు కీలకంగా పని చేస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులకంటే ఎక్కువ సేవలందిస్తూ.. సెలవుదినం ఆదివారమూ చూడకుండా విధులు నిర్వర్తిస్తున్నారు. 2004 నుంచి 19ఏండ్లుగా పని చేస్తున్న వీరికి ప్రభుత్వ నుంచి వచ్చే అరకొర జీతం తప్ప ఏ సౌకర్యానికీ నోచుకోవడం లేదు. ఇటీవల పలు శాఖలను ప్రభుత్వంలో విలీనం చేసి, పలుశాఖల కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసిన సర్కారు.. వీరిని మరిచింది. ఉద్యోగం రెగ్యులరైజేషన్ ఏమోగానీ.. కనీసం మినిమం టైం స్కేల్ కూడా ఇవ్వడం లేదని వాపోతున్న సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు రెండు రోజులుగా సమ్మెకు దిగారు.

సర్వశిక్ష అభియాన్ కరీంనగర్ జిల్లాలో 555 మంది ఉద్యోగులు

కరీంనగర్ జిల్లాలో సమగ్ర శిక్ష అభియాన్‌లో 2023 లెక్కల ప్రకారం కాంట్రాక్టు పద్ధతిలో 555 మంది పని చేస్తున్నారు. ఇందులో మానవ వనరుల కేంద్రం (ఎంఆర్సీ)లో ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు 10 మంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 10మంది, మెసెంజర్లు12 మంది, భవిత సెంటర్లలో ఐఈఆర్పీలు28 మంది, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో క్లస్టర్ రిసోర్స్‌పర్సన్లు 80 మంది, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు 80 మంది పని చేస్తున్నారు. కేజీబీవీలో బోధనా, బోధనేతర సిబ్బంది 317, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో బోధన, బోధనేతర సిబ్బంది 9మంది, జిల్లా ప్రాజెక్టు కార్యాలయం (డీపీఓ)లో 9మంది పని చేస్తున్నారు.

ఉద్యోగభద్రత లేదు.. మినిమంటైం పే స్కేల్ కరువు

ఉద్యోగ బాధ్యతల రీత్యా పాఠశాలలు, కార్యాలయాలకు వెళ్తున్నప్పుడు ప్రమాదాలు జరిగి, ఇతర కారణాల వల్ల కాంట్రాక్టు ఉద్యోగులు మరణిస్తే ప్రభుత్వం నేటి వరకూ ఏ ఒక్క కాంట్రాక్టు ఉద్యోగి కుటుంబాన్ని ఆదుకున్న దాఖలాలు లేవు. పక్క రాష్ట్రం ఆంధ్రాలో మాత్రం కాంట్రాక్టు ఉద్యోగులు మరణిస్తే రూ.2లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షలు బీమాకింద చెల్లిస్తోంది. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులూ ఇస్తోంది. అదే రాష్ట్రంలో అలాంటి ప్రభుత్వ సహకారాలు ఏవీ లేవు. కనీస ఉద్యోగ భద్రత, పే ప్రొటెక్షన్, గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్, ట్రావెలింగ్ అలవెన్స్‌లు, ప్రభుత్వ సిమ్‌కార్డులు ఇలా చెప్పుకుంటూ పోతే రెగ్యులర్ ఉద్యోగులకంటే ఎక్కువ సేవలందించే వీరికి కనీస సౌకర్యాలు కల్పించడం లేదు.

ఇచ్చిన మాట మరిచి...

గత అసెంబ్లీ సమావేశాల్లోనే స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉండకూడదని ప్రకటించిన విషయం తెలిసిందే. అందులోనూ వనపర్తిలో నిర్వహించిన ఓ సభలో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చారు. అయితే 40 శాఖలలో పని చేస్తున్న ఉద్యోగ, అధ్యాపక, వీఆర్ఏ, పంచాయతీ సెంక్రటరీలను, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ముఖ్యమంత్రి మాట ఇచ్చిన తమను మరిచారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మినిమం టైం స్కేల్‌ను వర్తింపజేయాలి



సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడికి గురి చేస్తున్నారు. మా కాంట్రాక్టు ఉద్యోగులన్నీ రెగ్యులరైజ్ చేయాలి. అప్పటివరకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి.

- బెజ్జంకి అంజనేయులు, టీఎస్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు

ప్రసూతి సెలవులు ఇవ్వాలి



ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి. హెల్త్‌కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి. మా ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలి.

- వైద్య దీప్తి, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ల జిల్లా అధ్యక్షురాలు

12నెలల వేతనం చెల్లించాలి



పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లకు కేవలం 10నెలల జీతం మాత్రమే ఇస్తున్నారు. 12 నెలల జీతం ఇవ్వాలి. అలాగే పార్ట్‌టైం పదాన్ని తొలగించాలి. ఒకేషనల్ టీచర్‌గా గుర్తించాలి. కరోనా సమయంలో చెల్లించని జీతాలను వెంటనే ఇవ్వాలి.

- ఎం.చంద్రకళ, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్

ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి



నవతెలంగాణ - సైదాపూర్ : ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన 2కే రన్‌ను ఏసీపీ ఎల్ జీవన్‌రెడ్డి ప్రారంభిం చారు. కార్యక్రమంలో సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐలతోపాటు వేన్నేపల్లి గ్రామ సర్పంచ్ కొండ గణేష్ పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ గణేష్ పోలీస్ అధికారులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు. సైదాపూర్ ఎంపీటీసీ తొంట ఓదెలు, వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు కూతురు విద్యాసాగర్ రెడ్డి, రన్నర్ అసోసియేషన్ మండల్ కో ఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

మొగిలిపాలెం ఉన్నత పాఠశాలలో

నవతెలంగాణ - తిమ్మాపూర్ : జెడ్పీహెచ్ఎస్ మొగిలిపాలెం ఉన్నత పాఠశాలలో మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో క్రీడా పోటీలు విద్యార్థి విద్యార్థులకు నిర్వహించి, మెడల్స్ అందజేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తిరుమల, జ్యోతి, లక్ష్మీరాజ్యం, పిఈటి ఆడెపు శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవం వేడుకల్లో విజేతలుగా శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ - శంకరపట్నం : మండల కేంద్రంలోని కేశవపట్నం ప్రాథమిక పాఠశాలలో వాకర్ అసోసియేషన్ ఆదర్శ యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మంగళ వారం జాతీయ క్రీడ దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రీడల్లో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు గంట మైపాల్ విజేతలకు బహుమతులు అందజేసినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా వేడుకల్లో పాఠశాలలో సంబరాలు జరుపుకుంటూ ముందస్తు రాఖీ బంధన్ కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థి విద్యార్థులచే రాఖీలు కట్టిస్తూ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు వికలాంగులకు పెన్షన్ పత్రాలను పంపిణీ

నవతెలంగాణ - శంకరపట్నం : మండల కేంద్రంలో వంకాయ గూడెం శివారులో గల మాధవ సాయి గార్డెన్‌కు మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరుకానున్నారని, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట మైపాల్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా వికలాంగులకు పెరిగిన 4016 ల పెన్షన్ పత్రాలను లబ్ధిదారులకు అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ చొప్పదండి పట్టణ అధ్యక్షురాలిగా పద్మ



నవతెలంగాణ - చొప్పదండి : బీఆర్ఎస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలుగా చొప్పదండి పట్టణానికి చెందిన చెట్టుపెల్లి పద్మకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లకు, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ - గన్నేరువరం : రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ మామిడాల బిక్షపతికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు పేరుకుపోయాయని రైతులు ఎవరికి చెప్పాలో తెలియక అయోమయానికి గురవుతున్నారన్నారు. ధరణిలో పూర్తిస్థాయిలో మార్పులు చేర్పులు తీసుకువచ్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సాదా బైనామాలతో కొనుగోలు చేసిన భూములను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి చోక్కల శ్రీశైలం , మండల కోశాధికారి గర్శకుర్తి శ్రీనివాస్, యువజన నాయకులు మొలుగూరి ఆంజనేయులు, మండల నాయకులు బోయిని మల్లయ్య కూన మల్లయ్యకొమురయ్య బాలయ్య పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ - హుజురాబాద్ : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో బీఆర్ఎస్ విఫలమైందని టీడీపీ హుజురాబాద్ కోఆర్డినేటర్ అయిత హరీష్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఆర్‌డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు వర్ధినేని లింగారావు, రామగిరి అంకుస్, శివ కోటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

జక్కని సంజయ్ క్షమాపణ చెప్పాలి : గంట మైపాల్

నవతెలంగాణ - శంకరపట్నం : శంకరపట్నం మండల పరిధిలో బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షుడు గంట మైపాల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న బిఆర్ఎస్ యువగర్జన లో దళితులను అవమానపరిచారని బీఎస్పీ పార్టీకి చెందిన జక్కని సంజయ్ కుమార్,మా పార్టీ పైన బురద జల్లడం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్ ఆదరణ చూడలేక బీఎస్పీ, కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. మూడోసారి కూడా రసమయి గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులికోట రమేష్, చౌడమల వీరస్వామి, సర్పంచులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ అంబేద్కర్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు మాతంగి సంపత్ గుండెపోటుతో మృతి చెందగా ఉదయం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు మాతంగి శంకర్, మాతంగి లక్ష్మణ్, మాతంగి అంజయ్య, బొర్ర శ్రీనివాస్, బాపు, ఎడ్ల బుచ్చిరెడ్డి, సంపత్, మల్లయ్య పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని పోలంపల్లి గ్రామంలో గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు పద్య పఠన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాడ రవీందర్ రెడ్డి, తెలుగు పండితులు శ్రీనివాస జియ్యంగార్, అబ్దుల్ వలి, పిట్టల తిరుపతి, కనకం భారతి, రౌతు రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నవతెలంగాణ - తిమ్మాపూర్ : విద్యార్థులు బాగా చదువుకుని, జీవిత గమనంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై ఆమెర్ అర్షాత్, విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి ఉర్దూ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు, నోటుబుక్కులు, కంపాక్స్ బాక్సులు, పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా, ఇష్టపడి చదవాలని కోరారు. నిత్యం ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ, ప్రయోజకులు అయి, దేశానికి ఉన్నత హోదాలో సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హెడ్ మాస్టర్ ముజఫ్ఫర్, చార్టెడ్ అకౌంటెడ్ నదీముద్దీన్, ఉర్దూ జర్నలిస్టుల సంఘం జనరల్ సెక్రటరీ సయ్యద్ అసగర్ హుస్సేన్, మహమ్మద్ షఫిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR
O.S. No. 958 OF 2022
Between:-
Pendota Venkat Rajam & Others. ...Plaintiffs.
AND
Jinka Kanukaiah & Other ...Defendants.
To,
D-3 Janagama Anil Rao, S/o. Jagan Rao, Age: 40years, Occ: Business, R/o. H.No.6-2-4/6, Ashok Nagar, Karimnagar town and Proper.
That the Plaintiffs have filed the above **suit for Perpetual Injunction** against you & other defendants. The Defendant No.3 has intentionally avoiding to receive the summons issued by this Hon'ble court and you are hereby summoned to appear before this court in person or by an Advocate, **on 11-09-2023 at 10.30AM** to answer all material questions relating the above suit.
Take notice that if you failed to appear on **11-09-2023 at 10.30AM** before the said court, you will be set ex-parte and the suit will be decided in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/-
Damera Naga Raju,
Advocate for the Plaintiffs.
H.No.5-4-295, KAPUWADA,
KARIMNAGAR - 505001
Cell:9440145945

ఉపాధ్యాయులకు ఐఆర్‌ను ప్రకటించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు



నవతెలంగాణ - చొప్పదండి : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే ఐఆర్(మధ్యంతర భృతి) ప్రకటించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు డిమాండ్ చేశారు. చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మాడుగుల రాములు యూఎస్‌పీసీ కరపత్రాలను విడుదల చేసి, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మూడోదశ పోరాటంలో భాగంగా హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద సెప్టెంబర్ 1న, తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పీఆర్సీ కాలం ఏడాదవుతోందని ఎంటనే పీఆర్సీతోపాటు మధ్యంత భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. తొమ్మిది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతులు ప్రక్రియను వెంటనే ప్రారంభి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ జిల్లా కమిటీ సభ్యులు ఎన్ ఏసుదాసు, బి.పల్లవి, వి సూర్య ప్రకాష్, నేలవేణి రామస్వామి, జయలక్ష్మి, పుష్పలత, హరి లీల, ఎస్ సరిత, బి.గోపాల్ పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు



నవతెలంగాణ - తిమ్మాపూర్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్ చైర్మన్‌గా ఎన్నుకోబడి 76 వసంతాలు పూర్తి చేసుకుని 77వ వసంతం లోకి అడుగు పెట్టిన శుభ సందర్భంగా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కవ్వంపెల్లి రవి, కండె రమేష్, మార్క మొండయ్య, కవ్వంపెల్లి మహేష్, మార్క రాజయ్య, దుర్శేటి నాగయ్య, అందే నరేష్, దన్నమనేని రవీందర్ రావు, మారపెల్లి శివ, పల్లె తిరుపతి, మార్క కళ్యాణ్, దుంబాల అనిల్, తాల్లపెల్లి రాజు, కవ్వంపెల్లి తిరుపతి, కవ్వంపెల్లి రాజయ్య, దన్నమనేని నర్సింగరావు పాల్గొన్నారు.

వృద్ధురాలిని మోసం వ్యక్తి 18నెలల జైలు

నవతెలంగాణ - హుజురాబాద్ : వృద్ధురాలికి పింఛన్ ఇప్పిస్తానని చెప్పి ఫోటో దిగడానికి ఆమె బంగారు నగలు తీసి ఇవ్వాలని చెప్పి మోసం చేసిన అల్లెపు కృష్ణకు మంగళవారం హుజురాబాద్ న్యాయమూర్తి పి.అలేఖ్య 18నెలల జైలు శిక్ష విధించినట్లు హుజరాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. 2017 సంవత్సరంలో గవర్నమెంట్ హాస్పిటల్ హుజురాబాద్ సమీపంలో వుండే వృద్ధురాలికి పెన్షన్ ఇప్పిస్తానని, అందుకు ఫోటో దిగాలని కావున మెడలో ఉన్న బంగారు నగలు తీసి ఇవ్వాలని మోసపూరితంగా మాటలు చెప్పి నగలను అపహరించిన అల్లెపు కృష్ణపై అప్పటి సీఐ రమణమూర్తి ఐపీసీ సెక్షన్420, 379 కేసు నమోదు చేశారు. మంగళవారం ఆ కేసు విచారణకురాగా నిందితుడికి న్యాయమూర్తి అలేఖ్య జైలు శిక్ష, రూ.25వేల జరిమానా విధించారు.

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-వీణవంక : సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని కాంగ్రెస్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విద్యాశాఖలో సమగ్ర శిక్ష అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారన్నారు. వారిని రెగ్యులరేషన్ చేసేవరకు కనీస వేతనం అమలు చేయాలని ప్రతి ఉద్యోగికి జీవిత బీమా, ఆరోగ్య బీమాలు కల్పించాలని అన్నారు. విద్యాశాఖ చేపట్టబోయే నియామకాల్లో మొదటి వెయిటేజీ కల్పించాలనీ, అలాగే మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశార్ను. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేసే వారికి నెలవారి వేతనం రూ.9500 నుండి రూ.25000 వరకు ఉండడం విడ్డూరంగా ఉందని వారన్నారు. ఇతర సదుపాయాలు వీరికి లేకపోవడం చాలా బాధాకరం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పట్ల స్పందించాలని కోరారు.

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు, ఫర్నీచర్ వితరణ



నవతెలంగాణ-గంగాధర : గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామ (ఎంపీపీఎస్) మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల గ్రంథాలయానికి మంచాల మురళీ పౌండేషన్ పక్షాన పుస్తకాలు, ఫర్నీచర్‌ను ఆ పౌండేషన్ నిర్వాహకులు మునీందర్ సోదరులు వితరణ చేశారు. ఈ సందర్భంగా పౌండేషన్ నిర్వాహకులు వేణుగోపాల్ మాట్లాడుతూ విజ్ఞానవంతమైన సమాజమే అభివృద్ధి చెందుతుందని, దీనికి అవసరమైన పుస్తకాలు చదవడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, హెచ్ఎం లక్ష్మణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ హుజురాబాద్ టౌన్ అధ్యక్షులు ఎండి అజ్జు



కరపత్రాలను ప్రదర్శిస్తున్న సీఐటీయూ నాయకులు


నవతెలంగాణ - హుజూరాబాద్ : కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ హుజురాబాద్ టౌన్ అధ్యక్షుడు ఎండి అజ్జు అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ అటెండెన్స్ పాయింట్ వద్ద జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ హుజురాబాద్ టౌన్ అధ్యక్షుడు ఎండి అజ్జు హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు 40వేల మంది పనిచేస్తున్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ తదితర పద్ధతుల పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్సీ చైర్మెన్ సిఫారసు చేసిన వేతనాలు వివిధ కేటగిరీల వారీగా నిర్ణయించినా ఇవ్వడం లేదని, కార్మికుడు చనిపోతే దహన సంస్కారాలకు రూ.50వేలు ఇవ్వాలని. కార్మికులకు రూ.25లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. మున్సిపల్ కార్మికులకు సకాలంలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తూముల కుమారస్వామి, ఉపాధ్యక్షురాలు ఆర్ సరోజన, ఉపాధ్యక్షులు ఆర్ క్రాంతి కుమార్, ఉపాధ్యక్షురాలు గొర్రె సమ్మక్క, ఉపాధ్యక్షులు గొట్టం రాజామౌళి, సహాయ కార్యదర్శి జెల్లా రాజేష్, కోశాధికారి రొంటాల రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి బొరగాల రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ వావిలాల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రసమయికి ఆశా వర్కర్ల వినతి



నవతెలంగాణ తిమ్మాపూర్ : తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో తిమ్మాపూర్, శంకరపట్నం, మానకొండూర్, గన్నేరువరం నాలుగు మండలాల ఆశా కార్యకర్తలు సుమారు 100మంది కలిసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మంగళవారం మానకొండూర్ నియోజకవర్గ కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. రసమయి బాలకిషన్ స్పందిస్తూ ఆశాలు కోరుతున్న రూ.18000/- ఫిక్స్ వేతనం న్యాయమైనదని, వారి డిమాండ్‌ను సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు కొంతకాలంగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేదన్నారు. రోజుకు 10 గంటలకు పైన పనిచేస్తున్నారని, అయినప్పటికీ ఫిక్స్ వేతనం ఇవ్వకుండా పారితోషకం పేరుతో రూ.6నుండి రూ.9వేల వరకు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. ఏఎన్‌సీ కేసుల టార్గెట్ పేరుతో పని ఒత్తిడి పెంచుతున్నారన్నారు. స్పూటం పరీక్షలతో ఆశాలు ఆరోగ్య ఇబ్బందులు పడుతున్నారు. మందుల డబ్బాలు కూడా ఆశాలే మోసుకెళ్లాలి, ఇటువంటి అనేక పనులు నిర్వహిస్తూ ఆశాలు ప్రభుత్వానికి శ్వాసగా నిలిస్తే.. ప్రభుత్వం వారిని అరిగోస పెడుతున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనీస వేతనం రూ.18000 ఇవ్వడంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలుక విజయలక్ష్మి, రాజమణి, శైలజ, పద్మ మంగ, రజియా, మంజుల, సుజాత, వెంకటలక్ష్మి, జ్యోతి, పద్మ శారద, స్వప్న, రజిత, అనిత, పద్మ రజిత, రేణుక, భాగ్యలక్ష్మి, లక్ష్మి, రమ, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రసమయికి సాంస్కృతిక సారధి కళాకారుల కృతజ్ఞతలు



నవతెలంగాణ - తిమ్మాపూర్ : తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి కళాకారులకు పీఆర్సీ-2020 ఉత్తర్వులను అనుసరించి 30% వేతనాలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ శుభ సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన సారథి కళాకారులు పాల్గొన్నారు.

పెంచిన పింఛన్ పత్రాల అందజేత

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండలంలోని 1397 మంది వికలాంగులకు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్ మంజూరి పత్రాలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ఇనుకొండ జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రావుల రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీఓ కిరణ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



నవతెలంగాణ-గంగాధర : గంగాధర మండలం వెంకంపల్లి గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ ముక్కెర మల్లేశం ప్రారంభించారు. గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశు వైద్య సిబ్బంది టీకాలు వేశారు. గ్రామంలోని ప్రతి రైతు తమ పశువులు గాలికుంటు వ్యాధి భారిన పడకుండా టీకాలు వేయించాలని సర్పంచ్ మల్లేశం కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అప్పుచెల్లించలేదని ఎనిమిది షెటర్లు సీజ్

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలో ఇండస్ట్రీ యజమానులు తీసుకున్న అప్పును చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు 8షెటర్లను మంగళవారం సీజ్ చేశారు.కామాక్షి ఇండస్ట్రీ యజమానులు మామిడాల భగీరథ, మామిడాల శ్రీధర్ అనే ఇద్దరు వ్యాపారులు కామాక్షి ఇండస్ట్రీ పేరుమీద ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లోన్ తీసుకున్నారు. ఇందుకు షఉరిటీగా పట్టణంలోని ప్రధాన సెంటర్లో ఉన్న 8 సెటలకు సంబంధించిన పేపర్లను మార్ట్ గేజ్ చేశారు. అయితే కొన్ని నెలలుగా బ్యాంకు అధికారులు లోన్ తీసుకున్న ఇండస్ట్రీ యజమానులకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ, వారు స్పందించకపోవడంతో బ్యాంకు అధికారులు కోర్టును ఆశ్రయించి స్థానిక పోలీసుల సహకారంతో షట్టర్లను సీజ్ చేశారు. అధికారులు, పోలీసులు దుకాణాలను సీజ్ చేస్తున్న సమయంలో కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. విధిలేని పరిస్థితులు షెటర్లలో కిరాయికి ఉన్నటువంటి వారు అప్పటికప్పుడు కాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

మండల పరిషత్‌లో మూలుగుతున్న ఆట వస్తువులు!

- క్రీడా సామాగ్రి పంపిణీకి అందని గైడ్‌లైన్స్
- అలంకారప్రాయంగా మారిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలు

నవతెలంగాణ-గంగాధర



పల్లె పల్లెల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు అందించాల్సిన ఆట వస్తువులు ప్రభుత్వం నుండి గైడ్‌లైన్స్ రాక పంపిణీకి నోచడం లేదు. 15 రోజుల కిందట మండల పరిషత్ కార్యాలయానికి చేరిన ఈ క్రీడా సామాగ్రిని ఎవరు పంపారు..ఎక్కడి నుండి సరఫరా అయ్యాయనే అంశంపై అధికారులకే స్పష్టత లేకుండా పోయింది. ఈ కారణంగా క్రీడా సామాగ్రి బాక్స్‌లు పక్షం రోజులుగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మూలుగుతున్న తీరు ఇది.

వివరాల్లోకి వెళితే.. గంగాధర మండలంలోని 33 గ్రామ పంచాయతీల పరిధిలో 33గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏడాది క్రితం నిర్మితం అయ్యాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు అనువైన స్థలాలు లేక ఇష్టారీతిన ఎక్కడో ఓ చోట ఏర్పాటు చేయడంతో అలంకార ప్రాయంగా మారాయి. ఎంతో ఆర్భాటంగా నిర్మించిన క్రీడా ప్రాంగణాలు ఉన్నా ఉపయోగం లేకుండా మారడంతో ఆయా ప్రాంతాల ప్రజలు, క్రీడాకారుల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ దృష్ట్యా ప్రభుత్వం ప్రతి క్రీడా ప్రాంగణానికి క్రికెట్ కిట్, నెట్, వాలీబాల్ వంటి పలు రకాల క్రీడా సామాగ్రి అందించడానికి వీలుగా మండల పరిషత్ కార్యాలయానికి సరఫరా చేసింది. కాని ఈ క్రీడా సామాగ్రి గల బాక్స్‌లు మండల పరిషత్‌కు ఎవరు పంపారు.? ఎక్కడి నుండి సరఫరా జరిగాయనే అంశంపై మండల పరిషత్ అధికారులు స్పష్టతను ఇవ్వడం లేదు. ఎక్కడి నుండి ఈ క్రీడా సామాగ్రి వచ్చిందని ఎంపీవో జనార్ధన్‌రెడ్డిని విలేకర్లు ప్రశ్నిస్తే..ఈ ఆట వస్తువులు గల బాక్సులు ఎవరు రిసీవ్ చేసుకున్నారో తెలియదన్నారు. ఇదే విషయాన్ని ఎంపీడీవో మల్హోత్రను ప్రశ్నించగా ఎవరో కాంట్రాక్టర్ పంపినట్టున్నారు.. ఇంకేం గైడ్‌లైన్స్ రాలేదన్నారు. 15రోజుల క్రితం మండల పరిషత్ కార్యాలయానికి క్రీడా సామాగ్రి బాక్స్‌లు సరఫరా జరిగితే, సదరు బాక్స్‌లు ఎక్కడి నుండి వచ్చాయి.. ఎవరు పంపారనే అంశంపై అధికారులకే స్పష్టత లేకపోవడం చర్చానీయాంశంగా మారింది. ఈ ఆట వస్తువులు కేవలం గంగాధర మండల పరిషత్ కార్యాలయానికే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని మండల పరిషత్ కార్యాలయాలకు చేరినట్టు సమాచారం. అయితే ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు ఆట వస్తువులను అందించేలా కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం కాంటాక్టు ఇచ్చినట్టు తెలుస్తుండగా, సదరు కాంట్రాక్టర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రీడా సామాగ్రిను సరఫరా చేసినట్టు తెలుస్తుంది. ఈ ఆట వస్తువులు ఎన్నికలు సమీపించే సమయానికి అధికారికంగా పంపిణీ చేసేలా సంబంధిత ఎమ్మెల్యేలు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

- జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి

నవతెలంగాణ -పెగడపల్లి

సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ తగ్గుతుందని జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని సుద్దపల్లి గ్రామంలో మల్యాల సీఐ బిల్లా కోటేశ్వర్ పెగడపల్లి ఎస్సై సిహెచ్ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం చేపట్టారు. ఇండ్లల్లో తనిఖీలు చేసి, సరైన పత్రాలు లేని 55 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను పట్టుకున్నారు. నేరాల నియంత్రణకు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, ఒక కెమెరా 100 మందితో సమానం అని డీఎస్పీ పేర్కొన్నారు. యవత గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం సర్వనాశనం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ ఖాన్, పెగడపల్లి, మల్యాల, కొడిమ్యాల, జగిత్యాల రూరల్, బుగ్గారం, ఎస్సైలు సిహెచ్ సతీష్, కుమారస్వామి, వెంకట్ రావు, సుధాకర్, సందీప్, ఏఎస్ఐ సత్తయ్య, గ్రామ సర్పంచ్ నేరెళ్ల హారిక గంగాధర్, ఎంపీటీసీ సింగసాని విజయలక్ష్మి స్వామి పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మల్లాపూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ వీర్ సింగ్‌ను మంగళవారం తెలంగాణ జనసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్కా కమలాకర్ నేతత్వంలో ఘనంగా మంగళవారం సన్మానిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వీర్‌సింగ్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సురేష్, రాజేష్, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్‌లో ముందస్తు రాఖీ వేడుకలు

నవతెలంగాణ- మల్యాల

మల్యాల ఎక్స్ రోడ్‌లో గల ఆల్ఫోర్స్ ఎన్ఎస్‌వీ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవంతో పాటు వరలక్ష్మి, ముందస్తు రాఖీ వేడు కలు మంగళవారం నిర్వ హించారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని పేర్కొన్నారు. జాతీయ నేషనల్ డే సందర్భంగా పాఠశాలలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



చైర్మన్‌కు రాఖీ కడుతున్న చిన్నారులు

రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి డివిజన్‌లోని రైతులకు వారం రోజులుగా యూరియా అందు బాటులో లేదని,దీంతో రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి ఆరోపించారు. రైతులు పంటలు వేసుకుని దాదాపు నెలరోజులు అవుతుందని, వేసిన పంటలైన వరి, మొక్కజొన్న, ఇతర పంటలకు యూరియా అవసరమవగా రైతు సొసైటీలో, ప్రైవేట్ వ్యాపారుల దగ్గర తగినంత యూరియా, లేక రైతులు ఇబ్బంది పడుతు న్నారన్నారు. తక్షణమే అధికారులు రైతులకు సరిపడా యూరియా అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరైన సమయంలో పంటలకు యూరియా అందించకుంటే దిగుబడి తగ్గుతుందన్నారు.

15వ సారి రక్తదానం చేసిన బీజేవైఎం నాయకుడు

నవతెలంగాణ -మెట్‌పల్లి

రక్తదానం, ప్రాణదానంతో సమానం అనే ఉద్దేశ్యంతో ఇప్పటి వరకు 15 సార్లు రక్తదానం చేశారు బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు ధోనీకేల నవీన్, అపదలో ఉన్న వారికి అండగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సంద ర్భంగా నవీన్‌న పలువురు అభినంది ంచారు.

కుల సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణంలోని వివిధ కులసంఘాలకు భవన నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. పట్టణంలోని 11 సంఘాలకు రూ.34 లక్షల 50వేల విలువ గల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణ వేణి సుజాత-సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖరరావు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల పీహెచ్‌సీలో కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-ధర్మపురి

ధర్మపురి మండలంలోని నేరెళ్ల (పీహెచ్ఎస్‌సీ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టి వ్యాధిగ్రస్తుల నిర్ధారణ పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఎల్సిడిసి (కుష్టి కేసు డిటెక్షన్ క్యాంపస్‌లో) భాగంగా ధర్మపురి మండలంలోని నేరళ్ల క్లస్టర్ పీహెచ్‌సీ పరిధిలో గుర్తించిన స్పర్శ లేని మచ్చలు గల వారిని కాళ్లకు చేతులకు అల్సర్ ఉన్న వారిని పరీక్షించి వ్యాధి నిర్ధారణ నమూనాలను పరీక్షల కోసం పంపించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పీఎం, ఎండిటి, లేదా 12 నెలల ఎంబిఎన్డిటి ఉచితంగా వైద్య సేవలు అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో ఇవ్వడం జరుగుతుందని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శివకుమారి, హెచ్ఈఓ రాజేశం, సతీష్‌కుమార్, ఎంపీ హెచ్ఎస్‌లు వెంకటేశం, అనితకుమారి, మనోరమలు, పాల్గొన్నారు.



పరీక్షిస్తున్న వైద్యులు

ఆర్డీవోకు సన్మానం

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి ఆర్డీవో దూలం మధును మంగళవారం మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఏ-ఇస్లామియ సభ్యులు, అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ ఈద్గా అధ్యక్షుడు మహమ్మద్ షకీల్, మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ ఉపాధ్యక్షులు అబ్దుల్ నయం, ఈద్గా ఉపాధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్, బాబు ఖాన్, సాబ్ రహీముద్దీన్, మహమ్మద్ అజార్,సాజిద్ పాల్గొన్నారు.

జ్యోతి హై స్కూల్‌లో ముందస్తు రక్షాబంధన్

నవతెలంగాణ-జగిత్యాల

జిల్లా కేంద్రంలోని జ్యోతి హై స్కూల్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, అజిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రమేష్‌కు సన్మానం

నవతెలంగాణ-మల్లాపూర్/కోరుట్ల

మల్లాపూర్ మండల టీయూడబ్ల్యూజే 143 ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ముత్యాల రమేష్‌ను కోరుట ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ వారి క్యాంపు ఆఫీస్‌లో మంగళవారం సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసేవారు పాత్రికేయులు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య రక్షణలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజంలో వారి పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గౌరీ నాగేష్, పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు దేవ మల్లయ్య, కాటిపల్లి ఆదిరెడ్డి, ముద్దం శరత్ గౌడ్, క్యాతం సురేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



బస్ షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు

- మరుగుదొడ్లు లేక మహిళల సిబ్బందులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ -ఎండపల్లి

ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లిలో ఆర్టీసీ ప్రయాణికులకు నిలువ నీడ కరువవుతోంది. ఎండకు ఎండుతూ..వానకు తడుస్తూ రోడ్లపైనే వారు బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. మండలంలోని రెవిన్యూ గ్రామమైన రాజారాంపల్లి 16 గ్రామాలకు కేంద్రంగా ఉంది. ప్రయాణికుల కోసం బస్సు షెల్టర్ లేక పోవడంతో గంటల తరబడి ఎండలోనే నిలబడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా టాయిలెట్ల సౌకర్యం లేక మహిళా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. విద్యార్థులు ఎండలోనే నిరీక్షించాల్సి వస్తోంది. రాజారాంపల్లిలో ప్రధానంగా వ్యాపార, వాణిజ్య కార్యకలపాలకు నిలయంగా ఉంది. మండలంలోని గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు కరీంనగర్ గోదావరిఖని, పెద్దపల్లి, మంచిర్యాల వెళ్లాలన్న ఇక్కడే బస్సులు ఎక్కాలి. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు.



రోడ్డుపై నిల్చోని ఉన్న ప్రయాణికులు

సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

బస్సు షెల్టర్, మరుగుదొడ్ల నిర్మాణం కోసం స్థల సేకరణ చేస్తున్నాం. కాని ఒక గుంట భూమి కొనాలంటే రూ.40 లక్షల నంచి 50లక్షలు ఉంది. ప్రభుత్వ భూమి లేకపోడంతో ఆర్అండ్‌బీ, ఎస్సారెస్పి సంబంధించిన స్థలంలో నిర్మాణం చేపట్టాలని ఉన్నతాధికారులకు విన్నవించాం. ఈ విషయాన్ని స్థానిక మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

-చంద్రశేఖర్ యాదవ్, రాజారాంపల్లి గ్రామ సర్పంచ్

షోకాజ్ నోటిసులకు భయపడకండి

- జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

సమ్మె ఉద్యోగుల జన్మ హక్కు అని, హక్కుల కోసం ఆందోళన చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను విధులకు రావాలని అధికారులు భయపెట్టడం సమంజసం కాదని, వారికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ఎదుట సెకండ్ ఏఎన్ఎంలు చేస్తున్న నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరింది. ఏఎన్ఎంల దీక్షా శిబిరానికి డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో అంటు రోగాలు, ఇతర వ్యాధులు ప్రబలితే ప్రజలతో మమేకమై ఏఎన్ఎంలు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కుటుంబాలను వదిలి సేవలందిస్తే ఇతర డిపార్ట్మెంట్‌లో పని చేసిన వారిని రెగ్యులరైజ్ చేసి వీరిని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అధికార పార్టీకి ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవడం, మద్యం, డబ్బులు పంచి ఏ విధంగా అధికారంలోకి రావాలనే తాపత్రయం తప్పా ప్రజా సమస్యలు పట్టవు అని ఆరోపించారు. జూలైలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి, రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరజ, పద్మ, ఎలిజబెత్, ఊర్మిల, మహేశ్వరి, సుమలత తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో కూర్చొన్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- మత్యంపేటలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ- మల్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మల్యాల మండలం ముత్యం పేట (కొండగట్టు) గ్రామంలో రూ.20 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చావు నోట్లో తలపెట్టి, బరి గీసి నిలబడి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని కొనియడారు. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్‌లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని పేర్కొన్నారు. పేదల ప్రజల కోసం కంటి వెలుగు పథకం ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య మహిళ సంరక్షణ ద్వారా మహిళలకు మెరుగైన వైద్య పరీక్షల చేస్తోందన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుంకెరవిశంకర్

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

మల్యాల మండలానికి సంబందించిన 24 మంది లబ్దిదారులకు రూ.2,40,2,784 విలువ గల కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ...అన్ని వర్గాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

అంబులెన్స్ ప్రారంభం

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి నూతనంగా మంజూరైన అంబులెన్స్ మంజూరు కాగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం ఇటీవల రూ.200 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్, సూపరింటెంట్ రాములు, ఆర్ఎంఓ చంద్ర శేకర్, కౌన్సిలర్‌లు కూతురు రాజేష్, కుసరి అనిల్, చుక్క నవీన్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, ఆనంద్‌రావు, రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్స్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాలఅర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్ రావు, ఎంపీటీసీ మల్లారెడ్డి, ఆలయ ఛైర్మెన్ వెంకట్‌రావు, ప్రధాన కార్యదర్శి జలగం సాగర్‌రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, ఆనంద్‌రావు, గ్రామ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

జగిత్యాల టౌన్ : జగిత్యాల అర్బన్ మండల అంబారీపెట్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేశంకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.16వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కమార్ మంగళవారం అందజేశారు. అనంతరం తాట్ల వాయి గ్రామానికి చెందిన జమునకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరు అయిన 56 వేల విలువగల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అంబారీపెట్, సర్పంచ్ గంగాధర్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం



బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి

నవతెలంగాణ- కరీంనగర్

కరీంనగర్ పట్టణంలోని కాశ్మీర్‌గడ్డ ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు ఆటలపోటీలను ప్రిన్సిపాల్ టి. శ్రీలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. కళాశాల పిజికల్ డైరెక్టర్ గంద్ర శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..2012లో మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. విద్యార్థినులల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. రన్నింగ్, షాట్‌పుట్, కబడ్డీ పోటీలల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన సీహెచ్ పూజ, జి. సాయి ప్రియ, కే. స్వాతికలకు ప్రిన్సిపాల్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రజీనిదేవి, కే. సతీష్‌కుమార్, డాక్టర్ టి. లావణ్య, పి. శ్రీనివాస్, ఆర్. సతీష్, నరేందర్‌సింగ్, జే. స్వప్న, పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు
- బాధిత కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత

నవతెలంగాణ-మెట్‌పల్లి

విద్యుత్ వాడకంలో జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడ కుండా చూసుకోవాలని, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ ప్రమాదాల వల్ల చనిపోయిన బాధిత కుటుంబాలకు రూ.20 లక్షల చెక్కులను లబ్దిదారులకు మంగళవారం ఎమ్మెల్యే అందించారు. ఇబ్రహీం పట్నం డబ్బా గ్రామానికి చెందిన కనుక దేవ, బైండ్ల సంజీవ్, మెట్‌పల్లి వేల్లుల్లకు చెందిన కానూరు సందీప్, తిమ్మాపూర్‌కు చెందిన చితారి జమునలకు పరిహార చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి ఎంపీపీలు భీమేశ్వరి, సాయిరెడ్డి, జడ్పీటీసీ భారతి, సర్పంచులు గంగాధర్, హేమలత ఎంపీటీసీలు లక్ష్మారెడ్డి, శాంత, మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖరరావు, ఏడీఈలు మనోహర్, శ్రీనివాసరావు, ఏఈలు అమరేందర్, రవి, సతీష్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై టీడీపీ నిరసన

నవతెలంగాణ-జగిత్యాల

బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలకు ఎన్నో హామిలిచ్చి విస్మరించిందని, ప్రభుత్వ వైఫల్యాలను నివేధించాలని టీడీపీ నాయకులు కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిరసన తెలిపి, వినతి పత్రం అందజేశారు. గత సాధారణ ఎన్నికల్లో వివిధ సందర్భాల్లో సీఎం కేసీఆర్ రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, మైనార్టీలకు, గిరిజనులకు, దళితులకు అనేక హామిలిచ్చిందన్నారు. ఏండ్లు గడుస్తున్నా హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేయలేదని, దీంతో బ్యాంకులు వడ్డీతో ఇచ్చే రుణమాఫీ వడ్డీకే సరిపోతోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసి సెల్ ఉపాధ్యక్షులు ఓరుగంటి భార్గవ రామ్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ అక్కిన పల్లి కాశినాథం, టీడీపీ నాయకులు బత్తుల కొండయ్య యాదవ్, సోమ నారాయణరెడ్డి, కొండ శ్రీధర్, సాన రాములు, మోర గణేష్, బొల్లారపు రాజేశంతోపాటు పలువురు ఉన్నారు.

సర్వశిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-జగిత్యాల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియామకమైన సర్వ శిక్ష ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఎంతో ఆశగా ఎదురుచూసిన ఆ ఉద్యోగులకి నిరాశ ఎదురైందని వారిని వెంటనే బేసిక్ పే మంజూరు చేస్తూ సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శి తీరుకోవెల శ్యామ్ సుందర్ , అంబటి భూమేశ్వర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్య వ్యవస్థకు వెన్ను దన్నుగా ఉండే సర్వ శిక్ష ఉద్యోగులకు అన్నీ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.సర్వ శిక్షలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు రెగ్యులర్ ఉద్యోగుల్లాగా 1080 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ఆర్ఎస్ఐ కృష్ణగౌడ్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని డీఆర్ఎస్‌బీ రిజర్వ సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ అన్నారు. ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఇప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్లపై నడిచేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటిస్తూ రోడ్డుకు ఎడమవైపు నడవాలని సూచించారు. మైనర్లు వాహనాలను నడపరాదని నడిపితే చట్టరీత్య చర్యలు ఉంటాయని చెప్పారు. మైనర్లు వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణమైతే వారి తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ ముసిపట్ల రాజేందర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఆర్ఎస్ఐ కృష్ణగౌడ్

ఉపాధ్యాయుల మహాధర్నాను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూఎస్పీసి నాయకులు

నవతెలంగాణ-మెట్‌పల్లి

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలనే డిమాండ్‌తో పెన్షన్ విద్రోహ దినమైన సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని యూఎస్పీసీ నాయకులు, ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయులు మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. నూతన పీఆర్సీ కమిటీ నియామకం, జులై 1 తేదీ నుంచి ఐఆర్ మంజూరు, ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు, సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్, నూతన విద్యావిధానం రద్దు, ఐటీ మినహాయింపు, 317 జీవో బాధితులకు న్యాయం చేయడం, సీఎం హామీ మేరకు 5,571 పిఎస్ హెచ్ఎం పోస్టుల మంజూరు, ట్రెజరీ పెండింగ్ బిల్స్ క్లియరెన్స్ 398 స్పెషల్ టీచర్ సర్వీస్కు నేషనల్ ఇంక్రిమెంట్లు, పండిత పేరుల సమస్యల పరిష్కారం కోసం ఈ మహాధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ నాయకులు తిరు కోవెల శ్యామ్ సుందర్, పీటఠటి సుశీల, బెజ్జారపు మురళి, తులసి ఆగమయ్య, సోమిడి చిన్న అంజయ్య, లోకిని కిష్టయ్య, కొగుల రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు 30శాతం పీఆర్సీ అమలు పట్ల హర్షం

నవతెలంగాణ-జగిత్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ప్రత్యేక గుర్తింపునిచ్చి 30శాతం పీఆర్సీ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా కోఆర్డినేటర్ పరశురాం తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తహసిల్ చౌరస్తా ఏరియాలో సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేయడంలో కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కళాకారులు ఆర్. మల్లిక్ తేజ్, మహిపాల్, రాజేందర్, ప్రవీణ్ ,అశోక్, పోశయ్య, రమ్య ,రాజేశ్వరి, ప్రకాష్ సురేష్ నాయక్ పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న కళాకారులు

పద్మశాలి శంఖారావం సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మెట్‌పల్లి

హైదరాబాద్‌లో సెప్టెంబర్ 3న జరిగే పద్మశాలి శంఖారావం సభను విజయవంతం చేయాలని పద్మశాలి చైతన్య వేదిక గౌరవ అధ్యక్షుడు ఆడెపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కులాల పరంగా అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలు సామాజికంగా, రాజకీయంగా వెనుకబడ్డారన్నారు. పద్మశాలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్‌గా వాడుకుని వదిలేస్తున్నాయే తప్ప, పద్మశాలీలకు ప్రత్యేక సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టడంలేదన్నారు. పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చేనేత వృత్తికి పూర్వ వైభవం రావాలంటే అందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి చైతన్య వేదిక నాయకులు పసునూరి శ్రీనివాస్, బొడ్డు సుధాకర్, పసునూరి రాజేశ్వర్, గుంటుక ప్రసాద్, బండ్ల ప్రభాకర్, పసునూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి క్రీడాకారిణికి ఫేస్‌బుక్ మిత్రుల ఆర్థిక సాయం

నవతెలంగాణ - ధర్మపురి

ధర్మపురి పట్టణానికి చెందిన విరించి స్వప్నిక ఈనెల 16న షార్జాలో జరిగిన ఏషియన్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ (84) కేజీ విభాగం ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించిన విషయం తెలిసిందే. స్వప్నిక ఈ పోటీల్లో పాల్గొనేలా తను షార్జా వెళ్లడానికి కృషి చేసిన సామాజిక సేవకుడు రేణిగుంట రమేష్, ఫేస్‌బుక్ మిత్రులు విరాళల అంది ంచాలని ఈ నెల 4న స్వప్నిక తల్లి శ్రీలత బ్యాంకు ఖాతాను పోస్ట్ చేశారు. స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు మిత్రులు, ఇతర దాతలు కలిసి స్వప్నిక తల్లి శ్రీలత బ్యాంకు ఖాతాకు రూ.1.17 లక్షలు విరాళాలు పంపించారు. వాటిని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ దినేష్ చేతుల మీదుగా విరించి స్వప్నికకు అందజేశారు.



నగదు అందజేస్తున్న మేనేజర్

ఫిక్స్‌ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ ముడుగం రాజలింగం
- మంత్రి కొప్పుల క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ- ధర్మపురి

ఆశావర్కర్లకు ఫిక్స్‌ వేతనాల చెల్లించాలని, 2021 జూలై నుంచి డిసెంబర్ వరకు 6 నెలల పీఆర్సీ చెల్లించాలని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ ముడుగం రాజలింగం, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ క్యాంపు కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆశావర్కర్లు గ్రామీణ ప్రాంతంలో 32 సంవత్సరాలుగా పని చేస్తున్నాం న్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషి కాలను రూ.18వేలు పెంచి, ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలన్నారు. ఆశాలకు ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశాలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాదబీమా సౌకర్యం రూ.5లక్షలు ఇవ్వాలని, ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు యశోద, జయ, విజయలక్ష్మి జ్యోతి సమత పాల్గొన్నారు.



పాస్ పోర్ట్ పోయినది

అంగల నవీన్ తండ్రి: రాజయ్య పాస్ పోర్ట్ నం. L6710698, నేరెళ్ల నుండి బైక్‌పై ధర్మపురి వెళుతుండగా పోయినది. దొరికిన వారు ఇవ్వగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్రదించవలసిన సెల్ నం.9908849813

ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

నవతెలంగాణ- రుద్రంగి

రాష్ట్ర వ్యవసాయ రంగ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబును రుద్రంగి మండల ఎంపిపి గంగం స్వరూప మహేష్ మండల నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ జమీలా బేగం,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సింగారపు గంగాధర్, నాయకులు పూదరి శ్రీనివాస్,గొల్లం నర్సింగ్, బొడ్డు మల్లయ్య ఒద్దారపు మోహన్, లవడియా మోహన్,సంతోష్,ఆకుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



ఎమ్మెల్యే చెన్నమనేని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎపిపి, నాయకులు

అనుమతి ఒకటి... నిర్మాణం మరొకటి

అక్రమ కట్టడాలపై కొరవడిన నిఘా

నవ తెలంగాణ- సిరిసిల్ల రూరల్ :

గతంలో మున్సిపల్ పరిధిలో ఇండ్ల నిర్మాణం చేసుకోవాలంటే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యను తొలగించేందుకు అనుమతుల్లో పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం టిఎస్ బి పాస్ ను ప్రవేశపెట్టింది. ఇంటి నిర్మాణం కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేస్తున్న వివరాలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంటాయి. మున్సిపల్ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించి తమకు కేటాయించిన లాగిన్ లో ఫార్వర్డ్ చేస్తారు. దీనికి అవసరమైన ఫీజును ఆన్లైన్లో చెల్లించి ఇళ్ల నిర్మాణం ప్రారంభించుకోవచ్చు. విస్తీర్ణం బట్టి ఎన్ని ఫ్లోర్ల కైనా అనుమతులు ఇవ్వవచ్చు 360 గజాల వరకు ఉంటే జీ ప్లస్ టు వరకు అనుమతి ఇవ్వవచ్చు స్థలాన్ని బట్టి ఫ్లోర్లు పెరుగుతుంటాయి. సిరిసిల్లలో అక్రమ నిర్మాణాలు లేవని పురపాలక సంఘం అధికారులు చెబుతున్నారు. ఇదే అదనుగా కొంతమంది గుత్తేదారులు ఇంటి నిర్మాణం అనుమతులు తీసుకువచ్చి ఇంటిని నిర్మించి ఇచ్చే బాధ్యతను భుజాన వేసుకుంటూ దండీగా వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి ఈ నెల వరకు టి ఎస్ బి పాస్ ద్వారా 304 ఇండ్ల నిర్మాణాలకు మాత్రమే మున్సిపల్ నుంచి అనుమతులు ఇచ్చినప్పటికీ అక్రమంగా జరిగే నిర్మాణాలే ఎక్కువగా ఉన్నాయి. పార్కింగ్ స్థలం వదలకుండా...పట్టణంలో ఎక్కడ సెల్లార్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. కానీ యదేచ్ఛగా వీటిని కడుతున్నారు. పెద్దపెద్ద దుకాణాల సముదాయాలు నిర్మిస్తున్నప్పటికీ ముందు పార్కింగ్ కు స్థలాన్ని వదలడం లేదు. ఇంటి నిర్మాణం పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్ నిర్మాణాలు చేస్తూ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, పోలీస్ ,అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ ఎక్కడ ఈ కమిటీ కార్యకలాపాలు కనిపించడం లేదు. మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన టాస్క్ ఫోర్స్ కమిటీ నామమాత్రం కావడంతో అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కొందరు ప్రజాప్రతినిధులు గుత్తేదారులుగా అవతారం ఎత్తి అంతా తామై అక్రమ నిర్మాణాలకు తెరతీస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని వార్డుల్లో టిఎస్ బిపాస్ ద్వారా అనుమతులు తీసుకున్నప్పటికీ స్థానిక నేతలను ప్రసన్నం చేసుకోనిదే పనులు ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కడ నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు. సెట్ బ్యాక్ ఏమో గాని చాలా వార్డుల్లో ముందుకు వచ్చి మరీ మురుగు కాలువలపై సైతం నిర్మాణాలు చేస్తున్నారు. ఇలాంటి వారికి కొందరు నేతలు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా ఇటు మున్సిపల్ అధికారులు అటు టాస్క్ పోర్స్ కమిటీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి



నిబంధనలు ఇవి

మున్సిపల్ పరిధిలో 75 గజాలలోపు స్థలంలో నిర్మాణం చేపడితే కేవలం ఒక రూపాయి చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి అధికారులు అదేరోజు పరిశీలించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేస్తారు. 75 గజాలపైన 500 చదరపు మీటర్ల స్థలంలో ఇంటి నిర్మాణం చేయాలంటే ఫీజు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. 500 చదరపు మీటర్ల పైన స్థలంలో ఇంటి నిర్మాణానికి సింగిల్ విండో సిస్టం ద్వారా ఆన్లైన్లో లైసెన్సుడు ఇంజనీర్ ద్వారా దరఖాస్తు పెట్టుకోవాలి. వీధుల్లో 20 అడుగుల రోడ్డుకు ముందు ఐదు ఫీట్ల సెట్ బ్యాక్ తో నిర్మాణం చేయాల్సి ఉంటుంది .ప్రధాన రోడ్డు ఉంటే కనీసం మూడు మీటర్ల సెట్ బ్యాక్ తో ఇంటి నిర్మాణం చేయాల్సి ఉంటుంది. తగినంత పార్కింగ్ స్థలానికి అవకాశం ఉంటుంది. నూతన మున్సిపల్ చట్టం ప్రకారం వ్యాపార సముదాయాలు, పెద్దపెద్ద నిర్మాణాలు చేపడితే ఉన్న స్థలంలో 25% పార్కింగ్ కోసం స్థలం కేటాయించాల్సి ఉంటుంది.

చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

అన్సారీ, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా



మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు లేవు. ఎవరు అక్రమ నిర్మాణాలు చేసిన నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సెల్లార్ల నిర్మాణం ప్రస్తుతం మాత్రం ఎవరు నిర్మించలేదు. గతంలో నిర్మించి ఉంటారు. 15 రోజులకు ఒకసారి టాస్క్ ఫోర్స్ కమిటీకి ఎన్ని నిర్మాణాలు జరిగాయో వివరాలు అందజేస్తున్నాం

వైభవంగా రాధా శ్యామల యాగం

నవ తెలంగాణ- గంభీరావుపేట

:తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గంభీరావుపేట మండల కేంద్రంలో రాష్ట్ర బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పంతులు రాధా శ్యామల,చండీ యాగాలను నిర్వహించారు. సోమవారం గణపతి పూజ పుణ్యా వచనం, పంచాగ్రావ్య పోషణ, అంకురార్పణ చేసి సాయంత్రం చండి పారాయణ బగలముఖి, వనదుర్గ మూలా మంత్రాలు చేశారు. నవ షకీరా ప్రత్యంగిరా, భాగాల ముఖి, సహిత వనదుర్గ యాగాలను నిర్వహించారు. మంగళవారం ఉదయం రాధా శ్యామల యాగం నిర్వహించి అనంతరం చండ యాగం నవ చండీయాగం చేశారు. ఈ సందర్భంగా మృత్యుంజయం పంతులు మాట్లాడుతూ 11 మంది వేద పండితులతో యాగం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



యాగం చేస్తున్న దృశ్యం

బోరు మోటారు ప్రారంభించిన ఎంపీపీ

నవ తెలంగాణ- వీర్నపల్లి

వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామంలో మంగళవారం ఎంపీపీ మాలోతు భూలా నిధులతో హనుమాన్ టెంపుల్ వద్ద, ముదిరాజ్ సంఘం పెద్దమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బోరు మోటారు ను ఎంపిపి మాలోతు భూలా ప్రారంభించారు.అనంతరం ప్రజా ప్రతినిధులు ను శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జజ్జర కనుకవ్వ, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఉప సర్పంచ్ లక్ష్మి, సర్పంచ్ లు మల్లేశం, ఎ ఎం సి డైరెక్టర్, ఆలయ చైర్మన్ కడవ లక్ష్మీరాజం, వైస్ చైర్మన్ శ్రీనివాస్, ముది రాజ్ సంఘం ఉమ్మడి మండల అధ్యక్షులు నాగరాజు, రామ చంద్రం, బండారి మహేష్, శేఖర్, ముదిరాజ్ సంఘం పెద్దలు గ్రామస్తులు



బోరును పరిశీలిస్తున్న నాయకులు

ఆపద ప్రబంధన్ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్

నవతెలంగాణ సిరిసిల్ల రూరల్



విపత్తు నిర్వహణలో విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థల నుంచి సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్ అవార్డులకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తుందని అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ తెలిపారు.జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విపత్తు నిర్వహణలో అద్భుతమైన పనితీరు కనబరచిన వ్యక్తులకు, సంస్థలకు భారత ప్రభుత్వం ప్రతి ఏటా అవార్డును అందిస్తుందని పేర్కొన్నారు. 2024 సంవత్సరానికి గాను అవార్డుకు అర్హులని భావించిన వ్యక్తులు లేదా సంస్థలు ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వం 30 శాతం పిర్సీ ని ప్రకటించడం సారథి కళారులకు గొప్ప వరం

నవ తెలంగాణ సిరిసిల్ల రూరల్

తెలంగాణ సాంస్కృతిక సారథి రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, సాస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ మాన కొండూరు శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ చిత్రపటాలకు మంగళ వారం పాలాభిషేకం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను గుర్తించి సాంస్కృతిక సారధిని ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇవ్వడం కాకుండా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 30 శాతం పిఆర్సి ప్రకటించడం మా కళాకారుల కుటుంబాల్లో అందరి జీవితాల్లో పండగ వాతావరణం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పొత్తూరి రాజు గడ్డం శ్రీనివాస్ శ్రీరాముల రామచంద్రమ్ గడ్డం దేవయ్య ఎడమల శ్రీధర్ రెడ్డి పొద్దు పొదుపు శంకర్ గుగ్గిళ్ల పర్శ రాములు పుడూరి సంజీవ్ వంతడ్పుల గణేష్ అంతడ్పుల ఝాన్సీ అంతడ్పుల లావణ్య అనుముల శిరీష కిన్నెర లావణ్య తదితరులు పాల్గొన్నారు.



పాలభిషేకం చేస్తున్న కళాకారులు

ఘనంగా ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

మండలంలోని రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ రమేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ గుళ్ళపెల్లి నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట బాలాగౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సీత్యానాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి కిషన్, మీసం రాజం, ఎలగందుల నర్సింలు, అజ్జు, ఎలగందుల బాబు, సుంకి భాస్కర్, శివారెడ్డి, నమిలికొండ శ్రీనివాస్, రామస్వామి, మేగి నర్సయ్య, ఉపాధ్యక్షులు గోషిక దేవదాస్, ఉదయ్, గంట వెంకటేష్‌గౌడ్, ఆశీర్వాదం, సురేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అందె సురేష్, నాగరాజులు పాల్గొని కొండ రమేష్‌గౌడ్‌కు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.

వీరంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ-గంభీరావుపేట:

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట లోనీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా బిచ్చుల మణిదీప్ రెడ్డి, వైస్ చైర్మన్ గా అనుప వెంకటేష్,ప్రధాన కార్యదర్శి బొందుగుల జగదీశ్వర్, క్యాషియర్ గా చేకూటి మహేష్,రైటర్ గా శాదల రామా చంద్రం,సభ్యులుగా కొమ్ము చంద్రం, వడ్ల ఆంజనేయులు, ఆంజనేయులు,ఇస్తారి వెంకట్ స్వామి,జక్కు బాలయ్య,గుమ్మడి శ్రీనివాస్,పల్లటి సురేష్,జీనుక నర్సింలు,బండ ఎల్లయ్య ల ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు కమలాకర్ శర్మ అజయ్ శర్మసర్పంచ్ మహేశ్వరీ, ఎంపిటీసి రాజేందర్, నాయకులు చెట్టి రవి, కంటం వెంకటేస్వామి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

మండలంలోని రాచర్ల గుండారం ప్రభుత్వ పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా పూర్వ గవర్నర్ అనంతుల శివప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల్లో నిరుపేద విద్యార్థులకు చదువులకు అవసరమైన వస్తువులు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య శంకర్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గనాధి శ్రీనివాస్, లయన్స క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నంగునురి శ్రీకాంత్, డా. ఒచ్చు భానుచందర్, డా. దోర్నాల శ్యామ్, సురేందర్‌రెడ్డి, పాటి దేవయ్య, మల్లేశం, నాగరాజు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు మాజీ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామాన బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, బిసి సెల్ అధ్యక్షులు అనవేని రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు రామ్‌రెడ్డి, నాయకులు చెన్ని బాబు, గంట బుచ్చాగౌడ్, గంగయ్య, లక్ష్మణ్, పరశురాములు, తిరుపతిరెడ్డి, మామిండ్ల కిషన్, తిరుపతిగౌడ్, సంతోష్, సిరిసిల్ల సురేష్, కటిక రవి, లక్ష్మినర్సయ్యలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలి

సెక్టార్ అధికారులకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశం

నవ తెలంగాణ సిరిసిల్ల రూరల్

తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు స్వేచ్ఛాయుత , ప్రశాంత వాతావరణంలోఓటు హక్కు వినియోగించుకునేలా సెక్టార్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హల్ లో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వల్నరెబిలీటి మ్యాపింగ్ రూపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని సెక్టార్ అధికారులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ...భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి సెక్టోరియల్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో పర్యటించి క్షేత్ర పరిస్థితులను అధ్యయనం చేసి వల్నరెబిలీటి మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తరచుగా క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని చెప్పారు. క్షేత్ర సందర్శన సమయంలో పోలింగ్ కేంద్రాలలో ఉండాల్సిన కనీస మౌలిక సదుపాయాలను పరిశీలించాలన్నారు. బూత్ లెవెల్ అధికారి తో సమీక్షించి ఆరోగ్య కరమైన ఎలక్టోరల్ జాబితా సిద్ధం చేయాలన్నారు. సెక్టోరియల్ పోలీస్ అధికారి తో కలిసి వల్నరెబిలీటి పాయింట్ లను గుర్తించాలని చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలన్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.సెక్టార్ అధికారులు , సెక్టార్ పోలీస్ అధికారులతో కలిసి వల్నరెబిలీటి మ్యాపింగ్ ప్రాథమిక ఎక్సర్సైజ్ ను పకడ్బందీ గా చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధు సూదన్, ప్రత్యేక ఉప కలెక్టర్ బి గంగయ్య, డి ఎస్ పి లు ఉదయ్ రెడ్డి , నాగేంద్ర చారి ,తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీలు



సమావేశంలో హాజరైన అధికారులు, సిబ్బంది

18 ఏండ్లు నిండిన వారంతా ఓటరు నమోదు చేసుకోవాలి

నవ తెలంగాణ- చందుర్తి

.18 ఏండ్లు వయస్సు నిండిన ప్రతీ ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస్ బుధవారం ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొంటూ ఓటర్ నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. 2005 -23 వరకు జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు.

ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

నవ తెలంగాణ- వీర్నపల్లి

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు పెడతానపల్లి రాములు అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో వైఫల్యాలను నిరసిస్తూ తహశీల్దార్ ఉమా రాణి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేయాలని, ధరణిలో ఉన్న లోపాలను సరిచేసి పెండింగ్ భూ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్బనవేణి ఆశయ్య, ఉపాధ్యక్షులు నీరటి స్వామి, గొల్ల పల్లి రాజాం, కార్య దర్శిలు దాసరపు నారాయణ, గొల్లపల్లి శంకర్, సలహా దారులూ చొప్పరి నర్సింగం, మండల యూత్ అధ్యక్షులు బరిగెల కష్ణ నాయకులు రాజం తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న నాయకుల

విద్యార్థులకు క్రీడా పోటీలు

నవతెలంగాణ-.చందుర్తి

విద్యార్థులకు సెప్టెంబర్ 1,2 న,ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో బాలికలకు,బాలురకు అండర్ 14,17 కోకో,కబడ్డీ, వాలి బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లుగా మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు పి. ఈ. టి విజయ 9704126305 సంప్రదించాలని కోరారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- గ్రామీణ క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి
- ధ్యాన్ చంద్ ను స్ఫూర్తిగా క్రీడలలో దేశానికీ పేరు తీసుకురావాలి
- మినీ స్టేడియంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు
- జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్

నవ తెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలనీ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అన్నారు.హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని సందర్భంగా ప్రతీ ఏటా నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కేంద్రం సిరిసిల్ల లోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా జరయ్యారు.మినీ స్టేడియం అవరణ లోని మేజర్ ధ్యాన్ చంద్ నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ ఒలంపిక్ క్రీడల్లో పాల్గొని భారతదేశానికి హాకీలో స్వర్ణ పతకం తేవడంలో విశేషంగా కషి చేశారన్నారు..జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా యువజన క్రీడా అధికారి రాందాస్ లు విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు..కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం ,ఎస్ తిరుపతి, దేవత ప్రభాకర్ , గుడ్ల రవి , సాన బాబు, రాజేంద్ర , వడ్నాల శ్రీనివాస్ , ఎల్ల పోశెట్టి, ఎంఏ. మన్నన్, రామానుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవ తెలంగాణ- ముస్తాబాద్.

మండలంలోని ఆవునూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అరుణ, అఖిల్ భాగ్య వైద్య పరీక్షలు నిర్వహించారు . విద్యార్థుల ఎత్తు, బరువు, రక్త పరీక్షలు నిర్వహించగా కొంతమంది విద్యార్థినీలకు రక్తం తక్కువగా ఉండటం చే వారికి మందులు పంపిణీ చేశారు. చాలామంది విద్యార్థినీలు రక్తహీనతకు గురవుతున్నారని విద్యార్థులంతా పాలు, గుడ్లు, ఆకుకూరలు , క్యారెట్, బీట్ రూట్ లాంటి పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు తెలిపారు.

అనుమానస్పద స్థితిలో యువతి మృతి

నవతెలంగాణ-కోరుట్ల :

అనుమానస్పద స్థితిలో యవతి మృతి చెందింది. ఈఘటన కోరుట్ల పట్టణంలో మంగళవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ కాలనీకి చెందిన శ్రీనివాస్ మాధవిల దంపతుల కుమార్తె బంక దీప్తి (24) హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. యువతి తల్లిదండ్రులు ఇటీవల శుభకార్యం నిమిత్తం బంధువుల ఇంటికి వెళ్లారు. దీప్తి తన సోదరితో కలిసి ఇంటి వద్దనే ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం ఇంటి లోపల నుండి ఎలాంటి అలజడి లేక లేకుండా బయట నుండి గొల్లం పెట్టి ఉంది. అనుమానం వచ్చిన స్థానికులు లోపలికి వెళ్లి చూడగా దీప్తి ఉలుకు పలుకు లేకుండా పడి ఉంది. వెంటనే స్థానికులు 108కి సమాచారం అందించగా వారు వచ్చి చూసి అప్పటికే యువతి మృతి చెందినట్టు నిర్ధారించారు.మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై కిరణ్ కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అయితే దీప్తి చెల్లెలు కూడా ఇంట్లో లేకపోవడం ఇంటి బయటకు గొళ్లెం పెట్టి ఉండడంతో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రాయికల్‌లో వివాహిత హత్య

- బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ వెంకటస్వామి

నవతెలంగాణ-రాయికల్

ఒంటరిగా ఉంటున్న వివాహితను గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. ఈ ఘటన రాయికల్ పట్టణం నాగారంవాడలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయికల్ పట్టణంలోని నాగారంకు చెందిన కోల జల(48) భర్త సత్తయ్య, కుమారుడు శేఖర్ ఉపాధి నిమిత్తం దుబాయ్‌కి వెళ్లారు. ఇంటి వద్ద బీడీలు చుడుతూ మహిళ జీవనం సాగిస్తుంది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి ఆమెను హత్య చేసి, బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ప్రతిరోజు సాయంత్రం కాలనీవాసులతో కలిసి బీడీలు చేసే జల మంగళవారం సాయంత్రం వరకు బీడీలు చేయడానికి రాకపోవడంతో ఇంటికి వెళ్లి చూసేసరికి అపస్మారక స్థితిలో ఉంది. వెంటనే 108కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది మహిళను ఆసుపత్రి తరలిద్దామని చూడగా ముఖంపై నోట్లో నుండి రక్తం కనిపించడంతో చనిపోయినట్టు నిర్ధారించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి,రూరల్ సీఐ అరిఫ్ అలీ ఖాన్ పరిశీలించి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు తెలుసుకుని కేసు దర్యాప్తు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ బృందాలతో ఘటనాస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలను సేకరించారు. కాగా గల్ఫ్‌లో ఉన్న భర్తతో పాటు కుమారుడికి బంధువులు సమాచారం అందించడంతో వారు స్వగ్రామానికి రావడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.అయితే పట్టపగలే మహిళా దారుణ హత్యకు గురి కావడంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గర్రెపల్లిలో కేంద్ర బృందం పర్యటన

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్: మండలంలోని గర్రెపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ సర్వే బృందం మంగళవారం పర్యటించారు. స్వచ్ఛ భరత్ మిషన్ గ్రామీణ్ కేంద్ర ప్రభుత్వ దేశస్థాయి అవార్డుకు నామినేట్ కావడంతో కేంద్ర సర్వే బృందం పర్యటించింది. గ్రామంలోని పారిశుధ్య పనులు, జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, అంగన్‌వాడీ సెంటర్, కమ్యూనిటీ టాయిలెట్లు, సామూహిక ఇంకుడు గుంతలను పరిశీలించారు. గృహ స్థాయిలో మరుగుదొడ్ల వాడకం, ఇంటిలోనే తడి చెత్త పొడి చెత్త వేరు చేసుకునే పద్ధతిని, వాడిన నీటి నిర్వాహణ తీరును గమనించి ఛాయా చిత్రాలను తీసుకున్నారు. 15 శాంపిల్ గృహాలను మరియు గ్రామ పరిశుభ్రతను పరిశీలించ డానికి కేంద్ర బృంద సభ్యులు టీమ్ లీడర్ కిషోర్ సునీల్‌గౌడ్ సందర్శించారు.


గ్రామానికి వచ్చిన స్వచ్ఛ-సర్వేక్షన్ కేంద్ర బృందం

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీరావు సర్పంచ్‌ల మండల ఫోరమ్ అధ్యక్షురాలు సుజాత రమేష్‌గౌడ్, బీఆర్డీవో పీడీ శ్రీధర్ ఎంపీడీవో శశికళ, ఎంపీటీసీ అనూష, ఉప సర్పంచ్ మధు, ఎంపీవో ఫయాజ్ అలీ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

నవతెలంగాణ- పెద్దపల్లి

ఓటు ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన చలో మైదాన్ క్రీడా అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ 1926 నుంచి సుదీర్ఘ కాలం జాతీయ హాకీ జట్టుకు నాయకత్వం వహించారని, 1928, 1932, 1936 ఒలింపిక్ పోటీలలో తన అద్భుత ఆటతీరుతో దేశానికి మూడు సార్లు స్వర్ణ పతకం సాధించారని కలెక్టర్ తెలిపారు. క్రీడలు మానసికోల్లాసాన్ని కల్గిస్తాయన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులని, అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకొని ఎన్నికల సమయంలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి వార్డులో ఓటరు జాబితా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ, యువకులు జాబితాలో తమ పేరు చెక్ చేసుకోవాలని, అలాగే voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా విద్యార్థులు తమ ఓటు హక్కును నమోదు, చెక్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం టగ్ ఆఫ్ వార్ పోటీలో విజేతలు గా నిలిచిన బృందాలకు కలెక్టర్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఎస్.జి.ఎఫ్. సెక్రెటరీ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఆరోగ్య మహిళా కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

• రెఫరల్ కేసులపై ఫాలో అప్ తప్పనిసరిగా చేయాలి

ఆరోగ్య మహిళా కేంద్రాలలో పరీక్షలు చేసుకొన్న తదుపరి చికిత్స నిమిత్తం రిఫర్ చేసిన కేసులపై ఫాలో అప్ తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని చీకురాయి రోడ్డు వద్ద ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మార్చి 8 నుంచి ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు స్థానిక జిల్లా గ్రంథాలయాన్ని కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కృపా బాయి, పీవోఎన్‌సీ ఇన్‌చార్జి మధూకర్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ స్వప్న, ఏఎన్‌ఎంలు, ఆశాలు, డాటా ఎంట్రీ ఆపరేటర్‌లు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యం కోసమే పోరాటం కొనసాగించాలి

- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని


నివాస స్థల పట్టాలను అందజేస్తున్న పుట్ట మధు

ప్రజా చైతన్యం కోసమే కళాకారులు పోరాటం కొన సాగించాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని డివిజన్ కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ప్రజా యుద్ధనౌక గద్దర్ సంతాప సభలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గద్దర్ ఆనాడు బానిసత్వం, ఆకలి తీర్చడం కోసం తుపాకి పట్టి అడవుల్లోని ఉంటూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పోరాటం చేశారన్నారు. గద్దర్‌తో అనేక కార్యక్రమల్లో తాను పాల్గొన్నానని, ఆయన ఆలోచన విధానాలు ఎంతో గొప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, రైతుబంధు సమితి అధ్యక్షులు ఆకుల కిరణ్, బీఆర్ఎస్ నాయకులు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ముత్యాల లింగయ్య, ఆకుల రాజబాబు, ఎస్‌కే యాకూబ్ పాల్గొన్నారు.

సింగరేణి ఆర్జీ-3 పరిధి ఓసీపీ-2 ప్రాజెక్టు విస్తరణలో భాగంగా భూసేకరణలో నిర్వాసితులైన అక్కెపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తుర్కపల్లి భూనిర్వాసితులకు ఇంటి నివాస స్థల పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేండ్ల కాలంలోనే అన్ని విషయాలపై అవగాహన పెంచుకుని చట్టాలు తెలుసుకుని మన ప్రాంతంలో ఎక్కువగా భూసేకరణ జరుగుతున్న నేపథ్యంలో నిర్వాసతులకు న్యాయం చేసే విధంగా ఆలోచన చేశామన్నారు. మంథని ఆర్డీవో హనుమానాయ, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


కండువా కప్పుతున్న విజయరమణారావు

నవతెలంగాణ-ఓదెల మండలంలోని ఇందుర్తి, బాయమ్మపల్లి గ్రామంలోని 22 మంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు బాయమ్మపల్లి మాజీ సర్పంచ్ పడాల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే చింతకుంట్ల విజయ రమణారావు పార్టీలో చేరిన 22 మంది యువకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల సుమన్ రెడ్డి, పడాల నరేష్, కంకణాల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒకటే..


నినాదాలు చేస్తున్న బీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒకటే అని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. మంగళవారం పట్టణంలోని 28వ వార్డు సుభాష్‌నగర్‌లో మన ఊరు-మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష హాజరై గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేష్‌పటేల్, జిల్లా జోనల్ కన్వీనర్ కుమ్మరి సవిత, అసెంబ్లీ కోశాధికారి ఎండీ రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్వల శోభ, అముదల అరుణ, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిళ్ళ శారద, పెద్దపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరికుంట రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సుల్తానాబాద్ ఎస్ఐ వినీత అన్నారు. మహిళల భద్రత- పోలీస్ బాధ్యత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు పోలీసులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్, పిజిటి బిక్షం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- టీడీపీ నాయకుల డిమాండ్


వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

నవతెలంగాణ - పెద్దపల్లిటౌన్
కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రామగుండం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌కు మంగళవారం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కోటగిరి పాపయ్య, ప్రధాన కార్యదర్శి సంఘపు రాజు, నాయకులు నగునూరు రాజయ్య సల్ల రవీందర్, గుండెబోయిన ఓదెలు, చిటికెల రాజలింగు, కొండి శ్రీనివాస్, నరెడ్డి స్వరాజ్యం, లక్ష్మి కూసి నర్మద, సొల్లు రంజిత్ పాల్గొన్నారు.

సింగరేణి గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-రామగిరి: ఆర్జీ-3 ఏపీఏ ఏరియాలో గడిచిన ఆరు నెలల్లో కనీసం 50 పని దినాలు కూడా హాజరుకాని కార్మికులకు సీఎస్ సీవోఏ క్లబ్‌లో మంగళవారం కౌన్సెలింగ్ ను నిర్వహించారు. ఆర్జీ-3 ఏపీఏ ఏరియాలో గైర్హాజరవుతున్న 106 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సెలింగ్ కు ఆహ్వానించారు. 46 మంది కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్మికులు గైర్హాజరుతో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఏపీఏ జీఎం కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ-టు జీఎం జి. రఘుపతి, టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, అధికారుల సంఘం ప్రతినిధి టీ నాగేశ్వరరావు, హెచ్ఎంఎస్ ప్రతినిధి మధునయ్య, సీఐటీయూసీ ప్రతినిధి దొమ్మటి కొమురయ్య, బీఎంఎస్ ప్రతినిధి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరచారి, డివైపిఎం ఎం. రవీందర్ంరెడ్డి పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ యూత్ కమిటీ ఎన్నిక


ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

నవతెలంగాణ-రామగిరి: నాయీబ్రాహ్మణ యువ జన విభాగ సమావేశాన్ని సెంటినరీ కాలనీలో మంగళవారం కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా శెంకేశి రవీందర్, అధ్యక్షుడిగా సూత్రం శ్రీధర్ ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి సాయికిరణ్, సంయుక్త కార్యదర్శిగా కురిమిండ్ల సంపత్, కార్యదర్శిగా మంథని వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా కొయ్యల శ్రీకాంత్, నాగవెల్లి రాజు, కోశాధికారిగా పందిళ్ళ శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంథని: సిఐటియూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల న్యాయ పరమైన డిమాండ్లతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ పరిష్కరించాలని అనేక సంవత్సరాలుగా సిఐటియూ ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిఐటియూ పాటు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుంచి జరిగే నిరవధిక సమ్మెలో అంగన్‌వాడీ ఉద్యోగులందరూ పాల్గొనే జయప్రదం చేయాలని కోరారు.

ఆధునిక పద్ధతులతో వ్యవసాయంలో అధిక లాభం

నవతెలంగాణ-మంథని: ఆధునిక పద్ధతులతో వ్యవసాయ రంగానికి అధిక లాభం చేకూరుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి అన్నారు. మంగళవారం మంథని మండలం కన్నాల గ్రామంలో డ్రోన్ ద్వారా యూరియా పిచికారి చేసే వరి పొలాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట వ్యవసాయ అధికారి శ్రీకాంత్,ఏఈవో స్రవంతి,కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, డ్రోన్ యజమాని పాల్గొన్నారు.

ఆర్‌పీఎఫ్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్సీఆర్ ఐజీ


మాట్లాడుతున్న ఎస్సీఆర్ ఐజీ

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండంలోని ఆర్‌పీఎఫ్ స్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) అరోమ సింగ్ ఠాగూర్ సికింద్రాబాద్ డివిజన్ ఆర్‌పిఎఫ్ కమిషన్ దేబస్మిత బెనర్జీతో కలిసి మంగళవారం సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైల్వే ఆస్తుల రక్షణే ఆర్‌పీఎఫ్ ప్రధాన లక్ష్యమని, రైల్వే ఆస్తులకు నష్టం కలిగించే వారితోపాటు దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. రైల్వే ఆస్తుల రక్షణతోపాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్‌పీఎఫ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను పరి శీలించి, కేసుల వివరాలను రామగుండం ఆర్‌పిఎఫ్ సీఐ సురేష్ గౌడ్ నుంచి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ ఎస్ఐ సాయికుమారి, ఎఎస్ఐ మల్లీశ్వరయ్య, శేఖర్ రెడ్డి, సిబ్బంది రామావతార్ మీనా, రోహిత్, లలిత, సుమన్, జితేందర్, దినేష్ ఉన్నారు.

పిల్లల పెరుగుదలపై శ్రద్ధ చూపాలి

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:
తల్లిదండ్రులు పిల్లల పెరుగుదలపై శ్రద్ధ చూపాలని ఐసీడీఎస్ సీపీ కవిత అన్నారు. పట్టణంలోని సాగర్ రోడ్ అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం గ్రోత్ డే కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లల పెరుగుదల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని, అంగన్‌వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పిల్లలకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపిఙ్, కవిత, సెక్టార్ సూపర్ వైజర్, రాజేశ్వరి, అంగన్వాడీ టీచ రజిత, రేఖ, శ్రీదేవి ఆయా లత పాల్గున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంథని: మంథని డివిజన్ పరిధిలోని ముత్తారం మంథని మండలంలోని అడివి షాంపూ గ్రామ సర్పంచ్ తునిగాని సమ్మయ్య కూమరుడు రాకేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి స్పందించి వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం


సుల్తానాబాద్: క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు

సుల్తానాబాద్-నవతెలంగాణ: పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలోకరస్పాండెంట్ మాటిడి సంజీవ్ కుమార్, పలువురు క్రీడాకారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని: మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎండీ తాహెర్ హుస్సేన్, కో ఆర్డినేటర్ కృష్ణ, అకడమిక్ కో ఆర్డినేటర్ పర్షయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లక్ష్మీ నారాయణ, గ్రంథ పాలకులు భారత్, అధ్యాపకులు అమర్నాథ్, మానస పాల్గొన్నారు.

రామగిరి: జాతీయక్రీడా దినోత్సవాన్ని పుర స్కరించుకొని పెద్దపల్లి హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంటీనరీకాలనీ రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఒక్కరోజు జూనియర్స్ హాకీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలను జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరై కేకే కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అల్లం పద్మ తిరుపతి, పల్లె ప్రతిమ పివి రావు,పాశం ఓదెలు, శ్రీదేవి భాస్కర్,కుమార్ యాదవ్,పూదరి సత్యనారాయణ, జిల్లా హాకీ అసోసియేషన్ బాధ్యులు ముకేష్ కుమార్, సలీం పాల్గొన్నారు.

సుల్తానాబాద్: వివేకానంద పాఠశాలలో తెలుగు బోధించే అధ్యాపకులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది పాఠశాల వ్యవస్థాపకులు బాలకిషన్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి , పాఠశాల అడ్వైజర్ సాయికిరణ్ కాలేజీ ఇన్‌చార్జి రజిత, న్యాయవాది సంతోష్ పాల్గొన్నారు..

29 జూలపల్లి 1 కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్త పనిచేయాలి

నవతెలంగాణ జూలపల్లి: మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కూసుకుంట్ల రవీందర్‌రెడ్డి, మీసా అర్జున్‌రావు, కన్నం అంజయ్య, కంకణాల జ్యోతిబసు, గుడిపాటి సంతోష్‌రెడ్డి, వెంకటరెడ్డి, మెండే రాజయ్య, కూసుకుంట్ల వెంకట్రెడ్డి, గడ్డం మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆదివరాహస్వామి ఆలయంలో జడ్పీ చైర్మన్ పూజలు

నవతెలంగాణ-మంథని: కమాన్‌పూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన ఆదివరాహస్వామి ఆలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పుట్ట మధూకర్ తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మంథని: ఉచిత సంచార వైద్య సేవలను వృద్ధులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రాజగోపాల్, తూము. రవీందర్‌లు కోరారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పెద్దపల్లి జిల్లాశాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ శంకర్‌గౌడ్ ప్రారంభించారు. డాక్టర్ మేఘన, డాక్టర్ సంగీత, డాక్టర్ రాజమల్లు డాక్టర్ అశోక్‌లు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్, వైస్ చైర్మన్‌లు తూము రవీందర్, కంకటి శ్రీనివాస్, జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ దుర్గారావు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదుపై అవగాహనా సదస్సు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ యాకన్న

నవతెలంగాణ ఓదెల: మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఓటు హక్కు నమోదుపై తహసీల్దార్ యాకన్న అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, మండల విద్యాధికారి రాజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం


సమావేశంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి సందీప్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతే రాజు అనే నినాదంతో కాంగ్రెస్ ముందుకు వెళ్తుందని అన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో రైతుల కళ్లలో కన్నీరే మిగిలిందన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సమావేశంలో రాష్ట్ర ఇన్‌చార్జి కట్కూరి సంతోష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల తిరుపతి, మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ కరిడే కిరణ్ కుమార్, నాయకులు పల్లె శ్రీనివాస్, గుమ్ముల ఉమేష్, కంచర్ల అనిల్, హబీబ్ ఖాన్, సుంకరి నరేష్, బొంకూరి శ్రీకాంత్, నర్సింగ్, వంశీ, రాజేందర్ పాల్గొన్నారు.

'మహిళల భద్రత-పోలీసుల బాధ్యత' పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రామగిరి

మహిళల భద్రత పోలీసుల బాధ్యత అని ఏసీపీ తులా శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల భద్రత-పోలీసుల బాధ్యత అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్, హాక్ఐ యాప్, అభయ యాప్ ల యొక్క ఉపయోగం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ సతీష్, రామగిరి ఎస్సైలు కటికే రవి ప్రసాద్, పి దివ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ ఓదెల: ఓదెల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పొత్కపల్లి ఎస్సై శ్రీధర్ మంగళవారం సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఆర్థికపరమైన సైబర్ నేరం జరిగిన సమయంలో 1930 హెల్ప్ లైన్‌కి ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని: మంథని ఎస్సై-2 రాణివర్మ ఆధ్వర్యంలో మంథని పోలీస్ సిబ్బంది మహిళల భద్రత- పోలీసుల బాధ్యత అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంథని పట్టణంలోని గిరిజన బాలికల కళాశాలలో విద్యార్థినులు ట్రాఫిక్ రూల్స్, ఉమెన్ సేఫ్టీ, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ అధికారులకు విద్యార్థినులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.


రామగిరి: పోలీస్ అధికారులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు

సకల వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

సకల వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం మార్కండేయకాలనీ రాజ్యలక్ష్మి గార్డెన్స్ లో పాలకుర్తి మండలం తక్కళ్ళపల్లి బసంత్‌నగర్‌కు చెందిన 100 మంది ముస్లిం మహిళలు, మరో 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాకు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ దేశంలోనే షాదిముబారక్ పథకం ముస్లిం ఆడబిడ్డల పెళ్లిళ్లకు 1 లక్ష రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం సిఎం కేసీఆర్ అన్నారు. ముస్లిం మైనారిటీ పిల్లలు చదువుకోవడానికి మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసింది కేసీఆర్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పెద కుటుంబాలకు రంజాన్ తొఫాలు అందింస్తుంది మనసున్న సిఎం కేసీఆర్ అన్నారు. ముస్లిం విద్యార్థులకు ఓవర్సీస్ సాల్కర్ షిప్‌లు అందిస్తు వారు విదేశాల్లో ఉన్నతంగా విద్య అభ్యసించేందుకు అండగా నిలుస్తుంది సీఎం కేసీఆర్ అన్నారు. మరోమారు బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు వస్తే రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నవీన్, తంగెడ అనిల్ రావు, సర్వర్, ముస్తాఫా, మహేందర్, ఫయాజ్, ఆతిక్, రమేష్, కార్పొరేటర్ దాతు శ్రీనివాస్, కలువల సంజీవ్, కోల సతీష్ గౌడ్ తదితరులున్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్

రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి


వినతి అందజేస్తున్న సీఐటీయూ జిల్లా కోశాధికారి రామాచారి

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం రైల్వే వర్క్ షాప్ ఏరియాలో 20 సంవత్సరాలుగా పని చేస్తున్న మహిళా కార్మికులు 15 మందికి ఉద్యోగ భద్రత కల్పించాలని రైల్వే సీఅండ్ఎం ఎస్ఎస్ఈ, ఎంఈకి మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. మహిళా కార్మికులు హౌస్ కీపింగ్, గార్డెన్ పనులు, వ్యాగన్ల నుంచి పడిపోయిన, బొగ్గు తొలగించడం, ఫిట్టర్, వెల్డర్లకు పనిముట్లు అందించడం ఇలాంటి పనులు, వెల్డింగ్ చేసే పనులు మినహాయించి అన్ని రకాల పనులు చేసే వారని, ఇటీవల కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్, ప్రస్తుతం ఉన్న కార్మికుల నుంచి 7గురిని తగ్గించి, ఒకరోజు 8మందిని, మరోరోజు 7 గురికి పనులు కల్పిస్తున్నారని అన్నారు. మ్యాన్ పవర్ సప్లయ్ నుంచి జాబ్ రేట్ పద్ధతికి మారడం వల్ల మ్యాన్ పవర్ తగ్గించడం సరికాదని, చేసే పనులు తగ్గలేదని, యథావిధిగా 15 మంది మహిళా కార్మికులకు, 26 రోజులు పని కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. నెలలో 13 రోజులు పని కల్పిస్తే 5 నుంచి 6వేల రూపాయలు కూడా రావడం లేదని, ఉద్యోగ భద్రత కల్పించి, 26 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, కార్మికులు స్వరూప, సరళ, మహేంద్ర, ఎల్లక్క, లక్ష్మి, విజయ ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

- డీసీపీ వైభవ్ గైక్వాడ్


రాఖీలు కడుతున్న విద్యార్థినులు

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం: విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు ఆధ్వర్యంలో గోదావరిఖని బందావన్ గార్డెన్‌లో స్థానిక కళాశాలల విద్యార్థులకు షీటీమ్స్, సైబర్ క్రైమ్, డయల్ 100, ట్రాఫిక్ రూల్స్, ఉమెన్ సేఫ్టీ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి పైకి రావాలన్నారు. విద్యార్థులు ఏదైనా ప్రమాద, అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేసి పోలీస్ సహాయం పొందాలని సూచించారు. కళాశాలకు వచ్చిపోయే సమయంలో ఆకతాయిలు వేధిస్తే వెంటనే 100కు గానీ, రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 63039 23700 నంబర్ కాల్ చేయాలన్నారు. ఆన్లైన్ వేధింపులు, బ్లాక్ మెయిల్ చేయడంవంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి, అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువులు కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం బాలికలు డీసీపీ, ఏసీపీ, సీఐలకు, ఎస్ఐలకు, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, ప్రసాద్ రావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రహీం పాషా, పెద్దపల్లి షీ టీం ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు స్వామి, సమ్మయ్య పాల్గొన్నారు.

గనులలో రక్షణ మెరుగుపర్చడానికే సమీక్ష


సమీక్షలో సమావేశంలో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-గోదావరిఖని:

గోదావరిఖనిలోని సింగరేణి ఆర్జీ-1 ఇల్లందు క్లబ్ నందు గనులలో భద్రతను మెరుగుపరచడం కోసమే అర్జీ రీజియాన్ జనరల్ మేనేజర్స్, ఏరియా రక్షణ అధికారులు గనుల, ప్రాజెక్టు అఫిసర్లు, ఏరియా ఇంజనీర్స్, మేనేజర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వికె శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇటీవల గని ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల జ్ఞాపకార్థం రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు తమ అభిప్రాయాలు ఈ విధంగా తెలియజేస్తూ గనులలో రక్షణ చర్యలు పటిష్టంగా అమలుపర్చడానికి ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల పైబొగ్గు ఉత్పత్తి అయిన దగ్గరి నుంచి బొగ్గు రవాణా అయ్యే అంత వరకు ప్రతి చోటా తగిన రక్షణ సూత్రాలను పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గనులలో తీసుకుంటున్న రక్షణ చర్యలు, ప్రమాదాలు అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి అందరికీ వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్‌వికె శ్రీనివాస్, డి.సత్యనారాయణ, వివిధ విభాగాల కార్పొరేట్ జీఎంలు సుభానీ, ఎస్.సాంబయ్య, రామగుండం రీజియన్ జీఎంలు చంద్రశేఖర్, ఎల్‌వి.సూర్యనారాయణ వెంకటేశ్వర్ రావు, భూపాలపల్లి జియం బళ్లారి శ్రీనివాస్ తదితరులున్నారు.



ఈ రాఖీ మరింత ప్రత్యేకంగా

రాఖీపండుగ వచ్చిందంటే ఇల్లంతా సందడి, సందడిగా ఉంటుంది. అన్నదమ్ములు, అక్కా చెల్లెళ్లు కలిసి చాలా సంతోషకరమైన భావంతో ఈ పండుగను జరుపుకుంటారు. చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా అన్ని యసుల వారు రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకుంటారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మార్కెట్లో రకరకాల రాఖీలు మనకు దర్శనమిస్తాయి. గతంలో కంటే భిన్నంగా ఈ సారి సృజనాత్మకతతో కూడిన రాఖీలు మార్కెట్లోకి వచ్చాయి. అయితే మీరే స్వయంగా తయారు చేసి కడితే ఈ రాఖీ పండుగ మీకు మరింత ప్రత్యేకంగా ఉంటుంది. ఇంకెందుకు ఆలస్యం రాఖీను ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం....

సిల్క్ థ్రెడ్ రాఖీ

కావాల్సిన మెటీరియల్ : సిల్క్ థ్రెడ్స్, కత్తెర, బీడ్స్, హార్డ్ బ్రిజిల్స్ ఉన్నటువంటి టూత్ బ్రష్, కాటన్ దారపు రీలు, గ్లూ స్టిక్.

తయారు చేసే విధానం : ముందుగా సిల్క్ థ్రెడ్స్‌ను తీసుకోవాలి. అయితే మీకు నచ్చిన రంగులను ఉపయోగించి ఈ రాఖీలను తయారు చేసుకోవచ్చు. మరింత కలర్ ఫుల్‌గా కనిపించాలంటే మల్టీ కలర్‌ను కూడా ఉపయోగించండి. ఈ రాఖీ కోసం సిల్క్ త్రెడ్‌ను 20 నుండి 30 ఇంచెస్ ఉండే వరకు తీసుకోండి. ఇలా తీసుకున్నప్పుడు మీకు నచ్చిన కలర్‌తో పాటుగా బంగారు రంగులో ఉండేటువంటి దారం కూడా దీనికి చేర్చడం వల్ల మరింత అందంగా ఉంటుంది. ఇలా దారపు పోగుల తీసుకున్న తర్వాత వాటిని మధ్యకు ఫోల్డ్ చేయాలి. తర్వాత కాటన్ దారాన్ని తీసుకుని సిల్క్ థ్రెడ్స్‌కి వన్ ఫోర్త్ పోర్షన్ ఉండే విధంగా ముడి వేయాలి. ఈ పోర్షన్‌ను రాఖీ చేయడానికి ఉపయోగిస్తాం. మిగిలింది ముడి వేయడానికి ఉపయోగిస్తాం. అంటే స్ప్రింగ్‌గా ఉపయోగిస్తాము అని అర్థం. కాబట్టి మీ అన్నదమ్ములు చేతి మడమ సైజు ప్రకారం ఆ దారాలను ఉంచి మిగిలినవి కట్ చేయవచ్చు. అయితే ఆ చివరి దారపు అంచులు ముడి పడిపోకుండా ఉండాలి అంటే టూత్ బ్రష్ సహాయంతో రబ్ చేస్తే సరైన విధంగా ఉంటాయి. దాన్ని ముడి వేస్తే గట్టిగా ఉంటుంది. పైగా చిక్కులు పడకుండా ఉంటుంది. ఇలా టూత్ బ్రష్‌తో చేయడం వల్ల సిల్క్ దారాలు సాఫ్ట్, ఫ్లఫ్ఫీగా ఏర్పడతాయి. అయితే పొడవాటి దారాన్ని రెండు భాగాలుగా చేసి చివరగా ముడి వేయండి. ఈ విధంగా స్ట్రింగ్ చేసిన తర్వాత మీకు నచ్చిన విధంగా రాఖీను తయారు చేసుకోండి. సీక్వెన్స్‌లో బీడ్స్‌ను గ్లూ స్టిక్ సహాయంతో అతికించండి. అంతే మీకు విధంగా రాఖీ పై భాగాన్ని తయారు చేసుకుంటే మీకు కావలసినటువంటి రాఖీ సిద్ధమైనట్లే. మీ క్రియేటివిటీని ఉపయోగించి మరింత అందంగా దానిని రూపొందించవచ్చు. అంతే కాకుండా ప్రేమతో చేసిన అనుభూతిని కూడా పొందవచ్చు.

ఊలుతో

ముందుగా ఊలు దారాలు తీసుకుని మీ చేతి వేళ్లకు చుట్టాలి. ఇలా ఇరవై రౌండ్లు వచ్చే వరకు చుట్టి చివరగా ఒక ముడి వేయాలి. ఈ ముడి మధ్యకి వచ్చేటట్టు చూసుకోండి. ఆ తర్వాత రెండు వైపులా చివర్లను కట్ చేసి మధ్యకు తీస్తే పువ్వు ఆకారంలో వచ్చే విధంగా పెట్టండి. ఇలా చేశాక మధ్యలో బీడ్‌ను అతికించండి. అంటే పువ్వు ఆకారంలో మధ్యన బీడ్ ఉండేటట్లు చూసుకోండి. ఇప్పుడు స్ట్రింగ్‌ను సపరేట్‌గా తయారు చేసుకోవాలి. తిరిగి రెండు రకాల ఊలు దారాలు తీసుకుని సరైన లెంత్ చూసుకుని మీ అన్నదమ్ముల చేయి సైజు ప్రకారం వాటిని కట్ చేసుకుని ఫ్యాబ్రిక్ గ్లూ సహాయంతో అతికించండి. స్ట్రింగ్‌ను మరింత అందంగా చేసుకోవాలి. అంటే మరికొన్ని బీడ్స్ నైనా ఉపయోగించి స్ట్రింగ్‌లోకి దూర్చి ముడి వేసుకుంటూ ఉండాలి. ఇలా అయితే బీడ్స్ జారిపోకుండా ఉంటాయి. అలాగే రాఖీ కూడా మరింత అందంగా ఉంటుంది. అంతే ఎంతో సులువుగా ఈ ఊలు రాఖీని తయారు చేసుకోవచ్చు.

యానిమల్ రాఖీ

కావాల్సిన మెటీరియల్ : యానిమల్ స్టిక్కర్స్, రంగు క్లాత్‌లు, కత్తెర, గ్లూ స్టిక్, సాటిన్ రిబ్బన్.

తయారు చేసే విధానం : ముందుగా మీకు నచ్చినటు వంటి క్లాత్‌ను తీసుకుని దాన్ని మీకు కావల్సిన సైజులో సర్కిల్ ఆకారంలో కట్ చేసుకోవాలి. ఇప్పుడు ఇంకొక క్లాత్‌ను తీసుకుని దాన్ని కూడా అదే ఆకారంలో కట్ చేసుకోవాలి. తరువాత ఈ రెండిటికి మధ్య ఒక సాటిన్ రిబ్బన్ పెట్టి గ్లూ స్టిక్ సహాయంతో అతికించాలి. తర్వాత సర్కిల్ ఆకారం పైన యానిమల్ స్టిక్కర్‌ను అంటించుకుంటే రాఖీ సిద్ధమవుతుంది. ఎంతో సులువుగా పిల్లలను ఆకర్షించే విధంగా ఈ రాఖీ ఉంటుంది. కాబట్టి ఒకసారి ప్రయత్నించండి. మీరు మళ్లీ మళ్లీ ఇదే పద్ధతిను పాటిస్తారు.

ఫోమ్ రాఖీ

కావాల్సిన మెటీరియల్ : ఫోమ్ బోర్డ్స్ లేక షీట్స్, కార్టూన్ స్టిక్కర్, సాటిన్ దారం, కత్తెర, గ్లూ స్టిక్.

తయారు చేసే విధానం : మీరు ఎంపిక చేసుకున్న రెండు రంగుల ఫోమ్ బోర్డ్స్ లేక షీట్స్‌ను తీసుకుని మీకు నచ్చినటువంటి షేప్‌లో కట్ చేసుకోవాలి. ఇలా కట్ చేసుకున్న రెండు ఆకారాలను ఒక దానిపై ఒకటి పెట్టి అతికించాలి. ఇలా చేశాక కార్టూన్ స్టికర్‌ను రాఖీ పై భాగంలో అతికించాలి. చివరగా సాటిన్ రిబ్బన్‌ను తీసుకొని రాఖీ అడుగు భాగంలో అతికించి, అధనంగా ఉన్న సాటిన్ రిబ్బన్‌ను కట్ చేసుకుంటే సరిపోతుంది.

క్విల్ రాఖీ

కావాల్సిన మెటీరియల్ : పేపర్ క్విల్స్, డెకరేటివ్ స్టిక్కర్స్, సాటిన్ రిబ్బన్, కత్తెర, గ్లూ స్టిక్.

తయారు చేసే విధానం : ముందుగా సిద్ధం చేసుకున్న పేపర్ క్విల్స్‌ను తీసుకోవాలి. వాటిని ఎన్నో రకాలుగా, ఆకారాలుగా తీసుకోవచ్చు. క్విల్లింగ్ కిట్‌ను ఉపయోగించి మీకు నచ్చిన విధంగా తయారు చేసుకోవచ్చు. ఇలా చేసిన తర్వాత వాటికి డెకరేటివ్ స్టిక్కర్స్‌ను అతికించి ప్రతి పేపర్ క్విల్‌కు మధ్యన కుందన్ స్టిక్కర్స్ ఉండే విధంగా చూసుకోండి. ఇలా చేసిన తర్వాత సన్నటి సాటిన్ రిబ్బన్‌ను అడుగు భాగంలో అతికిస్తే సరిపోతుంది. అంతే మీ రాఖీ సిద్ధమయినట్లే. మరింత అందంగా ఉండాలంటే డెకరేటివ్ స్టిక్కర్స్‌తో పాటు వివిధ రకాల స్టోన్స్, కుందన్స్ లేక ఇతర మెటీరియల్స్‌ను ఉపయోగించి కూడా తయారు చేసుకోవచ్చు.

థ్రెడ్ రాఖీ

కావాల్సిన మెటీరియల్ : దళసరి కాటన్ దారాలు 3, గోల్డ్ కలర్ సిల్క్ దారం, కత్తెర.


తయారు చేసే విధానం : మీరు తీసుకున్న 3 దారాలను ఉపయోగించి జడ అల్లినట్టుగా అల్లుకోవాలి. తర్వాత దారం రెండు వైపులా ముడి వేయాలి అంతే త్రెడ్ రాఖీ సిద్ధమైనట్లే. ఇలా చేస్తున్నప్పుడు మధ్యలో ఒక దారాన్ని గోల్డ్ కలర్‌లో తీసుకుంటే చూడటానికి మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.

బటన్ రాఖీ

కావాల్సిన మెటీరియల్ : కలర్ ఫుల్ బటన్స్, దళసరి క్లాత్ పీసెస్, సాటిన్ రిబ్బన్, కత్తెర, సూది, దారం.

తయారు చేసే విధానం : ముందుగా దళసరి క్లాత్ పీసెస్‌ను తీసుకుని మీకు నచ్చినటువంటి ఆకారంలో కట్ చేసుకొని ఉంచుకోవాలి. అంటే పువ్వులు, నక్షత్రాలు, ఆకులు, సీతాకోకచిలుక వంటి ఆకారాలులో కట్ చేసుకోవచ్చు. ఇలా రెండు పీసెస్ సిద్ధమైన తర్వాత వాటిని రెండు జోడించి సూది దారం సహాయంతో కుట్టాలి. ఇలా కుట్టిన తర్వాత దానిపై బటన్స్ పెట్టి మళ్లీ కుట్టాలి. చివరగా అడుగు భాగంలో సాటిన్ రిబ్బన్ పెడితే సరి పోతుంది.



ఫోమ్ రాఖీ


యానిమల్ రాఖీ


క్విల్ రాఖీ


సిల్క్ థ్రెడ్ రాఖీ


బటన్ రాఖీ


థ్రెడ్ రాఖీ


ఉన్ని రాఖీ



సోదర ప్రేమకు ప్రతిరూపం

మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ.. సోదర ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే 'రక్షా బంధన్' సంప్రాదాయబద్ధమైన మన విలువలను మరింత ఉట్టిపడేలా చేస్తుంది. అమ్మాయిల పట్ల ఉన్మాదత్వం, విచక్షనా వంటి వెకిలి చేష్టలు పేట్రేగి, మనవతా విలువులు మంటగలుస్తున్న ప్రస్తుత యుగంలో 'రాఖీ పౌర్ణమి' తన విశిష్టతను చాటిచెబుతూ సోదర ప్రేమ పటిష్టతకు దోహదపడుతుంది. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని ప్రతి ఏడాది ఘనంగా జరుపుకొంటాము. కేవలం అన్నాచెల్లెళ్లు.. అక్కాతమ్ముళ్లకే రక్షాబంధన్ పరిమితం కాదు స్నేహానికి ఈ బంధం ప్రతీకగా నిలుస్తుంది. విలువలతో కూడిన ప్రేమను ఆస్వాదించే వారు ఎవరైనా సరే రాఖీ వేడుకల్లో మునిగితేలాల్సిందే.

ప్రతి ఏటా శ్రావణమాసంలో వచ్చే రాఖీ పర్వదినాన్ని కులమతాలకు అతీతంగా మన రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు జరుపుకుంటారు. శ్రావణ మాసంలో వచ్చే పండుగ కాబట్టి ఈ పండుగను శ్రావణ పౌర్ణమిగా మరి కొందరు రాఖీ పౌర్ణమిగా పిలుస్తారు. కేరళ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల్లో 'ఆవని ఆవిట్టం', బిహార్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో 'కజరి పూర్ణిమ'గా రక్షాబంధన్‌ని నిర్వహిస్తారు. గోవా, కర్నాటక, గుజరాత్, మహారాష్ట్రాల్లో ఈ పండుగతోనే కొత్త రుతువు ప్రారంభమైనట్లు అక్కడ ప్రజలు భావిస్తారు. రాఖీ వెనుక ఎన్నో పురాణ కథలున్నాయి. ఏది ఏమైనా ఆత్మీయ బంధాలను గాలికొదిలేస్తున్న ప్రస్తుత కాలంలో బ్రిటన్, నేపాల్, కెనడా తదితర దేశాల్లో కూడా రాఖీ పౌర్ణమిని జరుపుకుంటున్నారు.

ఇట్ల చేద్దాం

టైల్స్ మధ్యలో ఉన్న గ్రౌట్ లైన్స్ మురికిపట్టి ఉంటే బేకింగ్‌సోడాలో బ్లీచ్ కలిపి పేస్ట్‌లా చేసి ఆ లైన్ల మధ్యలో రాయాలి. పది నిమిషాల తర్వాత తుడిచేయాలి.



ఉండలేక.. వెళ్లలేక...!

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతున్నారు. ఇటీవల బీఆర్ఎస్ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించింది. ఈ టికెట్ల కేటాయింపులో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ అవకాశం దక్కింది. ఉప్పల్ అభ్యర్థిని మాత్రమే మార్చారు. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న భేతి సుభాష్‌రెడ్డిని కాదని బండారి లక్ష్మారెడ్డికి అవకాశం కల్పించారు. దాంతో ఆయన తాజాగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందే.. మైనంపల్లికి టికెట్ కేటాయించినా.. ఆయన కొడుక్కి మెదక్ టికెట్ ఇవ్వనందున మంత్రి హరీశ్‌రావు తీవ్ర వ్యాఖ్యలు చేయడంతోపాటు వారం రోజుల తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు. ఇలా ఎన్నికలకు మూడు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించడంతో అంసతృప్తులు బయటకు వస్తున్నారు. ఒక్కొక్కరుగా వారి ఆవేదనను కార్యకర్తలు, పార్టీ అధిష్టానం ముందు ఉంచుతున్నారు. ఒక పక్క టికెట్ రాని ఆశావాహులు కలిసి పని చేసుకోవాలని అధిష్టానం సూచిస్తుంటే.. మరోపక్క పార్టీలో కొనసాగాలా..? తమ దారి తాము చూసుకోవాలా..? అని సిట్టింగ్ ఎమ్మెల్యేలు మైనంపల్లి, భేతి తర్జనభర్జన పడుతున్నారు. ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఈ ఇద్దరు నేతల్లో అంతర్మథనం మొదలైంది. వారి పొలిటికల్ ఫ్యూచర్‌పై డైలమాలో ఉన్నారు. గులాబీ పార్టీలో ఉండలేక.. మరో పార్టీలోకి వెళ్లలేక.. సతమతమవుతున్నారు. పార్టీ కోసం పని చేసినా టికెట్లు దక్కలేదని వారి ఆవేదన వెళ్లగక్కుతున్నారు.

భవిష్యత్ కార్యాచరణతో మెలిక..

కొడుక్కి టికెట్ ఇవ్వలేదని మైనంపల్లి హనుమంతరావు, తనకు మళ్లీ అవకాశం ఇవ్వలేదని ఆవేదనతో ఉన్న భేతి సుభాష్‌రెడ్డి పునరాలోచనలో పడ్డారు. మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకించిన మైనంపల్లి అధిష్టానంలోని ఓ పెద్ద నాయకుడి నుంచి ఫోన్ రాగానే కాస్త తగ్గారు. వారం, పది రోజుల తర్వాత మెదక్, మల్కాజిగిరిలో పర్యటించి కార్యకర్తలు, అనుచరులను కలిసిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు. ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి కూడా ఇదే దారిలో వెళ్తున్నారు. ఇన్నాళ్లూ సైలెంట్‌గా ఉన్న భేతి, మంగళవారం తెరపైకి వచ్చారు. కార్యకర్తలు, అనుచరులతో తన నివాసంలో సమావేశమై పార్టీ అధిష్టానంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డిపై కూడా ఘాటు విమర్శలు చేశారు. అధిష్టానం పునరాలోచన చేయకుంటే వారం, పది రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఈయన కూడా చెప్పడం చర్చనీయాంశమైంది. నిజంగానే కార్యాచరణ ప్రకటిస్తారా..? లేక అధిష్టానం ఓ మెట్టు దిగొచ్చి టికెట్లు కేటాయిస్తుందని ఇలా చేస్తున్నారా..? అని ప్రజల్లో సందేహం మొదలైంది. భవిష్యత్ కార్యాచరణ పేరుతో పార్టీ అధిష్టానాన్ని భయపెడుతున్నారనే టాక్ కూడా జోరుగా వినిపిస్తోంది. కొంత మంది అభ్యర్థులను మారుస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, ఈ ఇద్దరు ఎమ్మెల్యేలూ ఒకేలా ప్రకటన చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకరిని చూసి ఒకరు ఇలా ప్రకటించారా..? లేక ఇద్దరూ కావాలనే అన్నారా..? లేక ఎవరి దారిన వారు మాట్లాడారా..? అనే చర్చ సాగుతోంది. భవిష్యత్ కార్యాచరణ పేరుతో మెలిక పెడితే.. అధిష్టానం దిగొచ్చి, పునరాలోచించి తమకు సీట్లు కేటాయిస్తుందనే ప్లాన్ వేసినట్టు కూడా మరోవైపు గుసగుసలు వినపడుతున్నాయి. వారం, పది రోజుల డెడ్ లైన్ పెడితే ఈ లోపు అధిష్టానం పునరాలోచించి తమను పిలిచి మాట్లాడుతుందని ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు భావిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.

మోడీ మోసం!

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించింది. సంప్రదాయ యూరియాతో పోల్చితే పంటలపై అత్యంత ప్రభావవంతంగా పని చేస్తుందని తెలిపింది. సాధారణ యూరియా 45 కిలోల బస్తాకు ప్రత్యామ్నాయంగా ద్రవ రూపంలోని నానో 500 మిల్లీలీటర్ల బాటిల్‌ను స్ప్రే చేస్తే సరిపోతుందని సిఫారసు చేసింది. ఇఫ్కో సమాచారంపై ఆదారపడి నానో యూరియా ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం గుజరాత్‌లో ప్రత్యేకంగా కర్మాగారాన్ని నెలకొల్పింది. ఇక్కడ నానో డిఏపిని కూడా ఉత్పత్తి చేస్తోంది. దేశీయంగా నానో ఎరువుల ఉత్పత్తి కారణంగా ఎరువుల దిగుమతులపై ప్రభుత్వం చేసే ఖర్చు తగ్గుతుందని ఆశించారు. ఏడాదికి ఎరువుల దిగుమతులకు రూ.15 వేల నుంచి 20 వేల కోట్ల వ్యయం తగ్గుతుందని అంచనా వేశారు. ఈ ఊపులో 2025 నుంచి విదేశాల నుంచి ఎరువుల దిగుమతులు ఆపేస్తామని మోడీ ప్రభుత్వం చెప్పింది. బలవంతంగా రైతులకు నానో యూరియాను అంటగట్టే ప్రయత్నం చేసింది. సాధారణ యూరియా కేటాయింపులను తగ్గించి ప్రత్యామ్నాయం అంటూ నానో ఎరువులను పంపింది. దాంతో గుజరాత్ రాష్ట్రం కచ్ ప్రాంత రైతుల ఈ ఆగస్టు 15న పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు.

దరఖాస్తుల పరిశీలనపై లొల్లి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీలో దరఖాస్తుల లొల్లి మొదలైంది. టికెటు కోసం వెయ్యి మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించే క్రమంలో వాడీవేడిగా చర్చలు జరిగాయి. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తులపై చర్చించేందుకు ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ (పీఈసీ) సమావేశమైంది. ఒక్కో నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులను పరిశీలించి, ముగ్గుర్ని ఖరారు చేసి, ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీకి పంపించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సమావేశమైన పీఈసీ...అభ్యర్థుల పూర్తి వివరాలు లేకుండా ఎలా చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటుందంటూ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అరకొర సమాచారాన్ని బట్టి ఖరారు చేయలేమని ఆయన తేల్చి చెప్పినట్టు తెలిసింది. అయితే ఒకే కుటుంబంలో రెండు టికెట్ల అంశంపై పీసీసీ అధ్యక్షులు ప్రతిపాదన చేయాలని ఉత్తమ్ పట్టుబట్టగా...తాను ఎలాంటి ప్రతిపాదన చేయబోననీ, ఆ విషయాన్ని అధిష్టానం చూసుకుంటుందని రేవంత్ అన్నట్టు తెలిసింది. పీసీసీ అధ్యక్షుడిగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని ఉత్తమ్ చెప్పగా.. తనను డిక్టేట్ చేయవద్దని రేవంత్ బదులిచ్చినట్టు సమాచారం. దీంతో ఆగ్రహించిన ఉత్తమ్ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. అభ్యర్థుల విషయంలో ఎలాంటి స్పష్టత రాకపోవడంతో వచ్చే నెల 2వ తేదీన మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి కూడా జోక్యం చేసుకుని అన్ని విషయాలను సానుకూలంగా చర్చిస్తామని వివరణ ఇచ్చినట్టు సమాచారం. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం మరోలా స్పందించినట్టు తెలిసింది. సామాజిక తరగతులకు సముచిత స్థానం ఇవ్వాలని ఆయన కోరారు. అవసరమైతే తన సీటును బీసీలకు ఇస్తామని వెల్లడించారు. ప్రతి



పార్లమెంటుకు రెండు సీట్ల చొప్పున బలహీన వర్గాలకు ఇవ్వాల్సిందేనన్నారు. బీసీల విషయంలో సీఎం కేసీఆర్ చేసిన తప్పిదాన్ని కాంగ్రెస్ పార్టీగా మనం చేయకూడదని చెప్పారు. దరఖాస్తుల పరిశీలనపై కొన్ని నియమ, నిబంధనలు రూపొందించాలని మరికొంత మంది కోరినట్టు వినికిడి. ఏఐసీసీ నియమించిన స్క్రీనింగ్ కమిటీ వచ్చేనెల 4న హైదరాబాదు రానుందనీ,ఆ కమిటీతో పీఈసీ సమావేశమై దరఖాస్తులపై చర్చిద్దామన్న అభిప్రాయంతో సభ్యులు ఏకీభవించినట్టు తెలిసింది. సమావేశానంతరం పార్టీ నేతలు సంపత్ కుమార్, బలరాం నాయక్, శివసేనా రెడ్డి, జితేందర్‌తో కలిసి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పీఈసీ సమావేశంలో దరఖాస్తు దారులకు పార్టీతో ఉన్న అనుబంధం, పార్టీలో చేరిన తేదీ, దరఖాస్తు చేసుకున్న, పాల్గొన్న పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కార్యక్రమాలు చేపట్టిన అంశాలకు సంబంధించి దరఖాస్తులో పొందుపరచిన వాటిపై చర్చించినట్టు తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ మూడు రోజులపాటు హైదరాబాద్‌లో ఉండి వివిధ స్థాయిల్లో పని చేస్తున్న నాయకత్వంతో మాట్లాడుతారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తొలి జాబితాలో టిక్కెట్లు కేటాయించాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ తొలి సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాయాలని తీర్మానించినట్టు చెప్పారు. మొత్తం 119 నియోజకవర్గాల నుంచి 1006 దరఖాస్తులు వచ్చాయనీ, ఇల్లందు నియోజకవర్గానికి అత్యధికంగా 38 దరఖాస్తులు వచ్చాయన్నారు. కొడంగల్, జగిత్యాల నియోజకవర్గంలో కేవలం ఒక్కో దరఖాస్తు మాత్రమే వచ్చాయన్నారు.

తుమ్మల కాంగ్రెస్‌లో చేరాలనుకుంటున్నారు : మల్లు భట్టి విక్రమార్క

బీఆర్ఎస్ సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకుంటున్నారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఆ పార్టీలో ఆయనకు టికెట్ రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారని చెప్పారు. ఆయన్ను కాంగ్రెస్‌లోకి వస్తే సాదరంగా ఆహ్వానిస్తామని తెలిపారు. తమ పార్టీలోకి ఎవరొచ్చినా బేషరతుగా ఆహ్వానిస్తామన్నారు. మోడీ పాలనలో క్యాపిటలిస్టులు...కేసీఆర్ పాలనలో దొరలు మాత్రమే బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. వామపక్షాలు కూడా కాంగ్రెస్ తో కలిసి నడవాలని కోరారు.

ఎలక్షన్ స్టంట్

(మొదటిపేజీ తరువాయి)

లభించేది. ఇప్పుడు 2023లో గ్యాస్ సిలిండర్ ధర రూ.1053కి చేరింది. అంటే ఈ పదేండ్ల బీజేపీ పాలనలో గ్యాస్ రేటు దాదాపు 115 శాతం పెరిగింది. పైగా బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీని దాదాపు పూర్తిగా తగ్గించింది. మొన్నటిదాకా గ్యాస్ రేట్లు తగ్గించాలని దేశవ్యాప్తంగా ప్రజలు డిమాండ్ చేస్తే అంతర్జాతీయ మార్కెట్ ప్రకారమే ధరలు పెంచామని బీజేపీ నేతలు కల్లబొల్లి మాటలు చెప్పారు. ఇప్పుడేమో ఎన్నికల ముంగిట తాము పెంచినదాంట్లో కొంచెం తగ్గించి మహిళలనుద్ధరించినట్టు చెప్పుకుంటున్నారు. అందుకే ఈ సర్కారు తీరు పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విశ్లేషకులు ఇదొక ఎన్నికల స్టంట్‌గా పేర్కొంటున్నారు. ప్రజలు ఇది నమ్మి ఓటు వేస్తే ముందుముందు సిలిండర్ ధర రెండువేలు దాటినా ఆశ్చర్యం లేదని హెచ్చరిస్తున్నారు.

చంద్రయాన్-3 చారిత్రాత్మక విజయంపై కేంద్ర మంత్రి వర్గం తీర్మానం

చంద్రునికి చంద్రయాన్-3 మిషన్ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకోవడం కోసం కేంద్రమంత్రి వర్గం తీర్మానం ఆమోదించింది. అలాగే శాస్త్రవేత్తల స్మారక విజయాన్ని మంత్రివర్గం అభినందించింది. ఇది మన అంతరిక్ష సంస్థకు మాత్రమే విజయం కాదనీ, ప్రపంచ వేదికపై భారతదేశం పురోగతికి ప్రకాశవంతమైన చిహ్నమని పేర్కొంది. చంద్రయాన్-3 విజయవంతమైన ఆగస్టు 23 'జాతీయ అంతరిక్ష దినోత్సవం'గా జరుపుకోవడాన్ని మంత్రివర్గం స్వాగతించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) కృషికి



అభినందనలు తెలిపింది. సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌ల ఈ యుగంలో మరింత మంది యువకులను సైన్స్ వైపు ప్రేరేపించాలని విద్యా ప్రపంచంతో అనుబంధానానికి కేంద్ర మంత్రివర్గం విజ్ఞప్తి చేసింది. చంద్రయాన్-3 విజయం ఈ రంగాలలో ఆసక్తిని రేకెత్తించడానికి, దేశంలో అవకాశాల విండోను ప్రభావితం చేయడానికి ఒక గొప్ప అవకాశాన్ని ఇచ్చిందని పేర్కొంది. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిర్మించేందుకు దేశ ప్రజలు, వారి హృదయాలు ఆనందం, గర్వంతో ఉప్పొంగిపోతాయన్న విశ్వాసాన్ని మంత్రివర్గం వ్యక్తం చేసింది.

కుల గణనను అడ్డుకుంటే...

న్యూఢిల్లీ : కుల గణన చేపట్టాలన్న బీహార్ ప్రభుత్వ నిర్ణయంపై సుప్రీంకోర్టులో కేంద్రం గంటల వ్యవధిలోనే రెండు అఫిడవిట్లు దాఖలు చేయడంపై జేడీయూ, దాని మిత్రపక్షం ఆర్జేడీలు ధ్వజమెత్తాయి. బీజేపీ తన నిజ స్వరూపాన్ని బయటపెట్టిందనీ, దాని లక్ష్యం సర్వేను అడ్డుకోవడమేనని ఆగ్రహం వ్యక్తంచేశాయి. కులగణనను అడ్డుకుంటే బీజేపీ అగ్ని పర్వతాన్ని ఎదుర్కోవలసివస్తుందని హెచ్చరించాయి.

'జనగణన లేదా జనగణనకు సమాన చర్య' ఏదైనా కేంద్రం మాత్రమే చేపట్టాలని సోమవారం కేంద్రం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. కొన్ని గంటల్లోనే మొదటి అఫిడవిట్‌లో ఈ వ్యాఖ్యను కొట్టివేస్తూ మరో అఫిడవిట్ సమర్పించింది. మొదటి దానిలో 'అనుకోని తప్పిదం' జరిగిందంటూ.. ఆ పేరాగ్రాఫ్ అనుకోకుండా వచ్చిందని పేర్కొంది. ఈ అఫిడవిట్‌లపై జేడీయూ, దాని మిత్ర పక్షం ఆర్జేడీ విమర్శలు గుప్పించాయి.

ప్రధాని కార్యాలయం కులగణనను అడ్డుకునేందుకు పుస్తకంలోని ప్రతి ట్రిక్కును ప్రయత్నిస్తోందని ఆర్జేడీ ఎంపీ మనోజ్‌కుమార్ ఝా మండిపడ్డారు. ప్రజల హక్కులను అడ్డుకునేందుకు బీజేపీ, సంఘ్ పరివార్‌లు సర్వాధికారాలను ఒడ్డుతున్నాయనడాన్ని ఈ చర్య నిరూపిస్తోందని అన్నారు. వరుసగా అఫిడవిట్‌లపై స్పందిస్తూ.. ఇది అనుకోకుండా జరిగినది కాదని, బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.. ఈ వర్గం హక్కులను అడ్డుకోవాలని చూస్తే.. అగ్ని పర్వతాన్ని సష్టించినట్టే" అని హెచ్చరించారు. తాము జనగణన కాదని, సర్వే చేపడుతున్నామని బీహార్ ప్రభుత్వం మొదటి నుంచి చెబుతోందని .. కానీ కేంద్రం హాస్యాస్పదంగా వ్యవహరిస్తోందని జెడియు నేత, బీహార్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి విజయకుమార్ చౌదరి వ్యాఖ్యానించారు. బీహార్‌లో అఖిల పక్ష సమావేశంలో సర్వేకు బిజెపి మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అడ్డుపడుతోందని .. దీంతో బీజేపీ నిజస్వరూపం బయటపడిందని అన్నారు.

కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యాన్ని ఎప్పుడు పునరుద్ధరిస్తారు?

(మొదటిపేజీ తరువాయి)

వాసులకు ప్రత్యేక హక్కులు కల్పిస్తోందని, అదే సమయంలో ఇతరుల ప్రాథమిక హక్కులను నిరాకరిస్తోందని ఆయన చెప్పారు. 'ఈ ఆర్టికల్ ప్రకారం జమ్మూకాశ్మీర్‌లోని శాశ్వత నివాసితులకు ప్రభుత్వోద్యోగాలు పొందే హక్కు ఉంది. ఆస్తుల కొనుగోలు చేసే హక్కు ఉంది. ఆ రాష్ట్రంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునే హక్కు ఉంది. అయితే వేరే ప్రాంతాలకు చెందిన వారికి ఈ హక్కులు నిరాకరించారు' అని తెలిపారు. ఈ ప్రత్యేక సదుపాయాలపై న్యాయ సమీక్ష జరగకుండా ఈ ఆర్టికల్ రక్షణ కల్పించిందని ఆయన గుర్తు చేశారు.

మణిపూర్ శాసనసభ వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం 11 గంటలకు సమావేశమైంది. మే 3వ తేదీ నుండి కుకీలు, మైతీల మధ్య జరుగుతున్న ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాప సూచకంగా సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తొలుత ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రసంగిస్తూ హింసాకాండలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబాలను ఓదార్చడానికి మాటలు రావడం లేదని చెప్పారు. చర్చలు, శాంతియుత పద్ధతుల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవాలని, రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడుకోవాలని శాసనసభ తీర్మానించింది. 'కులం, మతం, జాతి, భాష ఏదైనా మణిపూర్ ప్రజలందరి మధ్య సామరస్యం నెలకొల్పేందుకు ఈ సభ కట్టుబడి ఉంది. శాంతి స్థాపనే రాష్ట్ర ప్రాధాన్యత. రాష్ట్రంలో తిరిగి శాంతిని పునరుద్ధరించే వరకూ ప్రజల మధ్య నెలకొన్న విభేదాలను చర్చలు, రాజ్యాంగ పద్ధతుల ద్వారా పరిష్కరించేందుకు ఈ సభ కట్టుబడి ఉంది' అని తీర్మానం తెలిపింది. ఆ వెంటనే కాంగ్రెస్ సభ్యులు 'అవహేళనలు ఆపండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రంలో పరిస్థితిపై చర్చించేందుకు కనీసం ఐదు రోజుల పాటు సభను నడపాలని డిమాండ్ చేశారు. ఆందోళన కొనసాగడంతో స్పీకర్ సభను అరగంట పాటు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైన తర్వాత కూడా కాంగ్రెస్ సభ్యులు నిరసన కొనసాగించారు. ఇలా అయితే సభను నడపలేమని అంటూ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

ఆదర్శంగా క్రీడా పాలసీ

- క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్
- అట్టహాసంగా చలో మైదాన్



హైదరాబాద్ : దేశానికి ఆదర్శంగా నిలిచేలా, క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేలా త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నూతన క్రీడా విధానాన్ని తీసుకు రానుందని క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హాకీ మాంత్రికుడు, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఎల్బీ స్టేడియంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) నిర్వహించిన 'చలో మైదాన్' ముగింపు కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాల్లో నష్టపోయాం. స్వరాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఓ స్టేడియం నిర్మించుకున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో 18 వేల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసుకున్నాం. గ్రామ స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన సమగ్ర స్పోర్ట్స్ కిట్‌ను సైతం అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారులు నిఖత్ జరీన్, ఇషా సింగ్‌లకు ఇంటి స్థలాలు, భారీ నగదు బహుమతి అందించాం. త్వరలోనే దేశానికి ఆదర్శంగా నిలిచేలా నూతన క్రీడా విధానాన్ని ప్రకటించబోతున్నామని' మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ.. ' రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కేంద్రాల్లో చలో మైదాన్ కార్యక్రమంలో భాగంగా క్రీడా యువ సమ్మేళనాలు, యువ చైతన్య సభలకు సుమారు లక్ష మంది యువత హాజరవటం గొప్ప విషయం. యువత క్రీడలను ఓ కెరీర్‌గా ఎంచుకునేందుకు చైతన్యదీపకిగా ఉండేలనే లక్ష్యంతో చలో మైదాన్ కార్యక్రమం నిర్వహించాం. తెలంగాణ క్రీడాకారుల విజయ గాథలను డాక్యుమెంటరీ రూపంలో యువతకు ప్రదర్శించాం. క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకంతో ముందుకెళ్తున్నాం. భవిష్యత్‌లో మన క్రీడాకారులు ఒలింపిక్స్‌లోనూ పతకాల పండించేందుకు అనువైన క్రీడా వాతావరణం కల్పించేందుకు కషి చేస్తున్నామని' అన్నారు. ఎల్బీ ఇండోర్ స్టేడియంలో జరిగిన చలో మైదాన్ ముగింపు కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, తెలంగాణ ఒలింపిక్ సంఘం కార్యదర్శి జగదీశ్ యాదవ్, గీత కార్పోరేషన్ చైర్మెన్ పల్లె రవి కుమార్ గౌడ్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వైస్ చైర్మెన్ మల్కా కొమురయ్య సహా క్రీడా సంఘాల ప్రతినిధులు, పారా ఒలింపియన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



వేడుకగా క్రీడా దినోత్సవం

హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో సాగింది. చలో మైదాన్‌లో భాగంగా 33 జిల్లాల కేంద్రాల్లో యువ చైతన్య సభలు నిర్వహించారు. యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. 'గత ఆరు నెలల్లోనే రాష్ట్ర స్థాయి మహిళల చెస్ టోర్నీ, సీఎం కప్, ట్రైక్రీడా వేడుకలు సహా ఇప్పుడు చలో మైదాన్‌తో శాట్స్ యంత్రాంగం క్రీడాభివృద్ధిలో నిమగ్నమైంది. పల్లెల నుంచి ప్రపంచ చాంపియన్లు రావాలనే నినాదంతో రానున్న కాలంలో మరిన్ని క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని' శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు.



ఆసియా వేట

- బరిలో నిలిచిన ఆరు జట్లు
- ఊరిస్తున్న భావోద్వేగ సమరాలు

నేటి నుంచి ఆసియా కప్

వేడెక్కిన వాతావరణం. భావోద్వేగ సమరాలు. మైదానంలో క్రికెటర్ల కవ్వింపు చర్యలు. సరిహద్దులు, సంస్కృతి సహా రక్త చరిత్ర పంచుకున్న నేపథ్యం ఉన్న ఆసియా దేశాలు.. నేటి నుంచి ఆసియా కప్ వేటకు సిద్ధమవుతున్నాయి. ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ముంగిట ఆసియా క్రికెట్ పవర్‌హౌస్‌లు సన్నద్ధత సమరంగా ఆసియా కప్‌లో అదరగొట్టేందుకు ఎదురు చూస్తున్నాయి. డిఫెండింగ్ చాంపియన్‌గా శ్రీలంక బరిలో నిలువగా.. ఆసియా టైటిల్‌తో వరల్డ్‌కప్ వార్‌లోకి దిగాలనే ఆలోచనతో టీమ్ ఇండియా ఉంది. ఆరు దేశాల అద్వితీయ క్రికెట్ పోరు.. 2023 ఆసియా కప్ నేటి నుంచి ఆరంభం.

నవతెలంగాణ క్రీడావిభాగం

ఇప్పుడు 50 ఓవర్ల ఫార్మాట్‌లో..

2022లో సైతం ఆసియా కప్ జరిగింది. టీ20 ప్రపంచకప్ ముంగిట పొట్టి ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్‌కు భారత్ ఆతిథ్యం ఇచ్చింది. కోవిడ్ పరిస్థితుల్లో యుఏఈ వేదికగా మ్యాచులు జరిగాయి. ఈ ఏడాది వన్డే వరల్డ్‌కప్ ఉన్న నేపథ్యంలో ఆసియా కప్ ఫార్మాట్ సైతం మారింది. ఆగస్టు 30న ముల్తాన్‌లో తొలి మ్యాచ్ ఆసియా కప్ ఆరంభం కానుంది. ఐసీసీ ప్రపంచకప్ అనంతరం ప్రపంచ క్రికెట్‌లో ఇదే అతిపెద్ద టోర్నమెంట్. ఆసియా అగ్ర దేశాలు ఆడే ఈ టోర్నీ 1984లో మొదలైంది. 2022 ఆసియా కప్ విజేతగా శ్రీలంక నిలిచింది. ఆసియా కప్‌ను భారత్ ఏడు సార్లు, శ్రీలంక ఆరు సార్లు గెల్చుకోగా.. పాకిస్థాన్ రెండు సార్లు సాధించింది. నేటి నుంచి 16వ ఆసియా కప్ ఆరంభం కానుంది.

పోటీలో ఆరు జట్లు

ఆసియా కప్ వేటలో ఆరు జట్లు నిలిచాయి. అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, శ్రీలంక సహా నేపాల్ కప్ రేసులో నిలిచింది. నేపాల్ అసోసియేట్ సభ్య దేశం. ఆసియాకప్‌లో నేపాల్ తొలిసారి ఆడుతోంది. ఏసీసీ మెన్స్ ప్రీమియర్ కప్ విజేతగా నిలిచిన నేపాల్.. ఫైనల్లో యుఏఈపై గెలుపొంది అర్హత సాధించింది. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో 15వ స్థానంలో కొనసాగుతున్న నేపాల్‌కు 20 ఏండ్ల కుర్రాడు రోహిత్ పాడెల్ నాయకత్వం వహిస్తున్నాడు.

టోర్నీ సాగుతుందిలా..!

ఆసియా కప్‌లో పోటీపడుతున్న ఆరు జట్లు తొలి దశలో రెండు గ్రూపులుగా విడిపోతాయి. గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, నేపాల్ ఉండగా.. గ్రూప్-బిలో అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక నిలిచాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు మరో జట్టుతో ఓ సారి ముఖాముఖి తలపడుతుంది. టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-4 దశకు అర్హత సాధిస్తాయి. సూపర్4 దశలో ప్రతి జట్టు ఇతర మూడు జట్లతో ఓసారి ఆడనుంది. సూపర్4లో టాప్-2 నిలిచిన రెండు జట్లు ఫైనల్స్‌కు చేరుకుంటాయి. నేడు తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్, నేపాల్ తలపడనుండగా.. సెప్టెంబర్ 17న కొలంబోలో ఫైనల్ జరుగుతుంది. మ్యాచులు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు ఆరంభం అవుతాయి.

రసవత్తర భావోద్వేగాలు

ఆసియా కప్ అనగానే భారత్, పాకిస్థాన్ పోరే అందరికి గుర్తుకొస్తుంది. ఈ రెండు జట్లు తలపడితే రెండు దేశాల అభిమానులు, మైదానంలో ఆటగాళ్ల భావోద్వేగాలు సహజంగానే తారాస్థాయిలో ఉంటాయి. కానీ ఆసియా కప్ అంటే.. భారత్, పాక్‌కు పోరుకు మించిన భావోద్వేగ సమాహారం!. ఇటీవల కాలంలో పాకిస్థాన్, అఫ్గనిస్థాన్ మ్యాచ్‌లో మైదానం లోపల, వెలుపల అత్యంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇక బంగ్లాదేశ్, శ్రీలంక మ్యాచ్‌లోనూ 'నాగిని' డ్యాన్స్ వైరం కొనసాగుతూనే ఉంది. బంగ్లాదేశ్, పాకిస్థాన్ మ్యాచ్ సైతం భావోద్వేగాలకు గురిచేసేదే. దీంతో వరల్డ్‌కప్‌కు మించిన నాటకీయత, భావోద్వేగతకు ఆసియా కప్ వేదికైంది.

హైబ్రిడ్ మోడల్ ఆతిథ్యం

ఆసియా కప్ తొలిసారి హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతుంది. ఆతిథ్య హక్కులు పాకిస్థాన్‌కే దక్కినా.. భద్రతా కారణాల రీత్యా భారత జట్టు అక్కడికి వేళ్లేందుకు నిరాకరించింది. దీంతో 13 మ్యాచుల టోర్నీలో 4 నాలుగు మ్యాచులే పాకిస్థాన్‌లో జరుగుతుండగా.. 9 మ్యాచులకు శ్రీలంకలోని పల్లెకల్, కొలంబో వేదికగా నిలుస్తున్నాయి. పాకిస్థాన్‌లో నాలుగు మ్యాచులకు ముల్తాన్, లాహోర్‌లు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. పాకిస్థాన్ సొంతగడ్డపై గ్రూప్-ఏ మ్యాచ్, సూపర్ 4 మ్యాచ్ ఆడేలా షెడ్యూల్ చేశారు. భారత్ మినహా అఫ్గనిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలు పాక్ గడ్డపై ఆడుతున్నాయి.

ఎన్నాళ్లకెన్నాళ్లకు..!!

ద్వైపాక్షిక క్రికెట్ అత్యంత క్షీణ దశకు చేరటంతో దాయాది జట్లు కేవలం ఏసీసీ, ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. చివరగా వన్డే ఫార్మాట్‌లో 2019 ప్రపంచకప్‌లోనే భారత్, పాక్ ఢీకొట్టాయి. 2019 వరల్డ్‌కప్ గ్రూప్ దశలో పోటీ పడిన అనంతరం.. ఇప్పుడే మళ్లీ వన్డేల్లో ముఖాముఖి సమరానికి సై అంటున్నాయి. భారత్, పాక్ ఫైనల్‌కు చేరుకుంటే.. ఆసియా కప్‌లో గరిష్టంగా మూడు సార్లు తలపడే అవకాశం ఉంది.

సూపర్-4 నుంచే రాహుల్

- గ్రూప్ దశ మ్యాచ్‌లకు ఫిట్‌గా లేడు
- చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ వెల్లడి

ముగిసిన ఆసియా కప్ క్యాంప్



బెంగళూర్ : ఆసియా కప్ ముంగిట భారత క్రికెటర్ల ఆరు రోజుల శిక్షణ శిబిరం మంగళవారంతో ముగిసింది. బెంగళూర్ శివారులోని ఆలూర్‌లో జరిగిన క్రికెటర్ల క్యాంప్‌లో భారత ఆసియా కప్ జట్టు సన్నద్ధత కాగా.. నేడు రోహిత్‌సేన కొలంబోకు బయల్దేరి వెళ్లనుంది. ఆసియా కప్ క్యాంప్ ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్.. కెఎల్ రాహుల్ ఆరంభ దశ మ్యాచులకు అందుబాటులో ఉండటం లేదని 'బాంబ్' పేల్చాడు. జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లోనే ఉండి ఫిజియో వద్ద శిక్షణ కొనసాగించనున్న కెఎల్ రాహుల్ సూపర్ 4 మ్యాచుల ఆరంభానికి జట్టుతో చేరతాడు. సెప్టెంబర్ 4న రాహుల్ ఫిట్‌నెస్ పరీక్షకు వెళ్లనుండగా.. నివేదిక ఆధారంగా ఎన్‌సీఏ చీఫ్ రాహుల్‌ను శ్రీలంకకు పంపించే విషయంలో సరైన నిర్ణయం తీసుకోనున్నారు.

రెండు మ్యాచులకే దూరం! : 'కెఎల్ రాహుల్ చాలా బాగా కోలుకుంటున్నాడు. జట్టు కోణంలో.. అతడు కేవలం రెండు మ్యాచులకు మాత్రమే దూరమవుతున్నాడు. రాహుల్ మంచిగా బ్యాటింగ్ చేస్తున్నాడు, వికెట్ కీపింగ్ చేస్తున్నాడు. ఎటువంటి సమస్య లేదు. కానీ ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాం. రానున్న రోజుల్లో ఎన్‌సీఏలో మ్యాచ్ సిములేషన్స్‌పై దృష్టి పెడతాడు. రెండు మ్యాచ్‌ల అనంతరం రాహుల్ టీమ్ సెలక్షన్‌కు అందుబాటులోకి వస్తాడని అనుకుంటున్నాం. స్వదేశంలో ఆస్ట్రేలియాతో సిరీస్ సైతం ఉంది. దీంతో పెద్దగా కంగారు పడటం లేదు. రాహుల్, శ్రేయస్‌లు అనుభవం కలిగిన క్రికెటర్లు. ఎంతో క్రికెట్ ఆడారు, ఫిట్‌నెస్ సాధించి వచ్చారు. ఇప్పుడు తగినంత మ్యాచ్ టైమ్ ఇవ్వటమే మా ప్రాధాన్యం' అని ద్రవిడ్ చెప్పారు.

గాయాల దెబ్బ : 'బ్యాటింగ్ లైనప్‌లో నం.4, నం.5 స్థానాలపై ఎక్కువగా చర్చ జరుగుతుంది. దీంతో భారత్‌కు ఆ స్థానాల్లో స్పష్టత లేదనే అభిప్రాయం కలుగుతుంది. కానీ ఆ స్థానాల రేసులో ఉన్న క్రికెటర్లు ఎవరో నేను 18-19 నెలల కిందటే చెప్పేవాడిని. కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్‌లు ఈ రెండు స్థానాల కోసం మా పరిశీలనలో ఉన్న ఆటగాళ్లు. కానీ ఈ ముగ్గురు క్రికెటర్లు రెండు నెలల వ్యవధిలో గాయాల బారిన పడ్డారు. గాయాలైనప్పుడు.. కొత్త వారితో ప్రయత్నం చేస్తాం. కొంతమందిని రొటేట్ చేశాం. ఆ ముగ్గురులో కనీసం ఇద్దరు ఆటగాళ్లు ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి వచ్చారని' భారత మాజీ కెప్టెన్ రాహుల్ తెలిపాడు.

బుమ్రా రాక సంతోషం : 'జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రావటం సంతోషం. గత రెండేండ్లుగా బుమ్రాను ఎంతగానో మిస్ అయ్యాం. ఐర్లాండ్ పర్యటనలో ప్రసిద్ కృష్ణతో కలిసి బుమ్రా నాలుగు ఓవర్ల స్పెల్‌తో ఆకట్టుకున్నాడు. ఆసియా కప్‌లో మరింత మెరుగు పడేలా చూస్తాం. ప్రపంచకప్‌కు సిద్ధమయ్యేందుకు భారత్‌కు పూర్తిగా నెల రోజుల సమయం ఉంది. పేస్ విభాగంలో చాలా ఆప్షన్లు ఉన్నాయి. ప్రపంచకప్ వంటి మెగా టోర్నీల్లో జట్టులోకి ఎంపిక కాకపోయినా..అవసరాన్ని బట్టి జట్టులోకి వచ్చేందుకు అవకాశం ఉంటుంది' అని రాహుల్ ద్రవిడ్ అన్నారు.

వాటికి.. సంబంధం లేని కథ



శివ నిర్వాణ

'పెళ్లికి ముందు, పెళ్లి తర్వాత వచ్చే సమస్యలతో గతంలో అనేక సినిమాలు వచ్చాయి. అయితే ఈ సినిమాలో టైటిల్‌కు తగినట్లుగా ఎంటర్‌టైన్‌మెంట్‌తో కథతో హార్ట్ టచింగ్‌గా చెప్పాలనుకున్నా' అని అంటున్నారు దర్శకుడు శివ నిర్వాణ.

విజయ్ దేవరకొండ, సమంత జంటగా శివ నిర్వాణ రూపొందించిన సినిమా 'ఖుషి'. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. ఈ సినిమా సెప్టెంబర్ 1న పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ శివ నిర్వాణ మీడియాతో పలు విశేషాలను తెలిపారు.

- నేను గతంలో తెరకెక్కించిన 'నిన్నుకోరి', మజిలీ' చిత్రాల్లో ఫెయిల్యూర్ లవ్ స్టోరీస్ చూపిం చాను. కానీ ఈసారి ఒక ఎంటర్‌టైనింగ్, ఎనర్జిటిక్, సరదాగా ఉండే ప్రేమ కథను చెప్పాలనుకున్నా. అలాగే ప్రేమ కథను ఎంత కొత్తగా చెప్పాలి అనే ఆలోచన నుంచి పుట్టిందే కాశ్మీర్ బ్యాక్ డ్రాప్.
- మణిరత్నం 'సఖి'లోని పాయింట్‌తో ఈ సినిమా చేశారనే వార్తలు వచ్చాయి. కానీ ఇందులో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది. ఇవాళ్టి కాంటెంపరరీ సొసైటీలో ఉన్న ఒక ఇష్యూను విజయ్, సమంత లాంటి పాపులర్ స్టార్స్ ద్వారా అడ్రస్ చేయిస్తే బాగుంటుందని నమ్మాను.
- ఈ సినిమా మ్యూజిక్ కోసం హేషమ్‌ను కలిసినప్పుడు ఆయన మంచి మ్యూజిక్ ఇవ్వగలడని అనిపించింది. నేను ఊహించినట్టే తను సూపర్బ్ మ్యూజిక్ ఇచ్చాడు. పాటలన్నీ హిట్. మ్యూజిక్‌కు మంచి పేరొచ్చింది కాబట్టి ఆ మ్యూజిక్‌తోనే సినిమా ప్రమోషన్‌ని గ్రాండ్‌గా స్టార్ట్ చేయాలని అనుకుని, మ్యూజిక్ కన్సర్ట్ పెట్టాం. ఇది విజయ్ చెప్పిన ఆలోచనే. నా గత సినిమాల్లోనూ పాటలు రాశాను. అయితే ఇందులో అన్నీ నేనే రాశాను. అదే తేడా.
- విజయ్‌లో మంచి కామెడీ టైమింగ్ ఉంటుంది. ఇందులో స్టైలిష్ కామెడీ చేశాడు. అమ్మాయిలకు, ఫ్యామిలీ ఆడియెన్స్‌కు విజయ్ క్యారెక్టర్ బాగా నచ్చుతుంది. అలాగే ఇందులో వింటేజ్ సమంతను చూస్తారు. డిఫరెంట్ జోనర్స్ చేసిన సమంత ఇందులో అద్భుతంగా నటించింది. అయితే ఈ సినిమా కథకు సమంత రియల్ లైఫ్‌కు ఎలాంటి పోలికలు, సంబంధం లేదు. విజయ్, సమంతల కెమిస్ట్రీ మిమ్మల్ని మెస్మరైజ్ చేస్తుంది.
- మైత్రీ ప్రొడ్యూసర్స్ డైరెక్టర్స్‌కు మంచి ఫ్రీడమ్ ఇస్తారు. వాళ్ళ సపోర్ట్‌తో మనం ఎంతైనా క్రియేటివిటీ చూపించుకోవచ్చు.



విశాల్

ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించడంలో హీరో విశాల్ ఎప్పుడూ ముందుంటారు. అందుకే ఆయనకి అటు కోలీవుడ్‌లోను, ఇటు టాలీవుడ్‌లోనూ ప్రత్యేక అభిమాన గణం ఉంది. మంగళవారం విశాల్ పుట్టినరోజు. ఈ సందర్భంగా తాను కొత్తగా నటించిన 'మార్క్ ఆంటోని' సినిమా గురించి విశాల్ స్పందించారు.

'ఈ బర్త్ డే నాకెంతో స్పెషల్. సెప్టెంబర్ 15న 'మార్క్ ఆంటోని'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. నా కెరీర్లో ఇదెంతో ముఖ్యమైన సినిమా. పీరియాడిక్ మూవీ. ఇప్పటి వరకు నేను చేసిన సినిమాలన్నీ ఓ ఎత్తయితే ఇదొక ఎత్తు. ఇందులో రెండు విభిన్నమైన పాత్రల్లో నటించాను. ఆ రెండు పాత్రలకు సంబంధించిన లుక్స్‌కి కూడా అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఓ కీలకమైన పాత్రలో ఎస్.జె.సూర్య నటించారు. జి.వి.ప్రకాష్ సంగీతాన్ని అందిస్తున్నారు. అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీ.. పీటర్ హెయిన్స్, దిలీప్ సుబ్బరాయన్, కనల్ కణ్ణన్, దినేష్ సుబ్బరాయన్ ఫైట్స్ హైలైట్. తప్పకుండా ఆడియెన్స్‌కి ఓ మంచి డిఫరెంట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఈ మూవీ ఇస్తుంది' అని తెలిపారు.

నా కెరీర్‌కి ఎంతో ముఖ్యమైన సినిమా

నవచిత్రం

నా సామి రంగ..



నాగార్జున



ధనుష్

కింగ్.. అని ముద్దుగా పిలుచుకునే అభిమానులకు తన బర్త్‌డే సందర్భంగా ఫ్యాన్స్‌కు డబుల్ ధమాకా ఇచ్చారు. సరికొత్త సినిమా అప్‌డేట్స్‌తో ఫుల్ జోష్‌నిచ్చారు. పలు ప్రముఖ చిత్రాలకు పనిచేసిన పాపులర్ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయం అవుతూ నాగార్జునతో తెరకెక్కిస్తున్న చిత్రానికి 'నా సామి రంగ' అనే టైటిల్‌ని ఖరారు చేశారు.

శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై నిర్మాత శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్ర టైటిల్‌ను నాగ్ బర్త్‌డే సందర్భంగా మేకర్స్ మంగళవారం అధికారికంగా ప్రకటించారు. అలాగే మరో బిగ్ సర్‌ప్రైజ్‌గా మేకర్స్ గ్లింప్స్, ఫస్ట్-లుక్ పోస్టర్ ద్వారా కూడా సినిమా టైటిల్‌ను ప్రకటించారు. బీడీ తాగుతూ మాసీ హెయిర్ స్టయిల్, గడ్డంతో మాస్ అవతార్‌లో ఉన్న నాగ్ లుక్ అందర్నీ విశేషంగా అలరిస్తోంది. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు. ఇందులో దర్శకుడు కరుణ కుమార్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.

ధనుష్ సినిమాలో నాగ్..

ధనుష్, రష్మిక మందన్నా, డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాలో ఓ పవర్ రోల్‌లో నాగ్ నటిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయన బర్త్‌డే సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు.

నారాయణ్ దాస్ కె నారంగ్ ఆశీస్సులతో, సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి (ఏషియన్ గ్రూప్)లో అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

స్పందన అద్భుతం



అనురాగ్ రెడ్డి, నితిన్ కృష్ణమూర్తి, సుప్రియ, శరత్

అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి కన్నడ బ్లాక్ బస్టర్ 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే'ను తెలుగులో 'బాయ్స్ హాస్టల్' పేరుతో గ్రాండ్‌గా విడుదల చేశాయి.

ఈ సినిమా తెలుగులోనూ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి 'స్టూడెంట్ ఫిల్మ్ అఫ్ ది ఇయర్'గా నిలిచింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నిర్మాత సుప్రియ మాట్లాడుతూ,'మంచి కంటెంట్ ఎక్కడున్నా ఆదరించడం తెలుగు ప్రేక్షకుల ప్రత్యేకత. 'హాస్టల్ బాయ్స్' చిత్రంతో అది మరోసారి రుజువైంది. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చిన చిత్రమిది. థియేటర్‌లో ప్రేక్షకుల నవ్వులు చూస్తున్నపుడు వచ్చే తృప్తి వేరు. అలాంటి గొప్ప తృప్తి, మజాని ఇచ్చిన చిత్రమిది' అని తెలిపారు.

'ఈ సినిమాని ప్రేక్షకులు, ముఖ్యంగా టార్గెట్ ఆడియన్స్ ఆదరిస్తున్న తీరు నెక్స్ట్ లెవల్‌లో ఉంది. థియేటర్స్‌లో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇండియాలోనే ఇలాంటి సినిమా రాలేదు. యూత్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. మంత్ ఎండ్ కావడంతో స్టూడెంట్స్‌కి పాకెట్ మనీ ఇష్యూ వస్తుంది. అందుకే వన్ ప్లస్ వన్ ఆఫర్ పెట్టాలని నిర్ణయించాం. దీనికి సంబంధించిన థియేటర్స్ జాబితా రిలీజ్ చేస్తాం' అని దర్శక, నిర్మాతలు చెప్పారు.



పల్లె మట్టి వాసన తెలిపే చిత్రం

గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై గరుడవేగ మేకింగ్స్ ప్రొడక్షన్ నెం.1 మంగళవారం పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభ మైంది. 'జబర్‌దస్త్' తో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రాకింగ్ రాకేష్ ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. 'గరుడవేగ' అంజి ఈ చిత్రానికి దర్శకుడు. అనన్య కథానాయిక.తెలంగాణ ఎంపీ (రాజ్యసభ) సంతోష్ కుమార్ క్లాప్ కొట్టగా, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి రోజా కెమెరా స్విచాన్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి తనికెళ్ళ భరణి గౌరవ దర్శకత్వం వహించగా, సాయి కుమార్ మేకర్స్‌కి స్క్రిప్ట్ అందజేశారు. పల్లె మట్టివాసన తెలిపే సినిమాగా రూపొందిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత: జయలక్ష్మీ సాయి కుమార్, సంగీతం: చరణ్ అర్జున్, లిరిక్స్ : కాసర్ల శ్యామ్, ఆర్ట్ డైరెక్టర్ : బత్తుల మహేష్, రైటర్ : నవీన్ కోలా.

రిలీజ్‌కి రెడీ

రక్షిత్ అట్లూరి, అపర్ణా జనార్ధన్, సంకీర్తన విపిన్, శత్రు కీలక పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'నరకాసుర'. సెబాస్టియన్ దర్శకత్వంలో సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిల్మ్ మేకర్స్‌పై ఆజ్ఞా శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తయిన ఈ చిత్రాన్ని సెప్టెంబర్ రెండో వారంలో తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. "నరకాసుర' అనే రాక్షసుడి జననం నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రమిది. ఇటీవల విడుదలైన టీజర్‌ను చూసిన పలువురు సినీ ప్రముఖులు 'కాంతారా రేంజ్‌లో ఉందని ప్రశంసించడం హ్యాపీగా ఉంది' అని దర్శకుడు అన్నారు.



రక్షిత్ అట్లూరి, అపర్ణా జనార్ధన్

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.